PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 212 | విజయవాడ, గురువారం 7 మార్చి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 7 March 2024 | Rs

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

లోపలి పేజీలో..

విజయవాడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఛైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా

ఏడాదికి లక్ష 'ఉల్లంఘనలు'

- మానవ హక్కులకు విఘాతంపై ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్ అరుణ్‌మిశ్రా ఆందోళన

2

'వెలుగొండ' నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

జూన్ లేదా జులైలో ఇస్తాం

- వచ్చే సీజన్లో నీటి విడుదల
- కరువు ప్రాంత ప్రజలకు ఈ ప్రాజెక్టు వరం : సిఎం జగన్

ప్రజాశక్తి- పెద్దదోర్నాల, మార్కాపురం (ప్రకాశం జిల్లా)

వెలుగొండ ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. వారికి అవసరమైన రూ.1,200 కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వచ్చే జూన్ లేదా జులైలో అందిస్తామన్నారు. అదే సీజన్‌లో నీటిని వెలుగొండకు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కరువు ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరమని, కరువు పీడిత ప్రాంతం సస్యశ్యామలం కానుందని అన్నారు. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం కొత్తూరు గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని సొరంగ మార్గాల వద్ద ఏర్పాటు చేసిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పైలాన్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం వెలుగొండ ప్రాజెక్టు సొరంగ మార్గంలో కొంతదూరం పయనించారు. ఆ తర్వాత జరిగిన సభలో జగన్ మాట్లాడుతూ కీర్తిశేషులు, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారని, అప్పట్లోనే అధిక శాతం పనులు జరిగాయని తెలిపారు. తన తండ్రి చేపట్టిన ప్రాజెక్టును తనయుడిగా తాను ప్రారంభించడం తన అదృష్టమన్నారు. ప్రకాశం జిల్లాలో 23 మండలాలు, నెల్లూరు జిల్లాలో ఐదు, కడప జిల్లాలో రెండు మండలాలు ఈ ప్రాజెక్టు పరిధిలో ఉన్నాయని తెలిపారు. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 820 అడుగుల్లో మాత్రమే నీరు ఉందని, 840 అడుగులకు చేరాక వెలుగొండ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టు వినియోగంలోకి వస్తే 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు, 15.25 లక్షల మందికి తాగునీరు అందనుందని వివరించారు.

వెలిగొండ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణలో సిఎం జగన్

శ్రద్ధ చూపని చంద్రబాబు

వెలుగొండ ప్రాజెక్టుపై గత ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ మాత్రమూ శ్రద్ధ చూపలేదని, సొరంగాలను పూర్తి చేయడంలో విఫలమయ్యారని జగన్ విమర్శించారు. మొదటి, రెండవ సొరంగాలు కలిపి 37.6 కిలోమీటర్లు ఉంటాయన్నారు. రాజశేఖరరెడ్డి హయాంలో 20 కిలోమీటర్లు పని జరిగిందని, చంద్రబాబు కాలంలో జరిగిన పని కేవలం 6.6 కిలోమీటర్లు మాత్రమేనని వివరించారు. మిగిలిన 11 కిలోమీటర్ల మేర సొరంగాల తవ్వకాలను తాము పూర్తి చేశామని, మొదటి సొరంగం పనులు 2021 జనవరి 13న, రెండవ సొరంగం పనులు గత నెలలో పూర్తయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి, మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, ఎపిఐఐసి ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిలిచిన ధాన్యం చెల్లింపులు

- రూ.815 కోట్లకుపైనే బకాయిలు
- ఆందోళనలో రైతాంగం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ధాన్యం సేకరణకు గాను ప్రభుత్వం రైతులకు చేయాల్సిన చెల్లింపులు నిలిచిపోయాయి. పౌరసరఫరాల శాఖ వద్ద అవసరమైన నిధులు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం ధాన్యం సేకరించిన 21 రోజుల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేయాలి. అయితే, ఆచరణలో అలా జరగడం లేదు. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి చేసిన కొనుగోళ్లకు ఇంకా నగదు చెల్లించలేదు. ఇంకా రైతుల వద్ద నవంబరు నుంచి మార్చి మొదటి వారం వరకు ఇలా రైతులకు బకాయి పడిన మొత్తం రూ.815 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఇంకా రైతుల వద్ద పెద్ద మొత్తంలో ధాన్యం నిలువలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికి సేకరించిన వాటికే నగదు చెల్లించకపోవడంతో, మిగిలిన ధాన్యాన్ని సేకరించే అంశం కూడా ప్రశ్నార్థకంగా మారింది.

అధికారిక లెక్కల ప్రకారం.. ఈ ఏడాది 4,96,088 మంది రైతుల నుంచి 29,81,178.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. వీటి విలువ రూ.6,514.27 కోట్లు ఉంటుందని అంచనా. ఈ మొత్తంలో ఇప్పటి వరకు రూ.5,698.93 కోట్లు చెల్లించారు. మిగిలిన రూ.815.34 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని స్థితి నెలకొంది. దీంతో బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారా అనిరైతులు ఎదురుచూడక తప్పని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రారంభంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళారీ వ్యవస్థ నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు, రైతు తూకాల్లో మిల్లర్ల నుంచి మోస పోకుండా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి రూ.5 వేల కోట్ల నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆ నిధులు అయిపోయాయని చెబుతున్నారు. అదనపు నిధులను ప్రభుత్వం విడుదల చేయలేదు. దీంతో రైతులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. రుణాలకు వడ్డీలు పెరుగుతున్నాయని, బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగకపోతే రుణాలు భారంగా మారుతాయని అంటున్నారు.

ధాన్యం లెక్కలు ఇలా...

మొత్తం సేకరణ (మెట్రిక్ టన్నుల్లో) :29,81,178.40
రైతుల సంఖ్య : 4,96,088
సేకరించిన ధాన్యం విలువ (రూ.కోట్లలో) : 6,514.27
చెల్లించిన మొత్తం (రూ.కోట్లలో) : 5,698.93
ఇంకా చెల్లించవలసింది (రూ. కోట్లలో) : 815.34

తగ్గుతున్న సేకరణ

మరోవైపు ధాన్యం సేకరణ కూడా ఏడాదికేడాదికి తగ్గుతోంది. 2019-20వ సంవత్సరంలో 47.82 లక్షల మెట్రిక్ టన్నులను ప్రభుత్వం సేకరించగా, 2020-21లో 47.32 లక్షల టన్నులను సేకరించింది. 2021-22లో సేకరణ మొత్తం 40.31 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గింది. 2022-23లో ఈ మొత్తం 35.36 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైంది. 2023-24లో ఇప్పటి వరకు 29.81 లక్షల మెట్రిక్ టన్నులనే సేకరించింది. మరో 1 లేదా 2 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించే అవకాశం ఉందని సమాచారం.



బీఫ్ ఎగుమతుల్లో భారత్‌ది రెండో స్థానం

న్యూఢిల్లీ: ప్రపంచంలో అత్యధికంగా గొడ్డు మాంసం ఎగుమతి చేసే దేశాల జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంది. అమెరికా వ్యవసాయ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం 2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 30 లక్షల 12 వేల టన్నులతో బ్రెజిల్ అతి పెద్ద గొడ్డు మాంసం ఎగుమతిదారుగా నిలవగా, భారత్ 14 లక్షల 70 వేల టన్నులతో రెండవ స్థానంలో నిలిచింది. ఆ తరువాతి మూడు, నాలుగు స్థానాల్లో అమెరికా (14 లక్షల 22వేల టున్నులు), ఆస్ట్రేలియా (14 లక్షల టన్నులు) వరుసగా నిలిచాయి. మాంసం విక్రయాల పేరుతో దేశంలో సంఘ్ పరివార్ మూకలు సామూహిక హత్యలకు పాల్పడుతున్న వేళ నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో గొడ్డు మాంస ఎగుమతులు రికార్డు స్థాయిలో పెరగడం గమనార్హం. అంతకుముందు సంవత్సరం భారత్ నాల్గవ స్థానంలోఉంది.

నేడు హస్తినకు బాబు

- పొత్తులపై బిజెపి నేతలతోచర్చలు?
- ఇప్పటికే ఢిల్లీలో పురందేశ్వరి, సోము వీర్రాజు
- ఉండవల్లి నివాసంలో పవన్‌తో భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడి ఢిల్లీ పర్యటన ఖరారైంది. ఆయన గురువారం దేశ రాజధానికి వెళ్లనున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పొత్తులపై బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో ఆయన భేటీ కానున్నట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం సార్వత్రిక ఎన్నికల సీట్ల సర్దుబాటే ఈ భేటీలో కీలకాంశం. దీనికి సంబంధించిన కసరత్తును బిజెపి అగ్రనేతలు పూర్తి చేసినట్లు చెబుతున్నారు. తెలంగాణలో పోటీ చేసే స్థానాలు, అభ్యర్థుల విషయమై స్పష్టత రావడంతో ఆంధ్రప్రదేశ్‌వైపు దృష్టి సారించినట్లు సమాచారం. దీనిలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ, సీనియర్ నాయకులు సోము వీర్రాజులు బుధవారమే ఢిల్లీకి వెళ్లి అగ్రనేతలను కలిశారు. మరోవైపు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌లుకూడా బుధవారం నాడు భేటీ అయ్యారు. ఉండవల్లిలోని బాబు నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్ ఆయనతో దాదుపు ఒకటిన్నర గంటకు పైగా సమావేశమైనారు. టిడిపి-జనసేనల మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియ ఇప్పటికే పూర్తయిన సంగతి తెలిసిందే. దీంతో తాజా సమావేశంలో రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి బిజెపి కోరుతున్న సీట్లపైనే వీరిరువురు చర్చించినట్లు చెబుతున్నారు. అదే విధంగా ఇప్పటికే ప్రకటించిన స్థానాల్లో నెలకొన్న అసంతృప్తి, రెండవ విడత అభ్యర్థుల జాబితా తదితర అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. రాష్ట్ర బిజెపి నేతలు ఇప్పటికే ఢిల్లీకి వెళ్లి ఉండటం, అదే సమయంలో చంద్రబాబు కూడా వెళ్తుండటంతో గురువారం నాటి సమావేశంలో ఎన్‌డిఎ కూటమిలో టిడిపి చేరే విషయంతో పాటు, సీట్ల సర్దుబాటుకు సంబంధించి కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని సమాచారం. బిజెపి 9 శాసన సభ, 5 లోక్‌సభ స్థానాలను అడుగుతున్నట్లు తెలిసింది.

చంద్రబాబుతో పవన్ కల్యాణ్

కేంద్రంపై కేరళ విజయం

- రాష్ట్రం కోరిన రూ.13608 కోట్ల రుణం ఇవ్వండి
- సుప్రీం కోర్టు ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

న్యూఢిల్లీ: రుణ పరిమితిని తగ్గించినందుకు కేంద్రంపై న్యాయ పోరాటం చేస్తున్న కేరళకు తొలి విజయం లభించింది. కేరళ కోరినవిధంగా 13,608 కోట్ల రుణాన్ని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేరళ వాదన సహేతుకమైనది కాబట్టే కేంద్రం తలొగ్గక తప్పలేదు. కేరళ లేవనెత్తిన మిగతా డిమాండ్లకు సంబంధించి మరోసారి చర్చించాలని ఇరు పక్షాలకు కోర్టు సూచించింది. ఇరుపక్షాలు దీనికి అంగీకరించాయి కేరళ దావాను ఉపసంహరించుకుంటేనే రుణం ఇస్తామని కేంద్రం షరతు పెట్టడం సరికాదని చెప్పింది. ఆర్టికల్ 131 ప్రకారం పిటిషన్ దాఖలు చేసే హక్కు కేరళకు ఉందని తేల్చి చెప్పింది. అయినా, అటువంటి షరతును కేంద్రం ఎలా విధిస్తుంది అని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిని ఉద్దేశించి జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం దొరకని పక్షంలో కోర్టు జోక్యం చేసుకుంటుందన్నారు. తుది తీర్పు వెలువడేవరకు దీనిపై ఎవరూ ఎలాంటి బహిరంగ ప్రకటనలు చేయరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం సూచించింది.

కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రూ. 13,608 కోట్ల మొత్తం రాష్ట్రానికి సంబంధించినదేనని, అది కేంద్రం ఇచ్చే రాయితీ కాదని అన్నారు. కేంద్రం వివక్ష కారణంగా కేరళ ఆర్థికంగా చాలా ఇబ్బందులెదుర్కోవాల్సి వస్తోందని, ఈ రీత్యా రాష్ట్రానికి మరో రూ.50 వేల కోట్ల రుణాలు విడుదలజేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని సిబల్ వాదించారు. ధర్మాసనం జోక్యం చేసుకొని సమస్యల పరిష్కారానికి ఈ రోజు, రేపు సమావేశం కావాలని సూచించింది.

హిందుస్థాన్ షిప్‌యార్డు కబ్జాకు అదానీ స్కెచ్!

లోపలి పేజీలో..

ఆళ్లగడ్డలో ఘోర ప్రమాదం

- నవ దంపతులు సహా ఐదుగురు దుర్మరణం
- మృతులు హైదరాబాద్ వాసులు

Ministry of Social Justice & Empowerment
Government of India

సాధికారత పొందిన దివ్యాంగజన్ మోడీ ప్రభుత్వ హామీ

"దివ్యాంగుని జీవితం నిజంగా స్ఫూర్తిదాయకం. గత 10 సంవత్సరాలలో, మా దివ్యాంగ్ సోదరులు మరియు సోదరీమణుల జీవితాలను మెరుగు పరచడానికి మొత్తం ప్రయత్నాలు జరిగాయి".

- నరేంద్ర మోదీ
ప్రధానమంత్రి

భారతదేశం అంతటా 35 కొత్త జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలు (DDRCల) ప్రారంభం

ప్రారంభించు వారు

డా. వీరేంద్ర కుమార్
గౌరవ సామాజిక న్యాయం & సాధికారత మంత్రి వర్యులు

భారతదేశం అంతటా కొత్త జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలు (DDRCలు).

- మధ్యప్రదేశ్‌లో 13 కేంద్రాలు
- త్రిపురలో 04 కేంద్రాలు
- నాగాలాండ్‌లో 01 కేంద్రం
- ఆంధ్రప్రదేశ్‌లో 07 కేంద్రాలు
- మహారాష్ట్రలో 02 కేంద్రాలు
- మణిపూర్‌లో 01 కేంద్రం
- ఒడిశాలో 06 కేంద్రాలు
- అస్సాంలో 01 కేంద్రం

తేదీ: 07 మార్చి, 2024
సమయం: మ.02:00

సేవలు మరియు లక్షణాలు

- చికిత్స, విద్య, నైపుణ్య శిక్షణ, పునరావాస సేవలు, ముందస్తు గుర్తింపు, ఆవిష్కరణ మరియు సహాయక పరికరాలను అమర్చడం కోసం పిడబ్ల్యుడిల కోసం ఒక స్టాప్ పరిష్కారం
- యుడిఐడి రిజిస్ట్రేషన్ కోసం సులభతర కేంద్రం, పిడబ్ల్యుడిల రుణం, బస్‌పాస్‌లు మరియు వికలాంగులకు ఇతర రాయితీ/సౌకర్యాలు
- ప్రోస్తేటిక్స్ &ఆర్థోటిక్స్, ఫిజియోథెరపీలు, స్పీచ్ మరియు వినికిడి చికిత్సలు, ప్రత్యేక విద్య, పేరెంట్స్ కౌన్సెలింగ్ మొదలైన వాటికి సహాయం
- స్కాలర్‌షిప్‌లు, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కోసం రుణాల ఏర్పాట్లు అందించడంలో సహాయం
- వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం మరియు ప్రచారం చేయడం
- ప్రభుత్వం & స్వచ్ఛంద సంస్థల ద్వారా శస్త్రచికిత్స దిద్దుబాటు యొక్క రెఫరల్ మరియు ఏర్పాటు

YouTube @DEPwDAccessibleIndiaCampaign | @socialpwds | X @socialpwds | @DoEPWD | depwd.gov.in

cbc 38117/13/0068/2324

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని, వారికి ఇస్తున్న పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి), విహెచ్‌పిఎస్ సంఘాలు బుధవారం ఆయన్ను కలిశాయి. ఈ సందర్భంగా వారి డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. 2016 వికలాంగుల చట్టం అమలు చేయాలని కోరారు. అన్ని రకాల బస్సు సర్వీసుల్లో వికలాంగులకు ఉచితంగా ప్రయాణించేలా చర్యలు చేపట్టడంతోపాటు, బడ్జెట్లో ఐదుశాతం నిధులు కేటాయించాలని కోరారు. అర్హులందరికీ ఎటువంటి నియమ నిబంధనలూ పెట్టకుండా మోటారు వాహనాలు, ఇతర ఉపకరణాలు అందజేయడం వంటి డిమాండ్లను సిపిఎం తరపున బలపరుస్తున్నట్లు హామీనిచ్చారు.

అరెస్టులకు ఖండన

ప్రకాశం జిల్లా వెలుగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న సందర్భంగా సిపిఎం నాయకులు సోమయ్య, రఫీ, రూబెన్‌లను గృహ నిర్బంధం చేయడాన్ని శ్రీనివాసరావు ఖండించారు. వినతిపత్రం ఇస్తామన్న నిర్వాసితులను పోలీసులు బెదిరించి సభ వద్దకు రానీయకుండా చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. ప్రాజెక్టు, పునరావాసం పూర్తికాకుండానే ఎన్నికల కోసం ముఖ్యమంత్రి అట్టహాసంగా ప్రారంభించడం ప్రజలను మోసగించడమేనని తెలిపారు. ఈ చర్యలను అందరూ ఖండించాలని కోరారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

12న వైసిపిలోకి ముద్రగడ!

- దాదాపు ఖాయమైన రాజకీయ పునఃప్రవేశం
- పవన్ పోటీలో ఉంటే పిఠాపురం నుంచి బరిలోకి?

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం రాజకీయ పునఃప్రవేశం దాదాపు ఖాయమైంది. వచ్చే వారంలో ఆయన వైసిపి గూటికి చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే వైసిపి అధిష్టానం ఆయనతో చర్చించింది. రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా సోదరుడు జక్కంపూడి గణేష్ బుధవారం ముద్రగడను కలిశారు. వైసిపి ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ మిథున్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12న వైసిపిలో ముద్రగడ చేరుతారని ప్రచారం జరుగుతోంది. అయితే, ముద్రగడకు, ఆయన తనయునికి ఎక్కడ అవకాశం కల్పిస్తారనేది తేలనట్లు సమాచారం. తొలుత టిడిపిలో, అనంతరం జనసేనలో చేరేందుకు ముద్రగడ సుముఖత వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ ఆయనను కలిసేందుకు నిరాకరించారు. దీంతో, పవన్ కల్యాణ్‌కు ముద్రగడ లేఖ రాశారు. 'నన్ను కలవడానికి మీరు చాలామంది అనుమతులు తీసుకోవాలి' అని పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి ఆ లేఖలో పేర్కొన్నారు. రాజకీయాల్లోకి పునఃప్రవేశం చేసిన తర్వాత ముఖ్యంగా పవన్ కల్యాణ్‌పై గురిపెట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి బరిలోకి దిగితే అక్కడి నుంచి వైసిపి తరుపున పోటీకి దిగనున్నారని సమాచారం.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

49 పోస్టులకు ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) ప్రభుత్వ శాఖల్లోని వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఈ మేరకు ఎపిపిఎస్‌సి కార్యదర్శి జె ప్రదీప్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అటవీశాఖలో 37 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టులు, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సబ్ సర్వీస్‌లో 5 అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులు, ఫిషరీస్ సర్వీస్‌లో 4 ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులు, ఎపి ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ సర్వీస్‌లో 3 అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ 15 నుంచి మే 5 వరకు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ 18 నుంచి మే 8 వరకు, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ 23 నుంచి మే 13 వరకు, అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలను కమిషన్ వెబ్‌సైట్ psc.ap.gov.inలో పొందుపరిచినట్లు వెల్లడించారు.

ఏడాదికి లక్ష 'ఉల్లంఘనలు'

మానవ హక్కులకు విఘాతంపై ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా ఆందోళన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి దేశవ్యాప్తంగా ఏడాదికి దాదాపు లక్ష కేసులు నమోదవుతున్నాయని, వాటన్నింటినీ విచారించి, త్వరితగతిన బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఛైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా వెల్లడించారు. రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన పెండింగ్ కేసులను విచారించేందుకు బుధవారం విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జాతీయ మానవ హక్కుల కమిషన్ బహిరంగ విచారణ, అధికారులతో క్యాంప్ సిట్టింగ్ నిర్వహించింది. డిజిపి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధికారులు, ఎన్‌జిఒలు, ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ హక్కుల ఉల్లంఘనలు, వాటికి సంబంధించి నమోదైన కేసులు, ప్రభుత్వం తీసుకున్న చర్యలపై నివేదికను అందజేయాల్సిందిగా కమిషన్ ఆదేశించింది. అలాగే వెట్టిచాకిరి, లారీ డ్రైవర్ల ఇబ్బందులు, ఆహార భద్రత, జైళ్లలో నేరస్తుల ఆత్మహత్యలు, తదితర మానవ హక్కుల ఉల్లంఘనలపైనా నివేదికలను త్వరితగతిన సమర్పించాలని అధికారులకు కమిషన్ స్పష్టం చేసింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రోజుకు సుమారు 400 మానవ హక్కుల ఉల్లంఘన కేసులు నమోదవుతున్నాయని, వాటన్నింటినీ జాతీయ, రాష్ట్ర కమిషన్లు విచారించి, బాధితులకు తగు న్యాయం చేస్తున్నాయని తెలిపారు. గతేడాదికి సంబంధించి ఆరువేల కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. 'మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రభుత్వానికి, అధికారులకు, ఎన్‌జిఒలకు అవగాహన కల్పించి, సత్వరమే బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ఈ క్యాంప్ సిట్టింగ్, బహిరంగ విచారణ చేపడుతున్నాం. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మంచి సత్ఫలితాలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొత్తం 30 పెండింగ్ కేసులు కమిషన్ ముందుకు విచారణకు రాగా, వాటిలో 17 కేసుల్లో తుది తీర్పు వెల్లడించాం. ఈ మొత్తం కేసుల్లో బాధితులకు రూ.80 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చాం' అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక దళితున్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసుపై మీడియా ప్రశ్నించగా.. ఆ కేసు తమ జాబితాలో లేదని, ఒక వేళ పెండింగ్‌లో ఉంటే పరిశీలిస్తామని ఛైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి కమిషన్ సభ్యులు రాజీవ్ జైన్, డిఎమ్ మూలే, విజయభారతి సయానీ, రిజిస్ట్రార్ సూరజ్ దే, అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ అరుణ్ మిశ్రాకు వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

రాష్ట్రంలో కమిషన్‌కు శాశ్వత భవనం ఏర్పాటు చేయండి : కెవిపిఎస్ వినతి

ఆంధ్రప్రదేశ్‌లో మానవ హక్కుల కమిషన్‌కు శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ కోరింది. విజయవాడ వచ్చిన మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఛైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రాను కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ పూర్తిస్థాయిలో పనిచేయటం లేదని, కనీసం ఫిర్యాదులు స్వీకరించేందుకు కూడా ఇక్కడ యంత్రాంగం లేదని మాల్యాద్రి పేర్కొన్నారు. విభజన చట్టం ప్రకారం రావాల్సిన సిబ్బందిని తెలంగాణ నుంచి తీసుకొచ్చేందుకు ఇంత వరకు చర్యలు తీసుకోలేదని తెలియజేశారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ వద్ద వేలాది ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయని, వెంటనే వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ పదవీకాలం ఈ నెల 23న పూర్తవుతుందని, వెంటనే ఈ పదవిని భర్తీ చేయాలని కోరారు. వీటితోపాటు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా మాల్యాద్రి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న కుల దురహంకారం, హత్యలు, దాడులు, సాంఘిక బహిష్కరణ, తదితర అంశాల గురించి ఆయనకు వివరించారు. కెవిపిఎస్ పలుమార్లు దళిత సమస్యలపై పంపిన అర్జీలపై తీసుకున్న చర్యలపై కూడా సమాచారం ఇవ్వాలని మాల్యాద్రి కోరారు. ఆయనతోపాటు కెవిపిఎస్ సహాయ కార్యదర్శి జి నటరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్ ఉన్నారు.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- ఎపిపిటిడి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, అద్దె బస్సుల కార్మికులు, కాల్ ఆన్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సంఘమైన ఎపిపిటిడి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి తులసీరామ్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, అద్దె బస్సుల కార్మికులు, కాల్ ఆన్ డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్‌డి దృష్టికి నర్సింగరావు తీసుకెళ్లారు. అందరికీ కనీస వేతనాలు, ఇఎస్‌ఐ, పిఎఫ్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వీక్లీ ఆఫ్‌లతోపాటు వేతనంతో కూడిన సెలవులను అన్ని జాతీయ పండగలకు ఇవ్వాలని కోరారు.

ఎంప్లాయీస్ యూనియన్ వినతి

ఆర్‌టిసిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, అద్దె బస్సుల కార్మికులు, కాల్ ఆన్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపిపిటిడి ఎంప్లాయీస్

నేడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వారం రోజుల్లో వెలువడనున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలను చర్చలకు ప్రభుత్వం మరోసారి ఆహ్వానించింది. సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఉద్యోగ సంఘాలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉద్యోగ సంఘాలకు బుధవారం సమాచారం అందించారు. గత నెల 12న ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించిన ప్రభుత్వం వారి డిమాండ్లు పరిష్కారం చేయకపోగా, ఉద్యోగ సంఘాల చలో విజయవాడ కార్యక్రమం జరగకుండా అడ్డుకుంది. దీనిపై ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నాయి. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఉద్యోగుల్లో అసంతృప్తిని ఎంతో కొంత తగ్గించేందుకు పిఆర్‌సితోపాటు పెండింగ్ బకాయిలు, డిఎ అరియర్స్, ఆర్థిక, ఆర్థికేతర అంశాల గురించి ప్రభుత్వం చర్చించనుంది.

ఐదేళ్లలో కొత్త బస్సులు ఏవీ?

- కాలం చెల్లిన వాటితోనే ప్రయాణం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ ఐదేళ్లలో ఎపిఎస్‌ఆర్‌టిసి సొంత బస్సును ఒక్కటి కూడా కొనకుండా హైర్ బస్సులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది. సాధారణంగా ఆర్‌టిసి ప్రతియేటా రెండు వేలకు పైగా కొత్త బస్సులను కొంటేగానీ కాలం చెల్లిన వాటి స్థానంలో కొత్త వాటిని ప్రవేశపెట్టడం సాధ్యం కాదు. గత ఐదేళ్లగా పాత బస్సులనే నడిపిస్తుండటంతో ఆర్‌టిసిలో ప్రయాణాలు ప్రమాదకరంగా మారాయి. తెలంగాణ గతేడాది వెయ్యి బస్సులకు పైగా కొత్త బస్సులను కొనుగోలు చేసి రోడ్లపై తిప్పుతుండగా, ఎపిఎస్‌ఆర్‌టిసి మాత్రం కాలం చెల్లిన బస్సులతోనే కాలం వెళ్లబుచ్చుతుండటం పట్ల ఆర్‌టిసి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఏ బస్సయినా 8 లక్షల కిలోమీటర్లు నడవగానే దానిని పూర్తిగా పక్కన పెట్టేయాలి. కానీ 11 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులనూ ఆర్‌టిసి రోడ్డుపై నడుపుతోందంటే ప్రయాణికుల భద్రతకు ఎంత ప్రాధాన్యత ఇస్తోందో అవగతమవుతోంది. ఎపిఎస్‌ఆర్‌టిసిలో మొత్తం 129 డిపోల పరిధిలో 11,335 బస్సులుంటే ఇందులో హైర్ బస్సులు 2,600 వరకూ ఉన్నాయి. ఇప్పుడు ఎపిఎస్‌ఆర్‌టిసి మరో 541 బస్సులను అద్దె ప్రాతిపాదికన తీసుకునేందుకు టెండర్లను పిలిచింది. కొత్త బస్సులు కొనుగోలు చేయకపోవడంతో రెగ్యులర్ సర్వీసులను నడిపేందుకు తప్పని పరిస్థితిలో కాలపరిమితి తీరిన బస్సులనే వినియోగిస్తున్న పరిస్థితి వుందని ఆర్‌టిసి అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొత్త బస్సుల కొనుగోలు లేకుండా మొత్తం హైర్ బస్సులతోనే ఎపిఎస్‌ఆర్‌టిసిలో బస్సు సర్వీసులు నడిపేలా ప్రభుత్వం నిర్ణయం పట్ల ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దూర ప్రాంతాలకు తిరిగే ఎసి బస్సులు మినహా సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు ఇలా అన్ని రకాల సర్వీసులకు హైర్ బస్సులను తీసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతున్న తీరు పట్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతేడాది రూ.570 కోట్లతో కొత్తగా 1,500 డీజిల్ బస్సులను ఆర్‌టిసి కొనుగోలు చేసేందుకు టెండర్లను పిలిచినా ఇప్పటి వరకు ఒక్క బస్సు కూడా ఆర్‌టిసిలోకి రాని పరిస్థితి వుంది. డిసెంబరు నాటికి కొత్త బస్సులు ప్రవేశపెడతామన్న ఆర్‌టిసి అధికారుల మాటలు నీటి మూటలు అయ్యాయి తప్ప ఆర్‌టిసిలోకి 2024 మార్చి నెలా వచ్చినా ఒక్క బస్సు రాలేదు. అలాగే మరో వెయ్యి విద్యుత్ బస్సులను అద్దె ప్రాతిపదికన తీసుకునేందుకు టెండర్లను పిలిచారు. ఇప్పటి వరకు తిరుపతి కేంద్రంగా నడిపేందుకు 100 విద్యుత్ బస్సులు తప్ప కొత్త బస్సు ఒక్కటి కూడా రాలేదు. విద్యుత్ బస్సులు వెయ్యి, డీజిల్ బస్సులు 1,500 కలిపి మొత్తం 2,500 కొత్త బస్సులు వస్తున్నాయని ప్రభుత్వం ఏడాది కాలంగా చెబుతున్నా కార్యరూపం దాల్చలేదు. ఆర్‌టిసికి సొంత వాహనాలు లేక మొత్తం హైర్ బస్సులపైనే ఆధారపడితే.. భవిష్యత్‌లో యజమానులు తమ డిమాండ్ల సాధన కోసం హైర్ బస్సులన్నీ ఒకేసారి నిలిపేస్తే ప్రజా రవాణా పరిస్థితి ఏమటనేది చర్చనీయాంశం అవుతోంది. ప్రభుత్వం ప్రజా రవాణాకు భరోసా కల్పించేలా ఆర్‌టిసికి సొంత బస్సులు కొనుగోలు చేయాలని ఉద్యోగులు, ప్రయాణికులు కోరుతున్నారు.

పుస్తకావిష్కరణ చేస్తున్న ప్రముఖులు

కళలపై నిర్బంధం

- ప్రశ్నించే వారిపై అణచివేత : గేయానంద్
- ప్రబీర్ పుర్కాయస్త రచించిన 'గుడ్ ఫైట్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రభుత్వాలను ప్రశ్నించే పత్రికలను, విలేకరులను పాలకులు దుర్మార్గంగా అణచివేస్తున్నారని, కళలపై పెరుగుతున్న నిర్బంధాలను పాలక ప్రభుత్వాలు వీడాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్ అన్నారు. ప్రముఖ జర్నలిస్టు ప్రబీర్ పుర్కాయస్త రచించిన 'గుడ్ ఫైట్' పుస్తకావిష్కరణ కార్యక్రమం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలోని ఎన్‌జిఒ హోమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు నియమించిన అనేక నిపుణుల కమిటీల్లో ప్రముఖ ఇంజనీరు, సామాజిక శాస్త్రవేత్త, జర్నలిస్టు ప్రబీర్ పుర్కాయస్త దేశానికి సేవలందించారని కొనియాడారు. ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమాన్ని, వ్యవసాయం ఎదుర్కొంటున్న సంక్షోభాలను ప్రజల దృష్టికి తేవడం కోసం న్యూస్‌క్లిక్, ఆన్‌లైన్ పత్రికలు స్థాపించి వార్తలను ప్రచురించారని తెలిపారు. దీన్ని సహించలేని కేంద్ర ప్రభుత్వం ఆయనపైనా, న్యూస్ క్లిక్ పత్రికపైనా గత మూడున్నర సంవత్సరాలుగా అనేక రూపాల్లో వేధింపులకు గురిచేస్తోందన్నారు. విదేశాల నుంచి నిధులు వచ్చాయని అక్రమ ఆరోపణలతో 2022లో ఆయన పత్రికను స్తంభింపజేసిందని తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు విచారణ జరిపి ప్రభుత్వం చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవంటూ తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కక్షతో 2023 అక్టోబర్ 3న అరెస్ట్ చేసి తీహారు జైల్లో పెట్టిందన్నారు. ఇప్పటి వరకు పుర్కాయస్తపై చేసిన ఏ ఆరోపణకు నిర్దిష్ట సాక్ష్యాలు లేకపోయినప్పటికీ ఆయనను విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక గొంతుకపైనా, ప్రజల తరుపున ఉద్యమాలు చేసే నాయకులు, మేధావులపైనా నిర్బంధం కొనసాగుతోందని తెలిపారు. ఇలాంటి స్థితిలో ప్రబీర్ పుర్కాయస్త రచించిన పుస్తకాన్ని విస్తృతంగా అధ్యయనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్‌ఎం.బాషా, లాయర్స్ యూనియన్ నాయకులు సూర్యచంద్ర, సతీష్, ప్రజా సంఘాల నాయకులు నల్లప్ప, బాల రంగయ్య, నాగేంద్ర, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బ్రాహ్మణుల అభివృద్ధికి వైసిపి కట్టుబడి వుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పేరి కామేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. రూ.840 కోట్లను బ్రాహ్మణుల కోసం తమ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు నేమాని భాస్కర్, దేవాదాయశాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ కొర్నా వెంకటనారాయణ ముదిరాజ్ పాల్గొన్నారు.

ముగిసిన టెట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రశాంతంగా ముగిసింది. ఫిబ్రవరి 27 నుంచి ప్రారంభమైన పరీక్ష బుధవారం వరకు జరిగిందని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 27 నుంచి మార్చి ఒకటి వరకు జరిగిన ఎస్‌జిటిలకు సంబంధించిన పేపర్-1కు 1,29,276 మంది దరఖాస్తు చేసుకోగా, 1,13,296 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లకు సంబంధించిన పేపర్-2 పరీక్షకు 1,34,528 మంది దరఖాస్తు చేసుకోగా, 1,19,500 మంది హాజరయ్యారని అన్నారు. 5న జరిగిన ప్రత్యేక విద్య పరీక్ష పేపర్-1బి, పేపర్-2బిలలో 3,985 మంది దరఖాస్తు చేసుకోగా, 3,111 మంది హాజరయ్యారని తెలిపారు.

భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

భవిష్యత్తు పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారంనాటికి 1119 రోజులకు చేరుకున్నాయి. ఈ శిబిరంలో స్టీల్‌ప్లాంట్ ఎస్‌ఎంఎస్-1 విభాగానికి చెందిన కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ, కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా మనోవేదనకు గురి చేస్తున్న యాజమాన్య తీరును తీవ్రంగా ఖండించారు. బయోమెట్రిక్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులను అణగదొక్కాలని యాజమాన్యం చూస్తోందని విమర్శించారు. వీటిపై భవిష్యత్తులో జరగబోయే పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కండువా వేసి సంఘంలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

సిఐటియులోకి తొలి మహిళ ఆటో డ్రైవర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లాలో తొలి మహిళ ఆటో డ్రైవర్ గౌతమి బుధవారం సిఐటియులో చేరారు. నగరంలోని కొత్త బస్టాండ్‌లో గల కార్మిక కర్షక భవన్‌లో ఆటో కార్మిక సంఘం (సిఐటియు) సభ్యత్వాన్ని ఆమె స్వీకరించారు. గౌతమిని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ ఎండి.అంజిబాబు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.నరసింహులు, సిహెచ్ సాయిబాబా, ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, ఆటో యూనియన్ న్యాసిటీ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ, అధ్యక్షులు ఎస్.హుస్సేన్ వలీలు అభినందించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు, నిర్మల మాట్లాడుతూ.. అసమర్థ ప్రభుత్వాల వల్ల ధరలు భారీగా పెరిగిపోవడంతో దంపతులిద్దరూ పనులు చేస్తే తప్ప కుటుంబాలు గడవని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాయితీ ధరలకు ఆటోలు కొనుగోలు చేసి మహిళ డ్రైవర్లకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘంలో ఆమె చేరడాన్ని స్వాగతించారు. గౌతమి మాట్లాడుతూ.. సిఐటియు చేసే అనేక పోరాటాలను నేను స్వయంగా చూశానని, ఆటో డ్రైవర్లకు అండగా సిఐటియు నిలుస్తుందని, అందుకే సభ్యత్వం తీసుకున్నానని తెలిపారు.

పోలింగ్ బూత్‌లకు భారీ బందోబస్తు

- ఎన్నికల ప్రధాన అధికారికి అచ్చెన్నాయుడు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 3,005 సున్నితమైన పోలింగ్ బూత్‌లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి బుధవారం లేఖ రాశారు. పోలింగ్ బూత్‌ల బయట, లోపల వీడియోగ్రఫీని ఏర్పాటుచేసి మైక్రో అబ్జర్వర్‌లను నియమించాలని కోరారు. ఎపి సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కె వెంకటరామిరెడ్డి ఉద్యోగులతో రాజకీయ సమావేశాలు నిర్వహించి సిసిఎ నిబంధనలు అధిగమించారని, వైసిపికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ నేరవృత్తిని పునరావృతం చేస్తానని బహిరంగంగా ప్రకటిస్తున్నారని మరో లేఖలో తెలిపారు. అతనిపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఎన్నికల ప్రచారాలకు సహకరించాలని వలంటీర్లకు వైసిపి నాయకులు నగదుతోపాటు బహుమతులు ఇస్తున్నారని అన్నారు. తిరుపతి తుమ్మలగుంటలో హథీరాంజీమఠం స్థలంలోని పేదల ఇళ్లు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొక్కుబడిగా 'వెలిగొండ' ప్రారంభం : ఎమ్మెల్సీ భూమిరెడ్డి

వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కుబడిగా ప్రారంభించారని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రాజెక్టు ఇంకా పూర్తికాలేదని, రూ.2 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. 11 ముంపు గ్రామాలు ఖాళీ చేయించి హడావుడిగా ప్రాజెక్టు ప్రారంభించారని విమర్శించారు. ప్రారంభోత్సవ సభలో దళిత మంత్రి ఆదిమూలపు సురేష్‌ను సిఎం అవమానించారని ఆ పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు.

బిసి డిక్లరేషన్‌తో వైసిపిలో వణుకు : కొల్లు

టిడిపి-జనసేన ప్రకటించిన ఉమ్మడి బిసి డిక్లరేషన్‌తో వైసిపిలో వణుకు మొదలైందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించిన జగన్ స్థానిక సంస్థల్లో 16,700 మందికి రాజ్యాంగపరమైన పదవులు దూరం చేశారని, రూ.75 వేలకోట్లు సబ్‌ప్లాన్ నిధుల్ని దారి మళ్లించారని విమర్శించారు.

అండగా ఉంటాం : భువనేశ్వరి

- 'నిజం గెలవాలి'లో భాగంగా అనంతపురంలో పర్యటన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న భువనేశ్వరి

చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన వారి కుటుంబాలకు తాము అన్ని విధాలా అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడొద్దని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా అనంతపురం నియోజకవర్గం 28వ డివిజన్ అశోక్ నగర్‌కు చెందిన డేరంగుల వెంకటమ్మ కుటుంబాన్ని బుధవారం ఆమె పరామర్శించారు. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పరంగా అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. కళ్యాణదుర్గం రూరల్ మండలం, ఎం.కొండాపురం గ్రామంలోని టిడిపి కార్యకర్త దొడ్డి నారాయణప్ప కుటుంబాన్ని, కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం, ముద్దినాయనపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త తలారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాలకు రూ. మూడు లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి అనంతపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడండి

- మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి - కోటనందూరు(కాకినాడ జిల్లా)

రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ప్రజలను కోరారు. బుధవారం రాత్రి కాకినాడ జిల్లా కోటనందూరులో నిర్వహించిన బహిరంగ సభలో యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ.. ఓటును అమ్ముకుంటే జీవితాలు నాశనమవుతాయన్నారు. పాలించే పాలకులందరూ నేడు వ్యాపారస్తులేనని, అక్రమంగా సంపాదించిన ధనంతో ఓట్లను కొనుగోలు చేస్తారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఇలాంటి నాయకులకు ప్రజలు చెక్ పెట్టాలని కోరారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... హామీలను అమలు చేయడంలో జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. బ్రాందీషాపులపై రూ.8,300 కోట్లు అప్పు తెచ్చారని, 25 ఏళ్లకు ఒప్పందం కుదుర్చుకొని మద్యం దందా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రజల సొంత భూములను, ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిపై అప్పులు చేసే ఆలోచనలో ఉన్నారని చెప్పారు. టిడిపి తుని నియోజకవర్గ ఇన్‌ఛార్జి యనమల దివ్య మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే తాండవ రిజర్వాయర్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు.

ఎపి సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

- 14 వరకు అవకాశం

ప్రజాశక్తి-విశాఖపట్నం

ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష (ఎపిసెట్ 2024) దరఖాస్తు గడువును ఈ నెల 14 వరకు పొడిగించినట్లు ఎపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జిఎంజె.రాజు ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి దరఖాస్తు గడువును పొడిగించామని, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రూ.రెండు వేల అపరాధ రుసుముతో మార్చి 25 వరకు, రూ.ఐదు వేల అపరాధ రుసుముతో ఏప్రియల్ ఐదు వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని వివరించారు. ఎపిసెట్ ప్రవేశ పరీక్షను 30 సబ్జెక్టులతో ఏప్రిల్ 28న రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది రీజినల్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తామని తెలిపారు.

జగన్ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

- మాజీ మంత్రి గంటా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాయమాటలను నమ్మే పరిస్థితిలో విశాఖ ప్రజలు లేరని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ ఎంవిపి.కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్‌కు వారం రోజులు గడువు ఉండగా విశాఖ విజన్ పేరిట జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన వివరాలు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో గుర్తుకురాని విశాఖ అభివృద్ధి ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఎందుకు గుర్తుకు వచ్చిందో అర్థం కావడంలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేయని జగన్ విశాఖను అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి తన నివాసం కోసం రుషికొండను బోడి గుండు చేసి నిర్మించుకున్న రూ.500 కోట్ల భవంతి తప్ప విశాఖలో మరెక్కడా ఏ నిర్మాణమూ జరగలేదని చెప్పారు. విశాఖ ప్రజలకు తమ నాయకులుగా ఎవరిని ఎన్నుకోవాలో తెలుసన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖపట్నంలో అభివృద్ధి అంతా టిడిపి హయాంలో జరిగినదేనని తెలిపారు. తాను ఎక్కడి నుంచి పోటీ చేసేది త్వరలోనే తెలియజేస్తానని అన్నారు.

పేదల ఇళ్లు కూల్చివేత

- జెసిబిలతో 60 నివాసాలు నేలమట్టం

నేలమట్టమైన పేదల ఇళ్లు

ప్రజాశక్తి - రామచంద్రాపురం (తిరుపతి)

తిరుపతి రూరల్ చంద్రగిరి నియోజకవర్గం శివారు ప్రాంతం తుమ్మలగుంటలో పేదల ఇళ్లను అధికారులు కూల్చివేశారు. హథీరాంజీ మఠం భూములను ఆక్రమించి నివాసాలు ఏర్పర్చుకున్నారని బుధవారం ఉదయం పది జెసిబిలతో 60 ఇళ్లను నేలమట్టం చేశారు. పేదల ఆక్రందనలు, అధికారుల జులంతో ఆ ప్రాంతం యుద్ధ వాతావరణాన్ని తలపించింది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ఆర్‌డిఒను బాధితులు నిలదీశారు. అధికారుల తీరును నిరసిస్తూ మధ్యాహ్నం రెండుగంటల వరకూ నిరసన తెలిపారు. పేదలకు మద్దతుగా టిడిపి, జనసేన నాయకులు నిలిచారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తన భార్య లక్ష్మి పేరిట దాదాపు 30 ఎకరాలు హథీరాంజీ మఠం భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అంతటితో ఆగకుండా మరో 30 ఎకరాల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లపై కన్నేశారని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే కుట్రలో భాగంగానే టిడిపి నేత పులివర్తి నానిని అర్ధరాత్రి హౌస్ అరెస్టు చేసి పేదల ఇళ్లు కూల్చేశారన్నారు. పేదల ఇళ్లను తొలగించాలని రెవెన్యూ అధికారులు భావిస్తే ముందుగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులు కట్టిన భారీ అంతస్తులు తొలగించాలని డిమాండ్ చేశారు.

మఠం భూములు ఎవరూ కొనొద్దు

గతంలో హథీరాంజీ మఠం భూముల పర్యవేక్షణ లోపం కారణంగా పెద్ద ఎత్తున ఆక్రమణలు చోటుచేసుకున్నాయని, ఆ పొరపాటు కారణంగానే నేడు భూములను స్వాధీనం చేసుకోవాల్సి వస్తోందని మఠం ఫిట్ పర్సన్, డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు తెలిపారు. కబ్జాదారుల మాటలు నమ్మి ఎవ్వరూ మఠం భూములను కొనుగోలు చేయవద్దని సూచించారు. భూముల స్వాధీనంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హథీరాంజీ మఠానికి చెందిన భూములు తుమ్మలగుంట పరిధిలోని 7/6, 26/3, 28, 33, 66 నుండి 95, 97, 98, 99, 100, 101 సర్వే నెంబర్లలో దాదాపుగా 165.78 ఎకరాలు ఉన్నాయని తెలిపారు. కొద్దిరోజులుగా సదరు సర్వే నంబర్లలో అనుమతులు లేకుండా అక్రమంగా శాశ్వత నిర్మాణాలను చేపట్టారని, హెచ్చరికలు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. మఠం భూముల పరిరక్షణలో భాగంగా ఆర్‌డిఒ, రెవెన్యూ సిబ్బంది, పోలీసుల సహాయంతో దాదాపు 40 ఇళ్లను నేలమట్టం చేశామన్నారు. మరికొన్ని ఇళ్లను తొలగించాల్సి ఉందని తెలిపారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న యానాదులు, సిపిఎం నాయకులు

సమస్యల పరిష్కారానికి యానాదుల ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ వద్ద యానాదులు ధర్నా చేపట్టారు. భీమవరం 29వ వార్డు ప్రకాష్‌నగర్‌లో డ్రెయినేజీ, ఇళ్ల పట్టాలు, విద్యుత్ స్తంభాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఏడో వార్డు గాంధీనగర్‌లో వ్యక్తిగత మరుగుదొడ్లు, స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, పైప్‌లైన్ కనెక్షన్లు ఇవ్వాలని నినదించారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నానుద్దేశించి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి. బలరాం మాట్లాడుతూ.. యానాదుల సమస్యల పరిష్కారంలో అధికారులు, పాలకులు ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. వారి సమస్యలపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, నాయకులు డి.త్రిమూర్తులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్‌లు, ర్యాంకులే కాదు.. ఆటపాటలూ ముఖ్యమే

- బాలోత్సవంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

విద్యార్థులకు ర్యాంకులు, గ్రేడ్ పాయింట్లే ముఖ్యం కాదని, వారిలో సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించడం అనివార్యమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులోని కాట్రగడ్డ వెంకటసుబ్బయ్య ఉన్నత పాఠశాల్లో బుధవారం బాలోత్సవం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని సూర్యదేవర సంజీవ్‌దేవ్ వేదికపై బాలోత్సవం కమిటీల రాష్ట్ర సమన్వయకర్త పిన్నమనేని మురళీకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బాలోత్సవం నిర్వహణ కమిటీ అధ్యక్షులు, ప్రొఫెసర్ బి.లలితానందప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ.. విద్యా రంగంలో రోజురోజుకూ పెనుమార్పులు సంభవిస్తున్నాయని తెలిపారు. కార్పొరేట్ రంగంలో అపార్ట్‌మెంట్లే తరగతి గదులని, కనీసం క్రీడా ప్రాంగణాలు లేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. గ్రేడు, పాయింట్లు, ర్యాంకుల పేరిట విద్యార్థులపై మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి బాలలకు కొంత ఆటవిడుపు కోసమే బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలోత్సవం వేదికగా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి, వారికి ఆసక్తి కలిగిన రంగంలో ప్రోత్సహించేందుకు వీలుంటుందని తెలిపారు. ఎంఇఒ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు ఒక ప్రత్యేకమైన అభిరుచి కలిగి ఉంటారని, దానిని గమనించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల శాశ్వత ట్రస్టీ కాట్రగడ్డ నారాయణరావు, చిలువూరు రంగిశెట్టి ఫౌండేషన్ సభ్యులు రంగిశెట్టి రమేష్, మండల విద్యాధికారి-2 ఎం.లక్ష్మినారాయణ, గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యమ్మ, నిర్వాహక కమిటీ సభ్యులు గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధికోసమే జయహో బిసి

- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఎన్నికల్లో లబ్ధికోసమే చంద్రబాబు జయహో బిసి అంటున్నారని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. శ్రీకాకుళంలోని టౌన్‌హాల్‌లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడు జయహో బిసి అంటారని, ఎన్నికలు ముగిశాక వాటి ఊసే ఉండదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఇటువంటి జయహో బిసి సభలు ఇంతకుముందు చాలా సార్లు నిర్వహించారని పేర్కొన్నారు. ఎన్నికలు అయిపోగానే డిక్లరేషన్ కాగితాలు చింపి అవతలపారేశారని చెప్పారు. ఎన్నికలు వస్తున్నాయని జయహో బిసి అంటే అవుతుందా? అని మండిపడ్డారు. బిసి సంక్షేమానికి ఏనాడైనా పాటుపడ్డారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు సంపన్నులను రాజసభకు పంపారే తప్ప బిసి నాయకులను ఆయన ఏనాడూ గుర్తించలేదని విమర్శించారు. చంద్రబాబు స్వతహాగా బిసి వ్యతిరేకి అని విమర్శించారు. బాబు పాలనలో బిసిల పేరుతో కొన్ని కార్యక్రమాలు అమలు చేయడం, వాటిలో కొన్నింటినీ పంచి, మిగిలినవి సొంత మనుషులకు ఇచ్చేస్తారని ఆరోపించారు. బిసిలకు సామాజిక న్యాయం విషయంలో చంద్రబాబుతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.

భెల్‌కు ఎన్‌టిపిసి భారీ ఆర్డర్

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కంపెనీ ఎన్‌టిపిసి నుంచి భారీ ఆర్డర్ దక్కింది. ఉత్తర ప్రదేశ్‌లోని సింగ్రోలి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (స్టేజ్-2) 1,600 మెగావాట్ యూనిట్‌ను నెలకొల్పాల్సి ఉంటుందని రెగ్యూలేటరీ సంస్థలకు భెల్ తెలిపింది. ఈ కాంట్రాక్ట్ విలువకు జిఎస్‌టి అదనమని పేర్కొంది. స్టేజ్-3లోనూ రెండు 800 మెగావాట్ కలిగిన రెండు యూనిట్ల ఏర్పాటుకు ఒప్పందం కుదర్చుకుంది. 54 నెలల్లో వీటిని పూర్తి చేయాల్సి ఉంటుంది.

ఫ్రీ పబ్లికేషన్ ఆఫర్
PSBH
రీటా నేర్పిన పాఠం
1975-1985 జ్ఞాపకాలు
బృందాకారత్ ఆత్మకథాత్మక కథనం ఇది
మహిళా దినత్సోవం మార్చి 8 సందర్భంగా

అన్ని జిల్లాలలో ఆవిష్కరణ ఉంటుంది
మార్చి 7వ తేదీలోపు ఆర్డర్ పంపి డబ్బులు చెల్లించినవారికి రూ.200 పుస్తకం రూ.100లకే అందించగలం. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.
పేజీలు : 200
వెల : 200/-
వివరాలకు : డి.రమాదేవి, ప్రధాన కార్యదర్శి, ఐద్వా
లక్ష్మయ్య, ప్రజాశక్తి బుక్‌హౌస్
94900 98620, 9490099057

మంత్రి సురేష్ ఎస్కార్ట్ వాహనం ఢీకొని యువకుడు మృతి

రహదారిపై బైఠాయించిన మృతుడి బంధువులు

ప్రజాశక్తి-త్రిపురాంతకం (ప్రకాశం జిల్లా)

రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎస్కార్ట్ వాహనం ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడికి గాయాలయ్యాయి. సిఎం జగన్ పర్యటన నేపథ్యంలో మంత్రి విజయవాడ నుంచి మార్కాపురం వెళుతున్న సమయంలో ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం పరిధిలోని కేసినేనిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. త్రిపురాంతం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన నార్నెపాటి ఇజ్రాయెల్ (19), మేడపి గ్రామానికి చెందిన షేక్ మీరావలి ఆటోలో పెద్దదోర్నాల వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఆ సమయంలో మంత్రి ఎస్కార్ట్ వాహనం ఢీకొంది. దీంతో ఇజ్రాయెల్ అక్కడికక్కడే మృతిచెందారు. మీరావలికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆస్పత్రి తరలించారు.

బాధిత కుటుంబాన్ని మంత్రి పరామర్శించాలని జాతీయ రహదారిపై రాస్తారోకో

ఇజ్రాయెలు కుటుంబ సభ్యులను మంత్రి సురేష్ పరామర్శించకుండా వెళ్లిపోవడం బాధాకరమని రాజుపాలెం దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇజ్రాయెలు మృతదేహాన్ని మంత్రి పరామర్శించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో వాహనాల రాకపోలకు అంతరాయం కలిగింది.

స్టార్ హెల్త్ కోటి క్లయిమ్‌ల పరిష్కారం

న్యూఢిల్లీ : ప్రముఖ రిటైల్ బీమా కంపెనీ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ 2006లో నుంచి ఇప్పటి వరకు ఒక్క కోటి పైగా క్లెయిమ్‌లను పరిష్కరించినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా నగదు రహిత, రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌లను కవర్ చేస్తూ రూ.44,000 పైగా కోట్లకు క్లెయిమ్ చెల్లింపులు చేసినట్లు పేర్కొంది. ఇది వినియోగదారులకు కంపెనీ ఇస్తున్న ప్రాధాన్యతకు, కంపెనీపై ఉంచిన నమ్మకాన్ని ఈ మైలురాయి ప్రతిబింబిస్తుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండి, సిఇఒ ఆనంద్ రాయ్ పేర్కొన్నారు.



రోష్ నుంచి వాబైస్మో ఇంజెక్షన్

కంటి వ్యాధుల చికిత్స కోసం..

హైదరాబాద్ : రోష్ ఫార్మా ఇండియా కొన్ని రకాల కంటి వ్యాధుల చికిత్స కోసం వాబైస్మో (పారిసిమాబ్)ను ఆవిష్కరించింది. దీన్ని భారత్‌లోనూ అందుబాటులోకి తెచ్చామని రోష్ ఫార్మా ఇండియా సిఇఒ, ఎండి వి సింప్సన్ ఎమ్మాన్యూల్ తెలిపారు. 2022 జనవరిలోనే వాబైస్మోకు యుఎస్‌ఎఫ్‌డిఎ ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటి వరకు 20 లక్షల డోసులను సరఫరా చేశామన్నారు. నియోవాస్కులర్ లేదా వెట్ ఏజ్-రిలేటెడ్ మాక్యులర్ డిజెనరేషన్ (ఎన్ఎఎండి) డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా (డిఎంఇ) అనే కంటి వ్యాధుల చికిత్స కోసం ఈ ఇంజెక్షన్‌ను వాడుతారని తెలిపారు. దీనిని భారత్‌లోనే ఉత్పత్తి చేస్తున్నామన్నారు. కాగా దీని ధరను వెల్లడించడానికి ఆయన ఆసక్తి చూపలేదు.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

దివీస్ పైపు లైన్లు తొలగించాల్సిందే..

- మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి(కాకినాడ జిల్లా)

దివీస్ పరిశ్రమ నుంచి సముద్రంలోకి వేసిన పైప్ లైన్లు తొలగించాలని కోరుతూ కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం పొన్నాడ పంచాయతీ పరిధిలోని కొనపాపపేట బీచ్ వద్ద మత్స్యకారులు బుధవారం ధర్నా చేశారు. బీచ్ రోడ్డులో టెంట్లు వేసి బైఠాయించారు. రాజకీయ పార్టీలకతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు మాట్లాడుతూ.. తొండంగి మండలంలో ఏర్పాటు చేసిన దివీస్ ఫ్యాక్టరీ వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు పైప్ లైను వేశారని తెలిపారు. దీంతో చేపల వేట కోసం వెళ్లిన సమయంలో వలలు, బోట్లు పైపులైన్లకు తగిలి పాడైపోతున్నాయని, దీని వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్ల వల్ల సముద్రంలో మత్స్య సంపద చెదిరిపోతోందని, తక్షణమే పైపులైన్ తొలగించాలని డిమాండ్ చేశారు. బీచ్ రోడ్డులో మత్స్యకారుల ఆందోళనతో ఉప్పాడ నుంచి అద్దరిపేట వరకు వాహనాలు నిలిచిపోయాయి.

ఏలూరు జిల్లాలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్, కొయ్యలగూడెం

ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెంలో పొగాకు కొనుగోళు ప్రారంభమయ్యాయి. తొలిరోజు కిలో ధర అత్యధికంగా రూ.240 పలికింది. జంగారెడ్డిగూడెంలో 27 బేళ్ళు, కొయ్యలగూడెంలోని అంకాలగూడెం క్లస్టర్‌లో 18 బేళ్లు కొనుగోలు చేశారు. ఈ మేరకు కొయ్యలగూడెం పొగాకు వేలం ఇన్‌చార్జ్ మార్గరెట్ తెలిపారు.

ఉత్తరాంధ్రను మోసం చేసేందుకు

జగన్ మరో నాటకం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉత్తరాంధ్ర ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేసేందుకు ఎన్నికలయ్యాక విశాఖపట్నం నుంచి పరిపాలన సాగిస్తామంటూ మరో నాటకం ఆడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లు కొల్లగొట్టేందుకు మరో దొంగ నాటకానికి తెర తీశారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలు పూర్తయ్యాక విశాఖపట్నంలోనే ప్రమాణస్వీకారం చేస్తానని, అక్కడే నివాసం వుంటూ పరిపాలన చేస్తానని చెప్పటం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. సిఎం జగన్‌కు ధైర్యం వుంటే మూడు రాజధానుల అంశాన్ని వైసిపి మేనిఫెస్టోలో పెట్టాలన్నారు. అమరావతి రాజధాని కోసం 33 వేల ఎకరాలు భూములిచ్చిన రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. కర్నూలులో న్యాయ రాజధాని అన్న సిఎం కర్నూలు కోసం కేంద్రానికి ఎన్ని లేఖలు రాశారో చెప్పాలని డిమాండ్ చేశారు. న్యాయ రాజధాని పేరుతో రాయలసీమ ప్రజలను మోసం చేశారని అన్నారు. అలాగే విశాఖ ఉక్కును కేంద్రం ప్రైవేటీకరణ యత్నాలు చేస్తుంటే కనీసం నోరు మెదపడం లేదని విమర్శించారు.

త్వరలో బజాజ్ నుంచి సిఎన్‌జి బైక్

న్యూఢిల్లీ : ప్రముఖ వాహనాల తయారీ సంస్థ బజాజ్ ఆటో వచ్చే త్రైమాసికం ముగింపు నాటికి సిఎన్‌జి బైక్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రపంచంలోనే తొలిసారిగా సిఎన్‌జితో నడిచే ద్విచక్ర వాహనాన్ని తీసుకురానున్నామని బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ వెల్లడించారు. 2025 నాటికి దీన్ని తీసుకొస్తారని తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. ముందుగానే తీసుకురావడం విశేషం. పెట్రోల్ బైక్‌తో పోలిస్తే కాస్త ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

11న సామ్‌సంగ్ గెలాక్సీ ఎ సిరీస్ విడుదల

న్యూఢిల్లీ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తన స్మార్ట్‌ఫోన్ విభాగం పోర్టుపోలియోను పెంచుతోంది. మార్చి 11న తన గెలాక్సీ కొత్త ఎ సిరీస్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. తాము ప్రవేశపెట్టనున్న ఈ కొత్త ఉత్పత్తులు వినియోగదారుల అనుభవాన్ని మరింత గొప్పగా మార్చనున్నాయని సామ్‌సంగ్ తెలిపింది.

నిడో హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) (నిడో),
రిజిస్టర్డు ఆఫీసు: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (డబ్ల్యు), ముంబయి-400070,
రీజినల్ ఆఫీసు చిరునామా: నెం.7-1-24/ఆర్‌టి/04వ అంతస్తు, రోక్షోనా టవర్స్-బ్లాక్-బి, గ్రీన్‌లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్- 500016.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, నిడో నుండి వారు పొందిన రుణ సదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో దిగువ రుణగ్రహీతలు డిఫాల్టిచెందారు మరియు సదరు రుణ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. వారికి వారి చివరి సారిగా తెలిసిన చిరునామాకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీచేయబడినది. దీనికి అదనంగా సదరు డిమాండ్ నోటీసును ఈ బహిరంగ ప్రకటన ద్వారా కూడా వారికి తెలియజేయబడుచున్నది.
రుణగ్రహీతల, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు వారి క్లెయించేయాల్సిన మొత్తాల వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి:

1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు& చిరునామా మరియు రుణ మొత్తాలు:
గుజ్జుల నరేష్ (రుణగ్రహీత) గుజ్జుల మరియమ్మ (సహ-రుణగ్రహీత), ఇ.నెం.4- 153, భుజబలపట్నం, కైకలూరు యు మండలం, కృష్ణా-521340. LAN.NO.: LELRSTH0000021920 లోన్ అగ్రిమెంట్ తేదీ: 10/01/2017
రుణ మొత్తం: రూ. 9,00,000/- (రూపాయలు తొమ్మిది లక్షలు మాత్రమే) ఎన్‌పిఏ తేదీ: 04-02-2024 డిమాండ్ నోటీసు తేదీ: 15-02-2024
బకాయి మొత్తం: రూ.9,50,739.28/- (రూపాయిలు తొమ్మిది లక్షల యాభై వేల ఏడు వందల ముప్పై తొమ్మిది & ఇరవై ఎనిమిది పైసా మాత్రమే) డిమాండ్ నోటీసు తేదీ.15-02-2024 నుండి తదుపరి వడ్డీతో
ఆస్తి యొక్క షెడ్యూలు: భుజబలపట్నం గ్రామపంచాయతీ, కైకలూరు(మం), కృష్ణా-521340లోని 96.8చ.గ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నెం.416గల మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం:గుజ్జుల యాకోబ్‌కి చెందిన సైటు, దక్షిణం: 7 లింక్‌లు ఉమ్మడి మార్గం యొక్క వెడల్పు మరియు గుజ్జుల పద్మ కుమారకు చెందిన సైటు, తూర్పు: గుజ్జుల లక్ష్మణరావుకు చెందిన స్థలం, పడమర: గుజ్జులవిజయ కుమార్ (రాంబాబు)కి చెందిన సైటు.

5 రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు& చిరునామా మరియు రుణ మొత్తాలు:
షేక్ ఖాజావలి (రుణగ్రహీత), షాహీ న్ (సహ-రుణగ్రహీత) షేక్ ఇబ్రహీం (సహ-రుణగ్రహీత) తండ్రి షేక్ ఇబ్రహీం, డోర్ నెం.8-19-18 మహమ్మద్ స్ట్రీట్, నిజాం గేట్ సెంటర్ వించి పేట, విజయవాడ-520001.
LAN.NO.: LVIJ0HL0000057350 రుణ ఒప్పందం తేదీ: 13/05/2018
రుణ మొత్తం: రూ.29,15,000/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షలు పదిహేను వేలు మాత్రమే)
ఎన్‌పిఏ తేదీ: 04-02-2024 డిమాండ్ నోటీసు తేదీ: 15-02-2024
బకాయి మొత్తం: రూ.30,13,687.43 /- (రూపాయలు ముప్పై లక్షలపదమూడు వేల ఆరు వందల ఎనభై ఏడు & నలభై మూడు పైసలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేదీ.15-02-2024 నుండి తదుపరి వడ్డీతో
ఆస్తి యొక్క షెడ్యూలు: ఫ్లాట్ నెం.503, నాల్గవ అంతస్తు, లోటస్ టవర్స్ అపార్ట్‌మెంట్, ఆర్ఎస్ నెం.298/2బి, 298/2, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా-521228లోని మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఉమ్మడి మెట్లు, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై.

ఈ నోటీసు యొక్క 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న బకాయి మొత్తాలను పూర్తిగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా పై రుణగ్రహీతలను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను స్వాధీనంచేసుకొనుటకు సార్ఫసీ యాక్ట్ క్రింద చర్యలను తీసుకొందురు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించండి: మా ముందస్తు అనుమతి లేకుండా మీరు అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను బదిలీచేయుట నుండి నిషేధింపబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి,
తేది: 07-03-2024 నిడో హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 18003008425 Email ID: loanfirst@homefirstindia.com
homefirst We'll take you home

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద 04.03.2024న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం సెక్షన్ 13(13)తో చదవగల సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు 04.03.2024న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది.

క్ర సం	ఖాతా చిరునామా మరియు పేరు, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)	అమలు చేయబడిన సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయి ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1.	గుగులోతు నాగమణి, లైనపర్తి రాంబాబు, గుగులోతు తిరుపతమ్మ	ఫ్లాట్ నం.1, రక్షక రెసిడెన్సీ, మూడవ అంతస్తు, ఆర్.ఎస్.నం.194/2ఎ, 194/2బి, ప్లాట్ నం.5, గొలుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్-521225	Rs. 1,277,231
2	నల్లపాటి రమేష్, తనూజ చింత	డో.నం.105, కొత్త డో.నం.32-9-40 వద్ద, పాత డో.నం.32-8-6, డో.నం.105, డో.నం.105/2, తెనాలి, తెనాలి టౌన్ ఏరియా, తెనాలి మండలం, తెనాలి ఎస్ఆర్ఓ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201	Rs. 3,543,291

ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతాను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపొతికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు అస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం: విజయవాడ/గుంటూరు సం/- అధీకృత అధికారి,
తేది: 07.03.2024 హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

సంపాదకీయం

అప్రమత్తతే రక్ష

వేసవిలో ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం వుందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత వాతావరణ శాఖతో పాటు, పలు అంతర్జాతీయ సంస్థలు, శాస్త్రవేత్తలు ఈ హెచ్చరికలు చేస్తున్నారు. ఎల్-నినో కారణంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాల్పుల ఉధృతి నెలల తరబడి కొనసాగే అవకాశం ఉందన్నది ఈ హెచ్చరికల సారాంశం. ఒకటి, రెండు నెలల క్రితమే ఈ దిశలో సంకేతాలు వెలువడ్డాయి. ఈ నెల ఒకటవ తేదీన భారత వాతావరణ శాఖ స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. పలు అంతర్జాతీయ సంస్థలు కూడా దీనినే నిర్ధారిస్తున్నాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు, దక్షిణ భారతదేశంలోని అనేక రాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనపడుతోంది. అక్కడక్కడ 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో ఏడాది కేడాది వేసవి ప్రభావం తీవ్రంగా మారుతోంది. ఈ మేరకు నివేదికలు, హెచ్చరికలు కొత్త కాదు. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నామమాత్రపు స్పందన కూడా కనిపించకపోవడం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. పైగా ఇది ఎన్నికల సంవత్సరం. సభలు, సమావేశాలు, ర్యాలీలు పెద్ద ఎత్తున జరుగుతుంటాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇదంతా సహజం! ఆ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. మరి ఆ ప్రజలకు రక్షణ ఎలా? ఎండలు ప్రచండమై, వడగాల్పులు ఉధృతమై, జనం పేలాల్లా వేగుతూ, పిట్టల్లా రాలే రోజులొస్తేకానీ ఆలోచించరా? ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయరా!

వాతావరణ శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణుల నుండి అందుతున్న వివిధ రకాల అంచనాలతో పాటు, ఈ వేసవికి సంబంధించి ఇప్పటికే మూడు కీలకమైన హెచ్చరికలు అందాయి. బంగాళాఖాతం, దక్షిణ భారతదేశం, అందులోనూ తెలుగు రాష్ట్రాలను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఈ హెచ్చరికల్లో కీలకమైన అంశం. మార్చి ఒకటవ తేదీన భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల్లో ఈ నెలలో ఉత్తర భారత దేశంతో పోలిస్తే, దక్షిణ భారత దేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, తీవ్రమైన వడగాల్పులు చోటుచేసుకుంటాయని పేర్కొంది. బంగాళాఖాతం మీదుగా రికార్డు స్థాయిలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అంతర్జాతీయంగా వాతావరణం, ప్రకృతి, పర్యావరణ అంశాలను నివేదించే 'సైంటిఫిక్ రిపోర్ట్స్' మ్యాగజైన్ ఫిబ్రవరి నెలలోనే హెచ్చరించింది. జూన్ నెల వరకు ఈ పరిస్థితి ఉంటుందని పేర్కొంది. చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ విడుదల చేసిన మరో నివేదికలో కరేబియన్ సముద్రం, దక్షిణ చైనా సముద్రం, అమెజాన్, అలస్కాలతో పాటు బంగాళాఖాతం, ఫిలిప్పైన్స్ ప్రాంతాల్లో జూన్ నెల వరకు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని హెచ్చరించారు. ఈ నివేదికలో అభిప్రాయాలు వ్యక్తం చేసిన 90 శాతం మంది శాస్త్రవేత్తలు ఈ ఏడాది ప్రపంచ సగటు ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో పాటు సముద్ర తీర ప్రాంతాలపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొనడం దేనికి సంకేతమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తాజాగా ప్రపంచ వాతావరణ సంస్థ కూడా ఇదే రకమైన హెచ్చరికలను జారీ చేసింది.

భూ తాపం కారణంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయిన సంవత్సరంగా 2016 ప్రపంచ చరిత్రలో నిలిచిపోగా, గడిచిన 2023వ సంవత్సరం ఆ రికార్డును బద్దలు కొట్టింది. తాజాగా 2024 ఆ రికార్డును కూడా బద్దలు కొడుతుందన్న ఆందోళనలు నిపుణుల్లో వ్యక్తమవుతున్నాయి. అంటే రానున్నది కేవలం ఎండాకాలం, మండేకాలం మాత్రమే కాదు! అంతకన్నా గడ్డు కాలం! అక్షరాలా నేల నిప్పుల కొలిమిగా మారుతుందన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఈ హెచ్చరికల సారాంశాన్ని ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి. అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరా వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేసే కూలీలపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే అభాగ్యులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కీలకమైన ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలి. కేరళలోని వామపక్ష ప్రభుత్వం ఇప్పటికే విస్తృత సమావేశాన్ని నిర్వహించి, ప్రజలతో పాటు వన్యప్రాణులు, పంటల పరిరక్షణకు నిర్దిష్ట చర్యలు చేపట్టింది. మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేరళను ఆదర్శంగా తీసుకుని తక్షణమే కదలాలి.

మహనీయుల మాట



ఏం జరుగుతున్నదో బిగ్గరగా చెప్పడమే ఎవరైనా ఎప్పుడైనా చేయగల అత్యంత విప్లవాత్మకమైన పని.

- రోజా లగ్జంబర్గ్,
మార్క్సిస్టు సిద్ధాంతకర్త.

సందేశ్‌ఖలి దురాగతాలు, తృణమూల్ అరాచక ముఠాలు

వ్యాఖ్య

పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖలి ఇటీవల ప్రముఖంగా మీడియాలో కనిపించింది. అయితే దానికి ఎవరికి తోచిన రంగు వారు ఇచ్చిన పరిస్థితి. పశ్చిమ 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖలి పేదలు ఎక్కువగా వుండే ప్రాంతం. అక్కడ ముస్లిం శ్రామికులు పెద్ద సంఖ్యలో జీవిస్తుంటారు. సందేశ్‌ఖలిలో షేక్ షాజహాన్ అనే తృణమూల్ నాయకుడు స్థానికంగా పెత్తనం చేస్తుంటాడు. నిజానికి అతను గతంలో తృణమూల్ మంత్రిగా పనిచేసిన జ్యోతిప్రియ మాలిక్ అనుచరుడే. తన ఇలాకా లోని రెండు మండలాలను షేక్‌కు అప్పగించారు. అతనేమో ఉత్తమ్ సర్దార్ హజ్రా అనే తన బంటుకు ఇందులో ఒక మండలాన్ని కట్టబెట్టాడు. షేక్ షాజహాన్ హయాంలో అక్కడి పేదలపై ప్రత్యేకించి మహిళలపై పీడన, అత్యాచారాలు నిరంతరం నడుస్తుంటాయి. అతన్ని పట్టుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడి చేసిన రోజున గూండాల బలగాలు అడ్డుకున్నాయి. ఆ సమయంలోనే మహిళలపైనా అత్యాచారాలు జరిగాయని వెల్లడైంది. ఈ వార్త దేశమంతటినీ కలవరపరిచింది. తప్పనిసరి పరిస్థితుల్లోనే మమత పోలీసులు వారిని అరెస్టు చేయగా షేక్ తప్పించుకుని పోయాడు. అతని మనుషులను పోలీసులు పట్టుకెళ్లాక ఈ దురాగతాలకు నిరసనగా మహిళలు ముందుకొచ్చారు. మిగిలిన నేపథ్యం వదిలిపెట్టి నిస్సహాయ హిందూ మహిళలపై షేక్ షాజహాన్ అనే ముస్లిం పెత్తందారు సాగించిన దురాగతాలుగా ఇవి చిత్రించబడ్డాయి. మిగిలిన దేశంలో వలెగాక బెంగాల్‌లో విభజనానంతరం పొట్ట పోసుకోవడానికి వచ్చిన పేద శ్రామికుల పరిస్థితి భిన్నంగా వుంటుంది. వారిని మతాన్ని బట్టి విభజించడం రివాజుగా మారింది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, బెంగాల్‌లో మమతా ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ ధోరణి బాగా ముదిరింది.

షాజహాన్ మేనమామల కుటుంబానికి చెందినవారు గ్రామ సిపిఎం శాఖలో పనిచేసేవారు. అయితే అతని పెత్తనం పెరిగింది 2011లో టిఎంసి వచ్చాక, 2013లో పంచాయతీలో గెలిచాక. కనుక అతని అరాచక సామ్రాజ్యానికీ సిపిఎం పాలనకూ సంబంధం చూపే కథనాలు దురుద్దేశపూరితమైనవే. వామపక్ష పాలనలో మత సామరస్యంతో నడిచిన బెంగాల్ మమత హయాంలో రకరకాల ముఠాల వర్గాల మధ్య ఘర్షణలు, దౌర్జన్యాలకు నిలయంగా మారింది. ఆ ప్రభావమే ఇక్కడా పనిచేసింది. సందేశ్‌ఖలిలో హిందువులు 70 నుంచి 77 శాతం వుంటారు. మిగిలిన వారిలో ఎస్‌సి, ఎస్‌టి తరగతులు ఎక్కువ. అయినా మమతా బెనర్జీ ముస్లింల పట్ల బుజ్జగింపు విధానాలు అనుసరించారనే మోత మోగింది. నిజానికి ఇది మమత పాలనా పోకడల ఫలితం తప్ప మరొకటి కాదు.

ఈ దారుణాలన్నీ బయటికి వచ్చిన తర్వాత షాజహాన్, హజ్రా, సర్దార్‌లతో తమకేమీ సంబంధం లేదని చెప్పుకునేందుకు టిఎంసి తంటాలు పడుతున్నది. 19 రోజుల పాటు అతను దొరకలేదంటే ప్రజలెవరూ నమ్మలేదు. ఆఖరుకు అతన్ని తమ పార్టీ నుంచి బహిష్కరించినట్టు ప్రకటించిన తర్వాతనే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు అక్కడి నుంచి మాయం చేసి వుంటారని ఇ.డి అనుమానిస్తున్నది. మరోవైపున బిజెపి ఇదేదో హిందూ మహిళలపై ముస్లింలు చేసిన దురాగతాలుగా చూపిస్తున్నది. తమకు షేక్ షాజహాన్‌తో సంబంధం లేదంటున్న ఆ పార్టీ ప్రభుత్వ పోలీసులు తనను ఇ.డి కి అప్పగించడానికి నిరాకరిస్తున్నారు. కేసు సుప్రీం కోర్టు ముందు వుందని సాకు చెబుతున్నారు.

అరాచక దోపిడీ రాజ్యం

వామపక్ష పాలనలో ఒక బాధ్యతాయుత పాలనా వ్యవస్థ వుండటంతో ఆ నీడలో సామాన్య ప్రజలు జీవనం సాగించేవారు. సిపిఎం ప్రజా సంఘాల అండ పుష్కలంగా వుండేది. పార్టీ శ్రేణుల్లో మధ్య తరగతి బుద్ధిజీవులు, విద్యాధికులు వారికి అవసరమైన సహాయం అందిస్తుండేవారు. ఆ విధంగా అరాచక శక్తులకు, ఆధిపత్యాలకు పగ్గాలు పడ్డాయి. కానీ వామపక్ష ప్రభుత్వం స్థానే మమతా రాజ్యం వచ్చాక ఇదంతా మారిపోయింది. దిగువ స్థాయి దౌర్జన్యకారులను అడ్డం పెట్టుకుని పెత్తందార్లు, ధనస్వాములు, అవినీతిపరుల హవా పెరిగిపోయింది. ఈ బాపతు మొత్తం టిఎంసిలో చేరిపోయారు. నిర్మాణాత్మకమైన సిపిఎం వంటి వ్యవస్థ లేకపోవడంతో మమతా బెనర్జీ తన హంగుదార్లయిన అధికారులు, పోలీసులు అవినీతి నేతలతో సమాంతర పాలనా చట్రం ఏర్పాటు చేసుకున్నారు. తమ పార్టీ నాయకులకన్నా వారికే పెద్ద పీట వేశారు. మరోవైపున కుల మత ప్రాంతీయ ముఠాదార్లను చేరదీశారు. తనకు విశ్వాసంగా వుండే పార్టీ నేతలు స్థానికంగా ఎన్ని అక్రమాలకు పాల్పడినా యథేచ్ఛగా సాగనిచ్చారు. ఈ ముఠాలు స్థానిక అధికారులు, పోలీసులపైనా పట్టు పెంచుకుని విచ్చలవిడిగా డబ్బు దండుకోవడం పరిపాటి అయింది. చాలా చోట్ల లాగే ఇక్కడా ఇసుక, మద్యం, మత్స్య పరిశ్రమ, పంటలు, కాంట్రాక్టులు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అన్నీ జుర్రుకుంటున్నారు. అంతకు ముందు వామపక్ష ప్రభుత్వ హయాంలో భూ సంస్కరణల వల్ల పెద్ద కమతాలు పోగొట్టుకున్న వారే ఇప్పుడు అధికార పీఠాలలో కుదురుకున్నారు. వాస్తవానికి వీరే తృణమూల్ పెరుగుదలకు మొదట సహకరించారు కూడా. పరిశ్రమలు క్షీణించిన తర్వాత అసంఘటిత రంగం, రోజువారీ పనులు ప్రధానమై శ్రామికులు ఈ శక్తుల మీదే ఆధారపడవలసి వచ్చింది. అధికారం, అధిక లాభాలు కలిసిన ఈ సరికొత్త ముఠాలే ఇప్పుడు బెంగాల్ గ్రామాలు, చిన్న పట్టణాలలో చక్రం తిప్పుతున్నాయి. మమతా బెనర్జీ ఆధిపత్యాన్ని అడ్డుపెట్టుకుని ఈ ముఠాలు సంపదలూ వనరులు కొల్లగొడుతూ ఎదురు తిరిగి వారిని వేటాడుతుంటాయి. స్థానిక ఎన్నికలలో పోటీ పడే ప్రతిపక్ష అభ్యర్థులను ఉపసంహరించుకునేలా చేస్తుంటాయి.

మహిళల ప్రతిఘటన, సర్కారు రక్షణ

ఈ విధంగా విభిన్న శక్తులకు లీజుకిచ్చిన ప్రాంతీయ గొలుసులో పెత్తనాలు చేయడం, లాభాలు పోగేసుకోవడంపైనే టిఎంసి బలం ఆధారపడి వుంటుంది. ఈ వ్యవస్థ మొత్తం ప్రత్యక్ష లాభార్జన ప్రాతిపదికనే నడుస్తుంటుంది. దీదీ ప్రజల కోసమే పనిచేసే త్యాగమూర్తి అన్న భావనాత్మక ప్రచారంతో పనిచేస్తుంది. ప్రొఫెసర్ ద్వైపాయన్ భట్టాచార్య దీన్నే ఫ్రాంచైజీ రాజకీయంగా అభివర్ణించారు. సందేశ్‌ఖలి ఇందుకు సరైన ఉదాహరణ అని ఆయనంటారు. ఇ.డి అధికారులు షాజహాన్ నివాసానికి వెళ్లడంతో అది మొదలైంది, స్థానిక దుండగులు వారిపై దాడి చేశారు. పాత్రికేయులను కూడా వదలిపెట్టకుండా చితక్కొట్టారు. మొదట్లో చెప్పిన మాజీ మంత్రి జ్యోతిప్రియ మాలిక్ హయాంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సందర్భంగా అతని పేరు బయటికి వచ్చింది. ప్రజల కోసం ఉద్దేశించిన ఆహారధాన్యాలు భారీ ఎత్తున మార్కెట్‌కు తరలించినట్టు తేలింది. నిజానికి షేక్ షాజహాన్ అతని తరపునే పనిచేసే స్థానిక దాదా వంటి వాడు మాత్రమే. మాలిక్ అరెస్టు తర్వాత అతను తప్పించుకుని పోయాడన్నారు. నిజానికి అతను పోలీసుల పహారాతోనే వెళ్లినట్టు కూడా స్థానికులు చెబుతున్నారు. ఏమైనా అతను లేకపోవడంతో తాత్కాలికంగా ముఠా బలం సన్నగిల్లింది. మీడియా తనదైన శైలిలో బిజెపి తరహా వాదనలతో ప్రచారం ఇచ్చింది. మరోవైపున సిపిఎం నాయకత్వంలోనూ నిరసనలు మొదలైనాయి. ప్రజలు కూడా బయటికి వచ్చి ఆ ముఠా దుశ్చర్యలను చెప్పడానికి నోరు విప్పారు. చీపుళ్లు, రోకళ్లతో వీధుల్లోకి వచ్చారు. పోలీసుల సమక్షంలోనే గూండాలు తమపై గాజుసీసాలు విసరడంతో వారి ఆగ్రహం మిన్నంటింది. ఆ కోపానికి దుండగులు జీపుల్లో పరారైపోవలసి వచ్చింది.

టిఎంసి నేతలైన హజ్రా సర్దార్ వంటివారు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే తమ భూములను ఆక్రమించుకుని చేపల చెరువులుగా మార్చారని వెల్లడించారు. వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిమితికి మించిన ప్రైవేటు భూములను భూమి లేని పేదలకు పంచి పెట్టడం గ్రామీణ దృశ్యాన్ని మార్చింది. ఇప్పుడు తృణమూల్ ఆ భూ పంపిణీ ప్రక్రియను తలకిందులు చేసింది. ఇక మరోవైపున టిఎంసి చోటా మోటా నాయకులు మహిళలను రాత్రివేళ తమ కార్యాలయాలకు పిలిపించి లైంగికంగా వేధించేవారని మహిళలు రోదనలతో నివేదించారు. ఏ విధమైన నైతిక, సైద్ధాంతిక నిబద్ధత లేని ఒక రాజకీయ పార్టీ కార్యకర్తల విశృంఖల పురుషాహంకార నేరాలివి.

ఈ దారుణాలన్నీ బయటికి వచ్చిన తర్వాత షాజహాన్, హజ్రా, సర్దార్‌లతో తమకేమీ సంబంధం లేదని చెప్పుకునేందుకు టిఎంసి తంటాలు పడుతున్నది. 19 రోజుల పాటు అతను దొరకలేదంటే ప్రజలెవరూ నమ్మలేదు. ఆఖరుకు అతన్ని తమ పార్టీ నుంచి బహిష్కరించినట్టు ప్రకటించిన తర్వాతనే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు అక్కడి నుంచి మాయం చేసి వుంటారని ఇ.డి అనుమానిస్తున్నది. మరోవైపున బిజెపి ఇదేదో హిందూ మహిళలపై ముస్లింలు చేసిన దురాగతాలుగా చూపిస్తున్నది. కేంద్రంలో అధికారం, బెంగాల్‌లో ప్రతిపక్షంగా ఎక్కువ స్థానాలు గల బిజెపి ప్రచారానికి సహజంగానే మీడియాలో అత్యధిక స్థానం లభిస్తుంది. పంచాయతీ ఎన్నికలను ప్రహసనంగా మార్చిన రోజున కూడా బిజెపి ఏదో నిరసనలంటూ హడావుడి చేస్తూనే టిఎంసి అరాచకాలను యథేచ్ఛగా సాగిపోనిచ్చింది. తమకు షేక్ షాజహాన్‌తో సంబంధం లేదంటున్న ఆ పార్టీ ప్రభుత్వ పోలీసులు తనను ఇ.డి కి అప్పగించడానికి నిరాకరిస్తున్నారు. కేసు సుప్రీం కోర్టు ముందు వుందని సాకు చెబుతున్నారు. మరో వంక బెంగాల్ హైకోర్టు సందేశ్‌ఖలి అల్లర్ల దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని ఆదేశించింది.

సిపిఎం, ఐద్వా పోరాటం

ఇన్ని రకాల అవకాశవాదాలు, అరాచకాల మధ్య సిపిఎం, ఐద్వా నాయకులు ఆ పేదలకు, మహిళలకు న్యాయం కోసం గట్టిగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో మాజీ ఎంఎల్ఎ, రాష్ట్ర కమిటీ సభ్యుడు నిరపద సర్దార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో ఒకరైన శివప్రసాద్ హజ్రా ఫిర్యాదుపై ఈ అరెస్టు జరగడం విచిత్రం. అది కూడా 9న అరెస్టు జరిగితే 10న ఫిర్యాదు అందడం మరింత విశేషం. ఈ వైపరీత్యాన్ని బెయిలు పిటిషన్ విచారించిన హైకోర్టు న్యాయమూర్తి దేవాంశువాసక్ నిశితంగా విమర్శించారు. ఆయనను ఫిబ్రవరి ఏడున విడుదల చేయాలని ఆదేశిస్తూ ఇప్పటికీ చేయకపోతే కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని హెచ్చరించారు. విడుదలైన వెంటనే ఆయన మీడియాతో మాట్లాడుతూ టిఎంసి పాలనలో సాగుతున్న అఘాయిత్యాలను తీవ్రంగా ఎండగట్టారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ బాధిత మహిళలను పరామర్శించేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకుని తీవ్ర నిరసన తర్వాతనే అనుమతించారు. స్థానిక పరిస్థితులను పరిశీలించిన బృందా మీడియాతో మాట్లాడుతూ పోలీసులు యూనిఫారం వేసుకున్నా టిఎంసి కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే దుండగులను రక్షిస్తూ తమ బాధ్యత సమర్థంగా నిర్వహిస్తున్నారని అపహాస్యం చేశారు. బాధిత మహిళల గృహాలను సందర్శించిన తర్వాత ఆమె మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో యోగి పాలనలో హత్రాస్ అత్యాచారం ఎలా జరిగిందో ఇక్కడా పరిస్థితి అలాగే వుందని ఆగ్రహించారు. ఆయనలాగే మమత కూడా నిజాలు దాచిపెట్టడానికి పాకులాడుతున్నారన్నారు. మహిళా యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు బాధితులను సమీకరించి ఈ అత్యాచారాలపై ధైర్యంగా పోరాటం కొనసాగిస్తున్నారు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

★

'పీపుల్స్ విజన్' కావాలి

విశ్లేషణ

డా॥ బి.గంగారావు

ఎన్నికల ముంగిట 'విజన్ విశాఖ' పేర రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 28 పేజీల డాక్యుమెంట్‌ను విశాఖలో ఆవిష్కరించారు. ఈ విజన్ ద్వారా రాబోయే పదేళ్ళలో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలకు ధీటుగా విశాఖ ఎదుగుతుందని, రాష్ట్రానికే విశాఖ గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని ప్రకటించారు. రాష్ట్రం ఆర్థికంగా సమగ్రాభివృద్ధి జరగాలంటే విశాఖ పరిపాలనా రాజధాని కావాల్సిన అవసరం ఎంతో ఉందని, ఈ ఎన్నికల్లో గెలిచి విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని ప్రకటించారు.

విజన్ డాక్యుమెంట్లు రాష్ట్రానికి, విశాఖకు కొత్తేమీ కాదు. గతంలో చంద్రబాబు నాయుడు విజన్ 2020, సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌ల పేర విజన్ డాక్యుమెంట్లు విడుదల చేశారు. ఇవి ప్రపంచబ్యాంకు అభివృద్ధి నమూనా డాక్యుమెంట్లు. పెట్టుబడిదారుల పరిశ్రమలు, పెట్టుబడులు వ్యాపార, వాణిజ్యాలు అభివృద్ధి కోసం చేపట్టినవి. ఇవేవీ గడిచిన రెండు దశాబ్దాల్లో రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చలేకపోయాయి.

విజన్ విశాఖ పత్రంలో అభివృద్ధిని పరిశీలిస్తే ఎంత గొప్పగా విశాఖ అభివృద్ధి అవుతుందో తెలుసుకోవచ్చు. ఎవరికి ఉపయోగపడే అభివృద్ధో కూడా సులభంగా అర్థంచేసుకోవచ్చు. మొత్తం ఐదేళ్ళ ప్రణాళిక. ముందుగా విశాఖ నగర అభివృద్ధి సూచిక గురించి కొన్ని విచిత్రమైన విషయాలు పేర్కొన్నారు. జనాభా 23 లక్షలని, 689 చ॥ కిలో మీటర్ల వైశాల్యంతో 44 బిలియన్ డాలర్ల విలువ గల స్థూల ఉత్పత్తి జరుగుతుందని చెప్పారు. అలాగే 2023 స్వచ్ఛ సర్వేక్షణలో 4వ ర్యాంకు, 2020 స్మార్ట్ సిటీ ఎక్స్‌పోలో 3వ ర్యాంకు, 2024 పేజల్ సర్వేక్షణ్‌లో మొదటి ర్యాంకు, అచ్యుతాపురంలో అరుదైన భూ ఖనిజాలు ఉన్నాయని, దేశంలోనే మొదటి నేవల్ బేస్‌ను విశాఖలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. విశాఖపట్నం గురించి విజన్ విశాఖ పత్రం అవగాహన ఎలా ఉందో దీనిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు.

వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడి గల ప్రాజెక్టులు వస్తాయని పత్రంలో తెలిపారు. దీనిలో జాతీయ రహదారి, విమాన, సముద్ర తీర ప్రాంత కనెక్టివిటీ అభివృద్ధికి 61 శాతం పెట్టుబడులు కల్పించబడతాయి. బీచ్ కారిడార్‌కు రూ. 6287 కోట్లు, విశాఖ మెట్రో రైలు రూ.14309 కోట్లు, భోగాపురం ఎయిర్‌పోర్టుకు రూ.4724 కోట్లు పెట్టుబడులు రానున్నాయని పేర్కొన్నారు. ఇందులో భోగాపురం ఎయిర్‌పోర్టు గత పదేళ్ళ బిజెపి, టిడిపి, వైసిపి పాలకుల లాబీ అనంతరం జిఎంఆర్ సంస్థకి ఇచ్చిన విషయం తెలిసిందే. గతంలో తెలుగుదేశం నాయకులు, ఇప్పుడు వైసిపి నాయకులు ఎయిర్‌పోర్టు పేరుతో వేలకోట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం నడిపారు. రైతుల భూములను గుంజుకున్నారు.

విశాఖ మెట్రో రైలు విభజన చట్టం హామీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్మించి ఉండాలి. కాని దీనిని అమలు చేయకుండా బిజెపి ఎగనామం పెట్టింది. వైసిపి, తెలుగుదేశం పార్టీలు నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పోరాడి ప్రాజెక్టును సాధించుకోవాల్సింది పోయి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం గాలికొదిలేశారు. ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ-ప్రైవేట్- భాగస్వామ్యంలో నిర్మిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు. విశాఖ బీచ్ కారిడార్ ఎన్నో ఏళ్ళుగా ఎన్నికల మాటలుగానే మిగిలిపోయింది. దీనివల్ల భోగాపురం ఎయిర్ పోర్టుకి విశాఖ నుండి గంటసేపులో చేరుకోవచ్చని ప్రకటనలు గుప్పిస్తున్నారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20శాతం చొప్పున, మిగిలింది అప్పు ద్వారా సమకూర్చుకొని టోల్ గేట్ ద్వారా కారిడార్‌ను లాభసాటిగా మార్చొచ్చని ప్రతిపాదిస్తున్నారు.

ఫార్మా, పెట్రో, కెమికెల్ (30 పరిశ్రమలు), మధ్యతరహా పరిశ్రమల నుండి రూ.33 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని హైలెట్ చేశారు. ప్రధాని ఇటీవల ప్రకటించిన ఎన్‌టిపిసి హైడ్రోజన్ పార్క్‌తో రూ.20,225 కోట్లు వస్తాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను మినహాయిస్తే ప్రైవేట్ పెట్టుబడుల బండారం తెలిసిందే. గత దశాబ్దంలో నాలుగు అంతర్జాతీయ పెట్టుబడుల సమ్మిట్‌లు విశాఖ లోనే నిర్వహించారు. ప్రపంచ, దేశ కార్పొరేట్ దిగ్గజాలను తీసుకొచ్చారు. ఏం జరిగింది? ఎన్ని లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి? చంద్రబాబు పరిపాలనా కాలంలోనే దాదాపు రూ.30 లక్షల కోట్ల విలువగల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. గతేడాది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులతో 340 ఒప్పందాలు చేసింది. ఇవన్నీ ఏమయ్యాయి? ఎందుకు కార్యరూపం దాల్చలేదు? ఇప్పుడు విజన్ పత్రం కూడా ఈ మూలకే చేరుతుంది.

విశాఖలో చేపట్టబోయే మౌలిక సదుపాయాల గురించి కూడా విజన్‌లో పేర్కొన్నారు. ముఖ్యంగా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) చాలా ఏళ్ళ నుండి నిధులు లేక సతమతమౌతున్న సమస్యల గురించి చెప్పారు. వాటిల్లో ముఖ్యమైనవి విలీన ప్రాంతాలైన భీమిలి, మధురవాడ, పెందుర్తి, గాజువాక, అనకాపల్లి ప్రాంతాల్లో మంచినీటి సరఫరా, భూ గర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, రోడ్లు, కాలువల నిర్మాణానికి జివిఎంసి రూ. 4500 కోట్లు ఖర్చు చేస్తుందని చూపారు. ఇప్పటికే జివిఎంసి రూ.400 కోట్లు అప్పులు పాలైయ్యింది. నిధులు లేక భూగర్భ డ్రైనేజి పనులు గత రెండేళ్ళ నుండి అర్ధంతరంగా నిలిపివేసింది. అప్పుల కోసం ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, భూములు తాకట్టు పెట్టింది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం గత 5 ఏళ్ళల్లో ఒక రూపాయి కూడా జివిఎంసికి నిధులు ఇవ్వలేదు. పైపెచ్చు రాష్ట్రం ప్రభుత్వం ఆదేశించిన వందల కోట్ల పనులకు నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయించింది. పైపెచ్చు సిఎఫ్ఎంఎస్ పేర జివిఎంసి నిధులను తన ఖజానాకు తరలించుకుపోతూ తన అవసరాలు తీర్చుకుంటున్నది. జివిఎంసి అభివృద్ధిని దెబ్బ తీస్తున్నది. ఇప్పుడు మౌలిక సదుపాయాల కోసం జివిఎంసి ఆస్తులు తాకట్టు పెట్టటం, పౌర సదుపాయలు ప్రైవేట్ సంస్థల పరం చేసే చర్యలకు ఈ విజన్ ద్వారా ఒడిగడతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

బీచ్ పొడవునా స్టార్ హోటళ్లు, రిసార్టులు, కాటేజ్‌లు, ఫుడ్‌కోర్టులు, పార్కులు, కన్వెన్షన్ సెంటర్లు, ఇండోర్ స్టేడియమ్‌లు... ఇలా సుమారు రూ.3500 కోట్ల పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే జివిఎంసి, విఎంఆర్‌డి ఆధీనంలో ఉన్న పార్కులు, స్టేడియంలు, క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియంలు, ఖాళీ భూములన్నీ ఆధునీకరణ, భూముల అభివృద్ధి పేర పిపిపి కింద ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసే వ్యూహం విజన్‌లో ఉంది. దీంతో ఇవన్నీ పూర్తిగా వ్యాపార, వాణిజ్య కేంద్రాలుగా మారిపోతాయి. ఇప్పటికే రూ.2 వేల కోట్ల విలువల గల విశాఖ పోర్టు క్వార్టర్స్ స్థలాలు, స్టేడియంను ఇనార్బిటిక్ సంస్థ షాపింగ్ మాల్స్‌కు పిపిపి పేర బదిలీ చేశారు. ఇటీవల జివిఎంసి 250 ఎకరాల భూములను వైసిపి బడా నాయకుడి వ్యాపార వాణిజ్యాల కోసం సమర్పించడానికి తీర్మానం చేశారు. 50 ఎకరాల్లో ఉన్నా ముడిసరిలోవ పార్కుని సైతం కట్టబెట్టబోతున్నారు. ఇక 40 కిలో మీటర్ల పొడవు బీచ్ తీరప్రాంతం మొత్తం బడా కార్పొరేట్లు, రాష్ట్రంలోని రాజకీయ పెట్టుబడిదారుల హస్తగతం అయ్యేలా విజన్ రూపొందించారు. ఇప్పటికే ఒబెరాయ్ వంటి అనేక సంస్థలకు హోటళ్లు, రిసార్టుల కోసం వందల ఎకరాలు కేటాయించారు. కొండలు కొండలనే వీరికి సమర్పించారు. ఆఖరికి ముఖ్యమంత్రి విజన్ విశాఖ పత్రం విడుదల చేసిన బ్లూ రాడిసన్ హోటల్ 11 ఎకరాల భూమి ప్రభుత్వానిది. 50 ఏళ్ళ లీజు పేర మొదట తెలుగుదేశం నాయకులు ఇప్పుడు వైసిపి ప్రధాన నాయకుడి ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఇలాంటివి ఎన్నో ఇప్పటికే పాలక పార్టీలు దోచుకున్నాయి.

విశాఖ అభివృద్ధికి ప్రభుత్వ రంగ సంస్థలే పునాది. సామాజిక మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడులే కీలకం. పారిశ్రామిక, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, సేవా, గృహ...ఇలా అన్ని రంగాల్లో ఈ దృక్పథం విశాఖలో కనిపిస్తుంది. ఇవన్నీ నేడు కేంద్ర బిజెపి ప్రైవేటీకరణ దాడిని, తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నాయి. ఈ వాస్తవికతను కుట్రపూరితంగా ముఖ్యమంత్రి విస్మరించారు. ఎప్పటిలాగే ప్రైవేట్ పెట్టుబడుల జపం చేశారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధాని చుట్టూ తిప్పారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధాని అయితే, ముఖ్యమంత్రి విశాఖ నుండి పరిపాలన చేస్తే విశాఖ రూపురేఖలన్నీ మారిపోతాయని పదేపదే వక్కాణించారు.

ఏడాదికి రూ.25 వేల కోట్ల టర్నోవర్ కలిగిన విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం నోరు మెదపలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగితేనే విశాఖ అన్ని రకాలుగా అభివృద్ధి అవుతుందనే నగ్నసత్యాన్ని ఉద్దేశ్య పూర్వకంగానే దాచిపెట్టారు. అందుకే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకం నుండి కాపాడుకుంటామని ప్రకటన చేయలేదు. ఫలితంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మేయాలనే బిజెపి కుట్రలకు బహిరంగంగా మద్దతు ఇచ్చినట్లయింది.

విశాఖలో అతి పెద్ద సమస్య మురికివాడలు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 793 ఉన్నాయి. వీటిలో 6.62 లక్షల మంది జీవనం సాగిస్తున్నారు. వీరంతా విశాఖ ఉత్పత్తిలో, సేవలలో చాలా కీలక పాత్ర పోషిస్తున్నారు. మంచినీరు, రోడ్లు, కాలువలు, పారిశుధ్యం వంటి కనీస మౌలిక సదుపాయాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. గృహ హక్కులు ఇప్పటికే అత్యధిక మందికి కల్పించలేదు. ఇక విద్య, వైద్యం, పార్కులు, గ్రంథాలయాలు, క్రీడాస్థలాలు, ఉమ్మడి సంక్షేమ భవనాలు, చిన్న పిల్లల క్రెచ్‌లు వంటివి మచ్చుకు కూడా కనిపించవు. ఈ మురికి కూపాల్లో అత్యంత పేదరికంతో జీవనం సాగిస్తున్నారు. వీరి అభివృద్ధికి, హక్కుల కల్పనకు ఈ విజన్ పత్రంలో స్థానమేలేదు.

జగన్ విజన్‌లో శ్రామిక జనావళే లేరు. అన్నీ ప్రైవేట్ పెట్టుబడులే. ఇవి పెరిగితే నగర స్థూల ఉత్పత్తి పెరిగి విశాఖ నగరం హైదరాబాదు, బెంగుళూరు, చెన్నైలకు ధీటుగా ఎదుగుతుందని అన్నారు. కాని ఉత్పత్తికి కారకులైన కార్మికుల జీవన స్థితిగతులు, వేతనాలు, ఉద్యోగ, సామాజిక భద్రత, విద్య, వైద్యం వంటి వాటిపై ఒక్క పథకం కూడా లేదు. నేటి విజన్ విశాఖ నమూనా విశాఖ కార్మిక వర్గానికి ఇంకా పెను ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నది. అనేక సదుపాయాలు కోల్పోయి అదనపు భారాలు మోయాల్సి వస్తుంది. ఏ హక్కులు లేకుండా యజమానులకు వెట్టిచాకిరి చేయాల్సి వస్తుంది. తీవ్ర శ్రమ దోపిడికి గురికావాల్సి వస్తుంది.

జగన్ విజన్‌లో శ్రామిక జనావళే లేరు. అన్నీ ప్రైవేట్ పెట్టుబడులే. ఇవి పెరిగితే నగర స్థూల ఉత్పత్తి పెరిగి విశాఖ నగరం హైదరాబాదు, బెంగుళూరు, చెన్నైలకు ధీటుగా ఎదుగుతుందని అన్నారు. కాని ఉత్పత్తికి కారకులైన కార్మికుల జీవన స్థితిగతులు, వేతనాలు, ఉద్యోగ, సామాజిక భద్రత, విద్య, వైద్యం వంటి వాటిపై ఒక్క పథకం కూడా లేదు. నేటి విజన్ విశాఖ నమూనా విశాఖ కార్మిక వర్గానికి ఇంకా పెను ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నది. అనేక సదుపాయాలు కోల్పోయి అదనపు భారాలు మోయాల్సి వస్తుంది. ఏ హక్కులు లేకుండా యజమానులకు వెట్టిచాకిరి చేయాల్సి వస్తుంది. తీవ్ర శ్రమ దోపిడికి గురికావాల్సి వస్తుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే 'విజన్ విశాఖ' దోపిడీని ఇంకా తీవ్రతరం చేస్తుంది. ప్రజల ఉమ్మడి ఆస్తులు, సహజ వనరులు, భూములు, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల సదుపాయాలను కొల్లగొడుతుంది. సముద్రం తీరం మొత్తం కార్పొరేట్ గుప్పెట్లోకి వెళ్తుంది. సంపద మరింత కేంద్రీకృతమవుతుంది. అసమానతలు ఇంకా పెరుగుతాయి. అందుకే ఈ కార్పొరేట్ అనుకూల విజన్‌ను తిప్పికొట్టాలి. విశాఖను కాపాడుకోవాలి.

/ వ్యాసకర్త సెల్ : 9490098792 /

'పాట్' అమలులో రాష్ట్రమే ఉత్తమం

- ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెర్ఫార్మెన్స్, అచీవ్, ట్రేడ్ (పిఎటి) పథకానికి పటిష్టమైన ఫ్రేమ్‌వర్క్ రూపొందించిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉత్తమం అని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసేందుకు పారిశ్రామికవేత్తలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఎపి విద్యుత్ పరిరక్షణ సమితి (ఎపిఎస్ఇసిఎం) ఆధ్వర్యాన 'పాట్' పథకంపై ప్రాంతీయ వర్క్‌షాప్ బుధవారం విజయవాడలో జరిగింది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలకు చెందిన అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయానంద్ మాట్లాడుతూ.. పాట్ పథకం అమలు చేయడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గడంతోపాటు విద్యుదుత్పత్తి ఖర్చు కూడా తగ్గుతుందని, ఫలితంగా పరిశ్రమలు లాభాల్లో ఉంటాయని అన్నారు. మొదటి దశలో 31 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గడమే కాకుండా 8.67 మిలియన్ టన్నుల యూనిట్ల విద్యుత్ (ఎంటియు) ఆదా అయిందని, రెండో దశలో 14.08 ఎంటియు విద్యుత్, మూడో దశలో 1.16 ఎంటియు విద్యుత్ ఆదా అయిందని వివరించారు. రాష్ట్రంలోని పరిశ్రమలకు నాణ్యమైన, సరసమైన విద్యుత్‌ను అందించడంతోపాటు పారిశ్రామిక విద్యుత్ పొదుపును మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. పాట్ అమలు చేయడంలో ఎపిఎస్ఇసిఎంకు మద్దతు ఇచ్చినందుకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ), కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎపిఎస్ఇసిఎం సిఇఒ బిఎవిపి కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సోలార్ పవర్ కార్పొరేషన్ ఎమ్‌డి ఎం కమలాకర్ బాబు, బిఇఇ సీనియర్ సెక్టార్ నిపుణులు నవీన్ కుమార్, నెడ్‌క్యాప్ ఎమ్‌డి నందకిషోర్ రెడ్డి, ఎపిసిపిడిసిఎల్ ఎమ్‌డి కె సంతోషరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పాట్‌పై రూపొందించిన బుక్‌లెట్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

బిసి రిజర్వేషన్లు ఎందుకు తగ్గాయి?

- టిడిపి డిక్లరేషన్‌తో చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిసిల రిజర్వేషన్ అంశం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా టిడిపి ప్రకటించిన బిసి డిక్లరేషన్‌తోఈ చర్చ ప్రారంభమైంది.2019 స్థానిక సంస్థల ఎన్నికల ముందు బిసిలకు 34 శాతం రిజర్వేషన్లతో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు మొత్తం 59.85 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని వైసిపి ప్రభుత్వం జిఒ నెంబరు 176ను జారీ చేసింది. దీనిపై అప్పట్లో టిడిపి అనుబంధ పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు బిర్రు ప్రతాపరెడ్డి, బిసి నాయకులు బిసి రామాంజనేయులు కోర్టులో కేసులు వేశారు. ప్రతాపరెడ్డి సుప్రీం కోర్టులో స్పెషల్ లీవు పిటీషన్ 1314 దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటాయని, మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ఎన్నికలు జరపాలని కోరారు. అసెంబ్లీలో జరిగిన చర్చల్లో బిసి రామాంజనేయులు, బిర్రు ప్రతాపరెడ్డి తెలుగుదేశం నాయకులని ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీ సాక్షిగా చెబితే వారిద్దరూ వైసిపి నాయకులేనని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పత్రికాముఖంగా ప్రకటించారు. దీనిపై అప్పట్లో పెద్దఎత్తున చర్చ కూడా నడిచింది. బిసిలకు రిజర్వేషన్లు పెంచామని చెప్పి అమలు చేయకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో వైసిపి నాయకులే వెనకుండి కేసులు వేయించారని టిడిపి నాయకులు తెలిపారు. అదే సమయంలో టిడిపి నాయకులే రిజర్వేషన్లను సహించలేక కోర్టులో పిటీషన్లు వేయించారనీ వైసిపి నాయకులు వాదించారు. ఈ పిటిషన్లపై చారణ జరిపిన సుప్రీం కోర్టు 176 జిఒ అమలుపై స్టే ఇచ్చి హైకోర్టులో తేల్చుకోవాలని సూచించింది. పిటిషన్‌ను విచారించిన హైకోర్టు 176 జిఒ ప్రకారం ఇచ్చిన రిజర్వేషన్లు చెల్లవని, 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించింది. దీంతో బిసిలకు కేటాయించిన రిజర్వేషన్లను తగ్గించారు. రిజర్వేషన్లు పెంచిన సమయంలోనే అది అమలు సాధ్యం కాదని, మండల్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని టిడిపి నాయకులు వాదించారు. కేవలం బిసిలను మోసం చేసేందుకే ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు ఆ పార్టీనే బిసి డిక్లరేషన్లో రిజర్వేషన్లను పెంచుతామని పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది

CIN: U65923K12010PIC039179

రిజిష్టర్డు ఆఫీస్: IV/470A (OLD)W/ 638A (NEW), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567

కార్పొరేట్ ఆఫీస్: మణప్పురం హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093, మహారాష్ట్ర. ఫోన్ నెంబర్. 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీత/లకు నోటీసు ఇవ్వడమేమనగా కంపెనీ నుండి వారిపొందిన రుణ వసతులకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ అయినారు మరియు వారి రుణాలు నాన్-పర్ఫామింగ్ అసెట్స్(ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారు కంపెనీకి అందించిన వారి చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్షన్ 13(2) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీచేయబడినది, సదరు రుణగ్రహీలకు సమాచారం నిమిత్తం దీనికి అదనంగా, ఈ బహిరంగ ప్రకటన రూపంలో సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతున్నది.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ	ఎన్‌పిఏ తేది	నోటీసు పంపిన తేదీ & బాకీపడిన మొత్తం
1	గుండాల శేఖర్ గుండాల భాగ్యలక్ష్మి గుండాల చినవెంకయ్య /NHL00310000544/ విజయవాడ	డోర్ నెం.8-294/1, 8-294, డి.నెం.721/2, అసిస్ట్ నెం.386, 387, పంచాయతీ ఆఫీస్ దగ్గర, పెనుమాక, యర్రబాలెం రోడ్, నవులూరు, మంగళగిరి, కృష్ణా-522503, ఆం.ప్ర, మెయిన్ రోడ్, గుంటూరు, పి.ఓ.యర్రబాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్:522503	19-02-2024	22-02-2024 & Rs. 14,69,310/-

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పైపేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

సం/-
తేది: 7 మార్చ్, 2024 — అధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్న సలై, సాయిదాపేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.

సవరణ

ఈ వార్తా పత్రికలో 06.03.2024న ప్రచురించబడిన స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు) అనుబంధం-4 (రూల్ 8(1) కు ఇది సూచన.

రుణగ్రహీత పేర్లు : 1. శ్రీ.శ్రీహరిరావు చునుమోలు, తండ్రి. వెంకటరావు చునుమోలు, రుణగ్రహీత 2. శ్రీమతి. వెంకట.లక్ష్మి చునుమోలు, భర్త. శ్రీహరి రావు చునుమోలు, లోన్ నం.: AP/VWD/VJDA/A000000140 & AP/VWD/VJDA/ A000000584 ప్రకటనలో మేము భౌతిక స్వాధీనం తేది 02.02.2024ని పేర్కొన్నాము. దానిని భౌతిక స్వాధీనం తేది : 02.03.2024గా చదువవలెను. పేర్కొన్న నోటీసులో ప్రచురించబడిన అన్నీ నిబంధనలు మరియు షరతులు అలాగే ఉంటాయి.

సం/- అధీకృత అధికారి

చంద్రబాబును కలిసిన టిడిపి సీనియర్ నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ఆ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం కలిశారు. టిడిపి-జనసేన ప్రకటించిన తొలి జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కలిశారు. మాజీ మంత్రులు కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బండారు సత్యనారాయణ మూర్తి, గౌతు శిరీష చంద్రబాబును కలిసి రెండో జాబితాలో తమ పేర్లు ప్రకటించాలని కోరినట్లు సమాచారం. ఎచ్చెర్ల నుంచి కళా, సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి, పలాస నుంచి శిరీష, పెందుర్తి నుంచి బండారు సీట్లు ఆశిస్తున్నారు. అలాగే నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా చంద్రబాబును కలిశారు. ఆలూరు నియోజకవర్గ వైసిపి నేతలు టిడిపిలో చేరారు. మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యాన వచ్చిన వారికి చంద్రబాబు టిడిపి కండువా కప్పారు. చంద్రబాబు తనకు ఏ బాధ్యత అప్పగించినా చేస్తానని జయరాం అనంతరం విలేకరులతో చెప్పారు.

హిల్టన్ మెటల్‌కు రూ.42 కోట్ల ఆదాయం

ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 44 శాతం వృద్ధితో రూ.42 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసినట్లు హిల్టన్ మెటల్ ఫోర్జింగ్ తెలిపింది. సంస్థ నికర లాభాలు 68 శాతం పెరిగి రూ.2.1 కోట్లుగా చోటు చేసుకున్నట్లు పేర్కొంది. 2023-24 తొలి తొమ్మిది మాసాల్లో సంస్థ నికర లాభాలు 82 శాతం పెరిగి రూ.6.14 కోట్లుగా, ఆదాయం 41 శాతం వృద్ధితో రూ.105 కోట్లుగా నమోదయ్యిందని తెలిపింది.

ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक Indian Bank — इलाहाबाद ALLAHABAD

మూలలంక భాస్కరరావుపేట, కాళింది మండలం, కృష్ణాజిల్లా-521344

"అనుబంధం-4-ఎ" (రూల్ 8(6)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ఛార్జ్ చేయబడినవి దానిని ఇండియన్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకొని మిగిలిన వాటి రికవరీ కొరకు **22.03.2024న "ఏది ఎక్కడ ఉన్నది", "ఉన్నది ఉన్నట్లు"** మరియు "ఏమైనా ఉంది" ప్రాతిపదికన విక్రయింబడుతుంది. **05.03.2024 నాటికి రూ.22,11,647/- (ఇరవై రెండు లక్షల పదకొండు వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) శ్రీ.పరుచూరి శ్రీనివాసరావు (రుణగ్రహీత)** నుండి ఇండియన్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఏదైనా బకాయి తో తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు దానిపై ఖర్చులు. రిజర్వు ధర **రూ.9,00,000.00/-** మరియు బయానా మొత్తం రూ. **1,00,000.00/-**

ఆస్తి వివరాలు : ఎ.పి., ఏలూరు జిల్లా, కలిదిండి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కలిదిండి పేట, ఆర్ఎస్ నం.765/15 వద్ద రెసిడెన్షియల్ ఖాళీ సైట్ విస్తీర్ణం 121.00 చ.గ.లు. క్రింది విధమైన సరిహద్దులు : **ఒకటవ అంశం :** తూర్పు : యార్లగడ్డ సూర్యనారాయణ మరియు ఇతరుల స్థలం, పడమర : పరుచూరి శ్రీనివాసరావు స్థలం, ఉత్తరం : ఆర్.ఎస్.నం.765/15 లో పాత్‌వే, దక్షిణం : యార్లగడ్డ సూర్యనారాయణ మరియు ఇతరుల స్థలం.

రిజర్వు ధర : రూ.9,00,000/-; ఇఎమ్‌డి : రూ.1,00,000/-

ఇ-వేలం తేది : 22.03.2024; సమయం : ఉ.10.00గం. నుండి సా.05.00 గం.

బ్యాంక్‌కు తెలిసిన అంతకు ముందు భారాలు - లేవు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ఎమ్ఎస్‌టిసి యొక్క వెబ్‌సైట్ (**www.mstcecommerce.com**)ని సందర్శించాలని బిడ్డర్లు సూచించబడ్డారు. సాంకేతిక సహాయం కొరకు దయచేసి **ఎమ్ఎస్‌టిసి హెల్ప్‌డెస్క్ నం.033-22901004** కు కాల్ చేయగలరు మరియు ఇతర హెల్ప్‌లైన్ నంబర్లు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్నాయి. ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ తో రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు, దయచేసి **ibapiop@mstcecommerce.com** సంప్రదించగలరు మరియు ఇఎమ్‌డి స్థితి కొరకు **ibapifin@mstcecommerce.com** సంప్రదించగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటో మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి **https://ibapi.in** సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కొరకు, దయచేసి **హెల్ప్‌లైన్ నంబరు : "18001025026" మరియు "011-41106131"** ను సంప్రదించండి. వెబ్‌సైట్ **https://ibapi.in** లో మరియు **www.mstcecommerce.com** ఆస్తి కొరకు వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సలహా ఇవ్వబడ్డారు. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి **9121020048/8374092254** సంప్రదించండి.

తేది : 05.03.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — ఇండియన్ బ్యాంక్, విజయవాడ

విమ్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ, బర్న్ విభాగాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆరిలోవ (విశాఖపట్నం)

విశాఖ జిల్లా ఆరిలోవ హెల్త్‌సిటీ పరిధిలో ఉన్న విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో అత్యాధునిక పరికరాలతో కూడిన గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం, బర్న్ వార్డును విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విమ్స్‌లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గడిచిన రెండేళ్లుగా విమ్స్ ఆస్పత్రి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే అవసరమైన వైద్యులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించినట్లు చెప్పారు. తద్వారా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్‌లో అందుబాటులోకి వచ్చాయన్నారు. గడిచిన రెండేళ్లగా ఒపి, ఐపి మూడింతలు పెరిగినట్లు తెలిపారు.

విమ్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు

విమ్స్ ఆస్పత్రిలో అన్ని రకాల సర్జరీలు, ఇతర వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయనున్నట్లు కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి చేసిన విమ్స్ ఆస్పత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు ఒక వరమన్నారు.

74 వేల మార్క్‌కు సెన్సెక్స్

- నూతన గరిష్టాలకు సూచీలు
- బ్యాంకింగ్ షేర్ల మద్దతు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు నూతన రికార్డులను చేరాయి. కొనుగోళ్ల మద్దతుతో తొలిసారి సెన్సెక్స్ 74వేల పాయింట్ల మార్క్‌ను దాటగా.. నిఫ్టీ 22,400 దాటేసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే బుధవారం ఉదయం స్టాక్ మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్ది సేపటికి కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ప్రధానంగా బ్యాంకింగ్, విత్త షేర్లు పరుగులు పెట్టాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 409 పాయింట్లు లేదా 0.55 శాతం పెరిగి 74,086 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 118 పాయింట్లు లేదా 0.53 శాతం లాభపడి 22,474కు చేరింది. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాలతో ఉదయం 73,587.70 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సూచీ.. ఓ దశలో 73,321 కనిష్ఠానికి చేరింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 74,151, నిఫ్టీ 22,497 గరిష్ట స్థాయి వద్ద ట్రేడింగ్ అయ్యాయి.

కొటాక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, టైటన్, టిసిఎస్ తదితర స్టాక్స్ 2.45 శాతం మేర పెరిగి మార్కెట్లకు ప్రధాన మద్దతును అందించాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.65 శాతం, 1.9 శాతం నష్టాలను చవి చూశాయి. నిఫ్టీలో బ్యాంకింగ్ సూచీ 0.8 శాతం, ఫైనాన్సీయల్ సూచీ 0.6 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు లోహ సూచీ 2.5 శాతం, రియాల్టీ 1.3 శాతం చొప్పున నష్టపోయాయి.

ఇ-వేలం - విక్రయ నోటీసు

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

CIN: U67100MH2007PLC174759

రీటైల్ సెంటర్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌస్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యురిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీ హోదాలో ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. పేర్కొన్న అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్‌కి షూస్‌లోకి అడుగుపెట్టింది మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా దాని హక్కులను వినియోగించుకుంటుంది. ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్‌ను సర్ఫేసీ యాక్ట్ మరియు నిబంధనల క్రింద 13(4) కింద స్వాధీనం చేసుకుంది. 15 రోజుల 30 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఒ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు శాఖ, అకౌంట్ నం. మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	05.03.2024 నాటికి మొత్తం రుణ బకాయిలు ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్)	ధరావత్తు (ఇఎమ్‌డి) మొత్తం రూ.లో	వేలం తేదీ మరియు సమయం	స్వాధీనతా విధానం
1.	LVI-JSTH0000074566 /EHFL	శ్రీ.మహమ్మద్ రియాజ్ ("రుణగ్రహీత") 2. శ్రీమతి మహమ్మద్ సమీన ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 459	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్, 000405134157, ICIC0000004	Rs. 25,61,916.54	Rs. 11,50,000	Rs. 1,15,000	26.03.2024 At 3:00 pm	భౌతికం

తనఖా ఆస్తి వివరణ: కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పటమట సబ్ రిజిస్ట్రార్ క్రింద పెద్దపులిపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఆస్తి బేరింగ్ ఆర్.ఎస్.నం.178 లో కొలత 238 చ.గ.లు. లేదా 199 చ.మీ.లు. హద్దులు : ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : పంచాయతీ రోడ్డు, దక్షిణం : ఎమ్.శేషయ్య ఆస్తి, తూర్పు : కాశీ అన్నపూర్ణమ్మ ఆస్తి, పడమర : షేక్ చాను. పటమట సబ్ రిజిస్ట్రార్ క్రింద పెద్దపులిపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆస్తి బేరింగ్ ఫ్లాట్ నం.ఎస్.ఎఫ్-1, రెండవ అంతస్తు, శ్రీ. వెంకట రమణ నిలయం కొలత 23 చ.గ.లు. యుడిఎస్ తో ప్లింత్ ఏరియా 650 చ.అ.లు. తో పాటు 25 చ.అ.లు. పార్కింగ్ ఏరియా సెమీ ఫినిష్డ్ స్టేజ్ తో అన్నీ సౌలభ్య హక్కులు. ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : ఎస్.ఎఫ్-2 మరియు ఈ ఫ్లాట్ మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : మెట్లకేస్ మరియు క ఆమన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టలు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కోసం స్థలం	ఈడల్‌వీస్ హౌస్, ముంబై వద్ద
4	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నంబర్	18002666540 18002666540
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం : ముంబాయి — సం/- అధీకృత అధికారి
తేదీ: 05.03.2024 — ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున

Edelweiss Asset Reconstruction

భారతీయ స్టేట్ బ్యాంక్

SBI — మంగళగిరి మార్కెట్ బ్రాంచ్, గుంటూరు జిల్లా

స్వాధీనత ప్రకటన APPENDIX IV

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

1) HTL అకౌంట్ నం: 39507337861.

ఇందుమూలంగా,సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, మంగళగిరి మార్కెట్ బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **1) తేది. 01.01.2024 నాటికి HTL కు రూ.40,76,616/- (అక్షరాల నలభై లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల పదహారు రూపాయలు మాత్రమే)** మరియు పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీమతి దేగల లావణ్య, భర్త : శ్రీనివాస రెడ్డి,** సమీప డోర్.నెం.11-1415, ఫ్లాట్ నెం.511, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, శ్రీ సహస్ర ఇన్‌ఫ్రా దగ్గర, మంగళగిరి మున్సిపాలిటి మరియు మండలం, గుంటూరు జిల్లా-522 503. వారిని కోరుతూ **తేది.01.01.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఎటువంటి రుసుము చెల్లించలేదు. మరియు ఋణగ్రహీత/హామీదారు చెల్లించవలసిన ప్రస్తుత బకాయి **తేది.02.03.2024 నాటికి (1) HTL రూ.41,49,824/- (అక్షరాల నలభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి.

ఋణగ్రహీతలు/హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 & 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.02.03.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.02.03.2024 నాటికి (1) HTL రూ.41,49,824/- (అక్షరాల నలభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి. సహా **భారతీయ స్టేట్ బ్యాంక్, మంగళగిరి మార్కెట్ బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు

స్థిరాస్తి వివరములు

'ఎ' షెడ్యూలు : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్, మంగళగిరి మునిసిపల్ ఏరియా, మంగళగిరి గ్రామ డినెం.136/ఎ, సమీప డోర్ నెం.11-1445 వద్ద 3630 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.2843/2020, తేది.18.07.2020 ప్రకారం **శ్రీమతి దేగల లావణ్య, భర్త: డి. శ్రీనివాస రెడ్డి** గారికి చెందినది. **హద్దులు:- తూర్పు:** కోట నాగభూషణం గారి ఆస్తి, **దక్షిణం :** పంట కాలువ, **పడమర :** కొండవీటి నాగులు గారి ఆస్తి, **ఉత్తరం :** 60 అడుగుల వెడల్పు గల రోడ్.

పై హద్దుల మధ్య విస్తీర్ణం 3630 చ॥గ॥లు లేదా 3035.1 చ॥మీ॥లు స్థలం నందు 52.19 చ॥గ॥లు లేదా 43.64 చ॥మీ॥లు అవిభాజ్యమైన, అనిర్దేశ్యపు వాటా కలిగి ఉన్నది. **'బి' షెడ్యూలు :** పైన పేర్కొన్న 'ఎ' షెడ్యూలు ఆస్తి, డోర్ నెం.11-1415 వద్ద ఉన్న **"వసంత రెసిడెన్సీ"** నిర్మాణము, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.511 యావత్తు ఆస్తినకు **హద్దులు:- తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. ఈ హద్దుల మధ్య విస్తీర్ణం 1225 అ॥ల ప్లింత్ ఏరియా, కామన్ కారిడార్, మెట్లు, 120 అ॥ల కార్ పార్కింగ్ బిల్టప్ ఏరియాతో అన్ని సౌకర్యాలు, కామన్ మరియు ఉమ్మడి మరియు ఈజుమెంటరీ హక్కులు, అనుభవించు హక్కులు మొ॥వాటితో కలిపి ఉన్నది.

తేది: 02.03.2024 — సం/-అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి — భారతీయ స్టేట్ బ్యాంక్

భారత్ నుంచి స్విస్‌కు ఆరు లక్షల పర్యాటకులు

హైదరాబాద్ : గతేడాది భారత్ నుంచి స్విట్జర్లాండ్‌కు ఆరు లక్షల మంది పర్యాటకులు వచ్చారని స్విట్జర్లాండ్ టూరిజం ఈస్ట్ మార్కెట్స్ చీఫ్ మార్కెట్ ఆఫీసర్ సిమోన్ బాషాట్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఇండియా హెడ్ రితూ శర్మతో కలిసి సిమోన్ విలేకరులతో మాట్లాడుతూ.. భారతీయ పర్యాటకులకు ఏడాది పొడవునా పర్యాటక గమ్యస్థానంగా ఉందన్నారు. కరోనాకు ముందు 8 లక్షల మంది పర్యాటకులు వచ్చే వారని తెలిపారు. ఈ ఏడాది ఆ స్థాయికి చేరుకోగలమని సిమోన్ విశ్వాసం వ్యక్తం చేశారు. చలికాలంలో ఎక్కువ మంది తమ దేశానికి వస్తారని తెలిపారు. భారత్ నుంచి వచ్చే పర్యాటకుల్లో తెలుగు రాష్ట్రాల వారి వాటా 4.8 శాతంగా ఉందన్నారు. మహారాష్ట్ర, గోవా నుంచి అత్యధికంగా 29.4 శాతం మంది స్విస్‌కు వస్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్ నాలుగో స్థానంలో ఉందన్నారు. రోజుకు సగటున రూ.30వేలు (310 సిహెచ్ఎఫ్) వ్యయం అవుతుందన్నారు. కరోనా తర్వాత భారత్ నుండి ఎక్కువ మంది వినూత్న అనుభవాలను కోరుకుంటున్న ప్రయాణికులను తాము చూస్తున్నామన్నారు. స్విస్‌లో ఒక ప్రయాణ పాస్‌తో 90కి పైగా నగరాలు, పట్టణాల్లో తిరగవచ్చున్నారు. స్విట్జర్లాండ్ టూరిజం తన ప్రచార రాయబారిగా నీరజ్ చోప్రాతో ఒప్పందం కుదుర్చుకుందని రితూ శర్మ తెలిపారు.



దేశాభివృద్ధిలో ఎంఎస్ఎంఇల పాత్ర కీలకం

- స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్

ప్రజాశక్తి -గాజువాక

దేశాభివృద్ధిలో ఎంఎస్ఎంఇల పాత్ర ఎంతో కీలకమని స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్ అన్నారు. బుధవారం గాజువాక ఆటోనగర్‌లో ఎంఎస్ఎంఇ ఎక్స్‌పోను ఎడిసి చంద్రశేఖర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టీల్ ఉత్పత్తిలో ముందున్న అమెరికా, చైనా, యూరప్ దేశాలు, అభివృద్ధిలోనూ అగ్రగామిగా ఉన్నాయన్నారు. భారత్‌లోనూ స్టీల్ అభివృద్ధి గణనీయంగా పెరిగిందని, రానున్న రోజుల్లో పరిశ్రమల యజమానులకు అన్ని విధాలా బాగుంటుందన్నారు. ప్రపంచ మార్కెట్‌తో మనమూ పోటీ పడాలన్నారు. యువ పారిశ్రామికవేత్తలు ఎంఎస్ఎంఇని ఆశ్రయించి, ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐలా చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ చీకటి సత్యనారాయణ, వాసవ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్, గాజువాక ఆటోనగర్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

ORIX

(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)

రిజిష్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నెం.94, మారోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, ఆంధేరి-కుర్ల రోడ్, ఆంధేరి (ఇ), ముంబయి-400059.

Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549

Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

అనుబంధం-4-ఏ (రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)మరియు హామీదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి దిగువ బకాయి మొత్తాల రికవరీ కొరకు **23-02-2024**న "ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదిక" బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. దిగువ పేర్కొన్న రిజర్వు ధర మరియు ధరావత్తు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు / బాకీపడిన మొత్తం / డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు	రిజర్వు ధర (రూ.) / ఈఎండి / బిడ్ పెంపుదల మొత్తం
• మెసర్స్ సూపర్‌విజ్ ప్రొఫెషనల్ ప్రైవేట్ లిమిటెడ్ • . మామిడి AVNVA గుప్తా • మామిడి లక్ష్మి వెంకట • నాగ దమయంతి 01.03.2024 నాటికి రూ.3,02,59,059.14- డిమాండ్ నోటీసు తేది: 29.10.2021	ఎన్‌టిఎస్ ఎం.452, అసిస్ట్ నెం.25844 (పాతది), 215016 (కొత్తది), వార్డు నెం.24 (పాతది) 28 (కొత్తది), రెవెన్యూ వార్డ్ నం.10, బ్లాక్ నెం.19, డోర్ నెం.39-1-89, కళ్యాణ్ బిల్డింగ్స్, వర లక్ష్మిరోడ్ (టెంపుల్ స్ట్రీట్) కార్నర్ బిల్డింగ్, లబ్బీపేట్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520010, విస్తీర్ణం 2857చ.అ.ల (కార్పెట్ ఏరియా), మరియు సరిహద్దులు: తూర్పు: జి.జయశ్రీ షెడ్యూల్డ్-సి పార్టిషన్ 288/ 1970, పడమర: వర లక్ష్మి వీధి మున్సిపల్ రోడ్, ఉత్తరం: మహాత్మా గాంధీ (బందర్ రోడ్) మున్సిపల్ రోడ్, దక్షిణం: నాగ దమయంతి ఆస్తి	రిజర్వు ధర-రూ.2,18,00,000/- (రూపాయలు రెండుకోట్ల పద్దెనిమిది లక్షలు మాత్రమే) ధరావత్తు 10%- రూ.21,80,000/- (రూపాయలు ఇరవైఒక లక్షల ఎనభైవేలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం-రూ.50,000/- (రూపాయలు యాభైవేలు మాత్రమే)
• కొల్లి సీతరాం • కొల్లి శ్రీదేవి • మెసర్స్ గీత శ్రీ ఎలక్ట్రానిక్స్ 01.03.2024 నాటికి రూ.1,43,48,714.45/- డిమాండ్ నోటీసు తేది: 18.01.2022	నివాసిత ఆస్తి, డోర్ నెం.49-2-61/ఏ, ఆర్.ఎస్.నెం.267/ 2, 3, పాత అసిస్ట్ నెం.38862/1, కొత్త అసిస్ట్ నెం.286295, ఊర్మిళానగర్, కృష్ణ హెూటల్ సెంటర్ దగ్గర, గుణదల, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, కృష్ణా జిల్లా-520004, ప్లాట్ ఏరియా 360చ.గ.లు అనగా301.01చ.మీ.ల సైట్. **సరిహద్దులు:** తూర్పు: కల్లేపల్లి సూర్యనారాయణరాజు ఆస్తి 65'0", పడమర: 12' వెడల్పాటి రోడ్డు 65'0', ఉత్తరం: పి.డబ్ల్యు.డి.ఆస్తి 50'0", దక్షిణం:15' వెడల్పు రోడ్డు 50'0"	రిజర్వు ధర-రూ.1,05,30,000/- (రూపాయలు ఒకకోటి ఐదులక్షల ముప్పైవేలు మాత్రమే) ధరావత్తు 10%- రూ.10,53,000/- (రూపాయలు పదిలక్షల యాభైమూడు వేలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం-రూ.50,000/- (రూపాయలు యాభైవేలు మాత్రమే)
• ఎ. క్రిష్ణరావు • అన్నం వీరమ్మ • మెసర్స్ శ్రీ సాయి వీర క్రిష్ణ ఇండస్ట్రీస్ 01.03.2024 నాటికి రూ.1,38,67,623.79/- డిమాండ్ నోటీసు తేది: 11.03.2020	యర్రబాలెం గ్రామం, నౌలూరు, యర్రబాలెం గ్రామపంచాయతీ ఏరియా, మంగళగిరి మండలం, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్, గుంటూరు జిల్లాలోని డోర్ నెం.788/ఏ, డోర్‌నెం.10-351, ప్లాట్ నెం.14, అసెస్‌మెంట్ నెం.2246లోగల ఈస్‌మెంట్ యొక్క అన్ని హక్కులతో ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాసిత బిల్డింగ్‌తోకలిపి నివాసిత సైట్‌యొక్క 145చ.గ.లు లేదా 121.24చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి మరియు సరిహద్దులు: **తూర్పు:** జముల్మ రాజేష్‌కు చెందిన ప్లాట్‌నెం.15లోని ఆస్తి సరిహద్దు, **పడమర:** ప్లాట్ నెం.లు 12& 13 లోని ఆస్తి సరిహద్దు, **ఉత్తరం:** పంచాయతీ రోడ్ సరిహద్దు, **దక్షిణం:** అన్నం క్రిష్ణరావు ఆస్తి సరిహద్దు.	రిజర్వు ధర-రూ.60,30,000/- (రూపాయలు అరవైలక్షల ముప్పైవేలు మాత్రమే) ధరావత్తు 10%- రూ.6,03,000/- (రూపాయలు ఆరులక్షల మూడువేలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం-రూ.50,000/- (రూపాయలు యాభైవేలు మాత్రమే)

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: https://www.ORIXindia.com/leasing.php లలో కల్పించిన లింక్‌ను రిఫర్‌చేయండి లేదా సంప్రదించండి: అధీకృత అధికారి, శ్రీ.తిరునగిరి జగన్నాథన్ దీక్షిత్ (సంప్రదించు వివరాలు: +91-8328462543) వారిని సోమవారం నుండి శనివారం వరకు పనివేళల్లో సంప్రదించండి.

సం/- అధీకృత అధికారి
తేది: 05-03-2024 — ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

మీ కోసం

వెన్న కాచేటప్పుడు కొద్దిగా మెంతులు వేస్తే నెయ్యి మంచి వాసనతో ఉండడంతో పాటు ఎక్కువకాలం నిల్వ ఉంటుంది.

జీవన సౌరభం

ఎవరైనా మనకిచ్చేది తాత్కాలికమైనది. స్వయంకృషితో మనం సంపాదించుకునేది శాశ్వతంగా మిగిలిపోతుంది.

స్నేహం విలువ

ఒక గ్రామంలో రిషి, రాము అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వాళ్ళిద్దరూ ఒకే పాఠశాలలో చదువుకుంటున్నారు. రిషిని తన తల్లిదండ్రులు బాగా గారాబం చేశారు. అవసరం ఉన్నా, లేకపోయినా వస్తువులు కొనిచ్చేవారు. దీంతో రిషి చాలా గర్వంగా తయారయ్యాడు. తోటి పిల్లలతో స్నేహం చేయడం మానేశాడు. తన బొమ్మలను ఎవరికీ చూపించకుండా ఒక్కడే ఆడుకునేవాడు.

రాము మాత్రం అందరితో కలిసిమెలిసి ఉండేవాడు, తన బొమ్మలను అందరితో పంచుకునే వాడు. ఒకరోజు రిషి ఒక కొత్త బంతితో ఆడుకోవడం చూసి రాము అక్కడికి వచ్చాడు. 'నీ బొమ్మ భలే ఉంది రిషీ, నేను నీతో ఆడుకోవచ్చా!' అని అడిగాడు. అప్పుడు రిషి 'హే! పో! నీతో నేను ఆడను. ఇది మా నాన్నగారు చాలా ఖరీదు పెట్టి కొన్నారు. నేను ఒక్కడినే ఆడుకుంటాను. నువ్వు వెళ్ళిపో.' అన్నాడు. ఆ రోజు నుంచి రాముతో మాట్లాడడం మానేశాడు కూడా.

ఇలా కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి.

రిషి ఉన్న గ్రామంలో ఉన్నత పాఠశాల లేదు. దీంతో రిషి తల్లిదండ్రులు తనని పట్టణంలోని పాఠశాలలో చేర్చారు. అక్కడే హాస్టల్‌లో ఉండి రిషి చదువుకుంటున్నాడు. తల్లిదండ్రులు దూరంగా ఉండటం, ఎవరితోనూ స్నేహం చేయడం అలవాటు లేని రిషి ఒంటరితనంతో బాధపడ్డాడు.

కొన్ని రోజుల తరువాత రాము ఆ హాస్టల్‌కి వచ్చాడు. చాలా రోజుల తరువాత రాముని చూడడంతో రిషికి దు:ఖం తన్నుకువచ్చింది. పాత విషయాలన్నీ మర్చిపోయి, అమాంతం రాము దగ్గరకు పరుగెత్తికెళ్లాడు. ఈ హఠాత్ పరిణామానికి రాము ఆశ్చర్యపోయాడు. రిషిని దగ్గరకు తీసుకుని ఓదార్చాడు. 'ఏమైంద'ని కంగారుగా అడిగాడు. 'ఏం లేదు. నిన్ను చూసి చాలా రోజులైంది కదా! అందుకే..' అని చెప్పి, 'నేను ఇక్కడ ఒంటరిగా ఉంటున్నాను. ఎవరూ నాతో స్నేహం చేయడం లేదు. చిన్నప్పటి నుండి అలవాటు లేకపోవడం వల్ల నేను కూడా ఎవరితో కలవలేకపోతున్నాడు. ఈ పరిస్థితుల్లో నిన్ను చూసేసరికి ఏడుపు ఆగలేదు' అని కన్నీళ్లు తుడుచుకున్నాడు. ఒకప్పటి రిషికి, ఇప్పటి రిషికి ఎంతో తేడా వచ్చిందని గ్రహించిన రాము, 'రిషి ఇక నుండి మనమిద్దరం కలిసిమెలిసి చదువుకుందాం, ఆడుకుందాం. పాత విషయాలేవీ గుర్తుపెట్టుకోకు. ఇకనైనా అందరితో స్నేహంగా ఉండడం నేర్చుకో' అని చెప్పాడు.

- ఎస్.కె.షర్మిల కౌసర్,
9వ తరగతి, అరవింద మోడల్ స్కూలు, మంగళగిరి.

దారి కనిపెట్టండి

పిల్లలూ, లిల్లీ స్కూలుకు వెళ్లే దారి మర్చిపోయింది. కాస్త చూసి చెప్పరూ.

నేను గీసిన బొమ్మ

గొడ్డు రఘువరణ్,
4వ తరగతి,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల,
జె.తిమ్మాపురం,
పెద్దాపురం మండలం,
కాకినాడ జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఉన్నత విద్యకు చిరునామా

ఎఎన్‌యు 'దూరవిద్య' కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయి. కుటుంబ పోషణలో భాగంగా నేరుగా వెళ్లి చదువుకోలేని పరిస్థితి నేటి యువతకు ఎదురవుతోంది. చదవాలనే ఆపేక్ష, ఉన్నత విద్యావంతులవ్వాలనే కోరిక తీర్చుకోవడం గతంలో గగనమయ్యేది. కానీ నేడు అది చేతికందేంత దూరంలోనే ఉంది. అండర్ గ్రాడ్యుయేట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకూ అన్ని డిగ్రీలూ ఇస్తూ విద్యాధికులను చేయడమే ధ్యేయంగా ఆచార్య నాగార్జునా యూనివర్శిటీ దూరవిద్యా కేంద్రం(ఎఎన్‌యు-సిడిఇ) సేవలందిస్తోంది. వేలమంది విద్యార్థులు ఇక్కడ నుండి పట్టాలు పొంది జీవితంలో స్థిరపడ్డారు. ఉద్యోగులు ఉన్నతస్థానాలను పొందారు.

ఆచార్య నాగార్జునా యూనివర్శిటీ దూరవిద్యా కేంద్రం ఎంతోమందికి జీవితాన్ని, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాలు పొందడంలో కీలకపాత్ర పోషించింది. అత్యంత నైపుణ్యమైన సిబ్బంది సహకారంలోనూ, విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడంలోనూ ఎంతో ప్రేమగా వ్యవహరించే ఈ కేంద్రం ఇప్పుడు రాష్ట్రంలోనే ఎంతో పేరుపొందింది. ఈ కేంద్రంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు మొత్తం 27 అందిస్తున్నారు. వీటిల్లో యుజి కోర్సులు 13, పిజి కోర్సులు 14 ఉన్నాయి. ఇవి కాకుండా రెండు డిప్లొమా కోర్సులు, రెండు సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉంచారు. వీటికి అత్యధిక డిమాండు ఉంది. ఆచార్య నాగార్జునా యూనివర్శిటీకి ఇప్పటికే నాక్ గుర్తింపు ఉంది. దూరవిద్యా కేంద్రానికి అదే వర్తిస్తుంది. 1967లో ఆంధ్రా యూనివర్శిటీ పిజి సెంటర్‌గా ఏర్పాటైన ఇది 1976లో పూర్తిస్థాయి యూనివర్శిటీగా ఏర్పాటైంది. ఇప్పుడు ఏకంగా దూరవిద్య ద్వారా వేలమందికి డిగ్రీలు ఇస్తోంది. అంతేకారు ఎక్కడికక్కడ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేసింది. విద్యార్థులు ఎవరూ నేరుగా విశ్వవిద్యాలయానికి రాకుండా ఎక్కడికక్కడ సలహాలు పొందేలా అన్నిచోట్లా సెంటర్లను పెట్టింది. పుస్తకాలను వాటిద్వారానే అందజేస్తోంది. ఒక ముక్కలో చెప్పాలంటే అవసరమనుకున్న వారికి ఇంటివద్దకే డిగ్రీని అందించే విధంగా ఎవరికీ ఇబ్బంది లేని విధంగా దూర విద్యా కేంద్రం నడుస్తోంది. వీటి ద్వారా డిగ్రీలు పొందిన వారు యుపిఎస్‌సి, ఎపిపిఎస్‌సి నిర్వహించే పరీక్షలకు అర్హులు. కొన్ని యూనివర్శిటీలు ఇచ్చే దూరవిద్య డిగ్రీలకు కొన్ని పరీక్షల్లో అర్హత ఉండదని, నాగార్జునా యూనివర్శిటీ పాటిస్తున్న విలువలకు ఇక్కడ ఇచ్చే డిగ్రీకి అంతే విలువ ఉంటుందని డైరెక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. 2003లో ఏర్పాటు చేసిన ఈ దూరవిద్యా కేంద్రం ద్వారా బిఏ, బిబిఏ, బి.కాం(జనరల్), బికాం(కంప్యూటర్ అప్లికేషన్), బిఎల్ఐఎస్‌సి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఎంఏ ఇంగ్లీషు, ఎంఏ తెలుగు, ఎంఏ హిందీ, ఎంఏహిస్టరీ, ఎంఏ ఎకనామిక్స్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఏంఏ సోషియాలజీ, ఎంఎస్‌డబ్ల్యు, ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, ఎంఏ హెచ్‌ఆర్ఎం, ఎంకాం, ఎంఎల్ఐఎస్‌సి కోర్సులు అందిస్తున్నారు. వీటితోపాటు సర్టిఫికెట్ కోర్సులుగా హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలింగ్, హోటల్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, డిప్లొమా కింద సైకలాజికల్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్, ఫుడ్ ప్రొడక్షన్ కోర్సులు అందుబాటులో ఉంచారు. మొత్తం 31 ప్రొగ్రామ్స్‌ను దూరవిద్య అందిస్తోంది. దీనికి యుజిసి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో నుండి దీనికి గుర్తింపు ఉంది. అలాగే దేశంలోనే ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సెంటర్లలో ఒకటిగా పేరుగాంచింది. డిఫెన్స్ సిబ్బంది, వికలాంగులకు, ట్రాన్స్‌జెండర్స్‌కు ఫీజు రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు.

విద్యాధిక సమాజం కోసమే కృషి

ఎంతోమంది ఇబ్బందులు పడుతూ ప్రతిరోజూ వేర్వేరు ఉపాధి మార్గాలు వెతుక్కుంటూ చదువుకోవాలనే ఆసక్తి, కోరికను ఆచార్యా నాగార్జున యూనివర్శిటీ దూరవిద్యా కేంద్రం నెరవేరుస్తోంది. ఇది తాము చేస్తున్న పనికి, బాధ్యతలకు ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని ఇస్తోంది. దీనికి వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ ప్రోత్సాహం ఎంతో ఉంది. అంటే తామేదో చేస్తున్నామని కాదు, ఎంతోమంది విద్యాధికులను చేయడం యూనివర్శిటీలో ఒక ముఖ్యమైన విధిగా భావిస్తున్నాం. ముఖ్యంగా గృహిణులు, ఉద్యోగస్తులు, వేర్వేరు ప్రొఫెషనల్ రంగాల్లో ఉన్న వారు కూడా అదనపు అర్హతల కోసం విద్యను అభ్యసిస్తున్నారు. అనుకోని సంఘటనతో జైళ్లకు వెళ్లినవారిలోనూ కొంతమందికి ఇక్కడ నుండి విద్యా ప్రదానం చేశాం. అలాగే సమాజంలో హేళనకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లకూ డిగ్రీలు ఇచ్చేందుకు మేము అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించాం.

దూరవిద్యా కేంద్రం
డైరెక్టర్ ఆచార్య బట్టు నాగరాజు

గంగపాయలాకు.. భలే రుచి!

పెరట్లో పెరిగే మొక్కల మాటున గంగపాయలాకు మొక్క కూడా దానంతట అదే పెరుగుతుంది. చాలామంది ఈ మొక్కను పిచ్చి మొక్కగా భావించి పీకేస్తుంటారు. కానీ ఇది రుచికి రుచికి, ఆరోగ్యానికి ఆరోగ్యం ఇచ్చే ఔషధ మొక్క. ఈ మొక్కను గంగపావిలి, గోళీ ఆకు అని కూడా పిలుస్తారు. కాడలు, ఆకులు దళసరిగా ఉండి, రుచికి పుల్లగా ఉంటుంది. ఇది సులభంగా పెరుగుతుంది. నేల మీద పాకుతుంది. ఈ ఆకులో ఎ, బి విటమిన్లు, కార్బోహైడ్రేట్లు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, పొటాషియం, కాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఈ ఆకును కూర, పప్పుగా వండుకుని తినవచ్చు. తరచూ ఈ ఆకులు తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని నిపుణులు అంటున్నారు.

- ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. రక్త ప్రవాహానికి అడ్డుగా నిలిచే చెడు కొలెస్ట్రాల్ లేకపోవడంతో గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.
- ఇందులో కాల్షియం, పొటాషియం అధికంగా ఉండడం వల్ల ఎముకలు దృఢంగా ఉండేలా చేస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.
- ఈ మొక్కలో ఉండే విటమిన్ ఎ కంటి సమస్యలు రాకుండా చేస్తుంది.
- ఈ ఆకులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తకుండా చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఆకుకూర తింటే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి.
- ఇందులో ఉండే జింకు ఫ్రీ రాడికల్స్‌తో పోరాటం చేస్తుంది. ఈ ఆకులను ముద్దగా నూరుకుని రసం తీసి పుండ్లు, గాయాలు ఉన్నచోట రాస్తే త్వరగా మానిపోతాయి.

హిందుస్థాన్ షిప్‌యార్డు కబ్జాకు

అదానీ స్కెచ్!

8న విశాఖలో అదానీ షిప్పింగ్ ఇండియా సిఇఒ పర్యటన

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

అదానీ గ్రూప్ విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్)ను కబ్జా చేసేందుకు స్కెచ్ వేస్తోంది. దేశంలోని పోర్టులు, గనులు, ఎయిర్ పోర్టులను కాజేస్తున్న అదానీ పోర్ట్స్, షిప్పింగ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ తాజాగా విశాఖపట్నం షిప్‌యార్డులో చొరబాటుకు యత్నాలను ఆరంభించింది. అదానీ గ్రూప్ ప్రతినిధి పర్యటనకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్‌ఎస్‌ఎల్ యాజమాన్యం కార్యాచరణలోకి దిగింది. అదానీ కంపెనీ సిఇఒ, వైస్ ప్రెసిడెంట్ రాజేష్ కసరాగాడ్ విశాఖ షిప్‌యార్డు ఈ నెల 8న మధ్యాహ్నం మూడు గంటలకు పరిశీలనకు రానున్నారు. గ్రీన్ బ్యాటరీ టగ్స్ నిర్వహణపై ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. సాయంత్రం ఆరు గంటల వరకూ యార్డులోనే ఆయన ఉంటారు. షిప్స్ రిపేర్ సెంటర్లను పరిశీలించనున్నారు. షిప్‌యార్డులోని వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష చేయనున్నారు. అందుకోసం హెచ్‌ఎస్‌ఎల్ కాన్ఫరెన్స్ హాలును సర్వహంగులతో అలంకరిస్తున్నారు. షిప్‌యార్డు యాజమాన్యం ఆయన పర్యటనను అధికారికంగానే స్వీకరించి ఆహ్వానం పలుకుతోంది. దేశంలో సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల కాజేతకు అంబానీ, అదానీ ద్వయాన్ని 'కుడి, ఎడమ'లుగా పెట్టుకుని బిజెపి పాలన సాగిస్తోందన్న మేధావుల విమర్శలకు అద్దం పట్టేలా విశాఖ షిప్‌యార్డులోకి అదానీ ఎంట్రీకి కేంద్రం ఆస్కారమిచ్చిందన్న చర్చ సాగుతోంది. విశాఖ పోర్టులో ఇక్యూ-1 బెర్తును తీసుకుని ఏడేళ్లపాటు కార్గో హేండ్లింగ్ జరపకుండా రూ.వందల కోట్లు వైజాగ్ పోర్టుకు నష్టం తెచ్చిన అదానీ పోర్ట్స్ కథ తెలిసిందే. గంగవరం పోర్టును కబ్జా చేసిన అదానీ... స్టీల్‌ప్లాంట్‌పైనా, తాజాగా షిప్‌యార్డులోనూ కాలు మోపే యత్నాలకు దిగడం వెనుక కేంద్ర ప్రభుత్వ దన్ను పుష్కలంగా ఉంది.

అదానీ నియంత్రణలోనే ఆంధ్రప్రదేశ్...

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం, గంగవరం పోర్టులను ఇప్పటికే తన నియంత్రణలోకి తెచ్చుకున్న అదానీ గ్రూప్ నౌకానిర్మాణ కేంద్రాల్లోకి ఎంట్రీకి ప్రయత్నిస్తుండడంతో విశాఖలోని షిప్‌యార్డు ఉద్యోగులు, కార్మికుల్లో ఆందోళన మొదలైంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్-3ని సైతం జిందాల్‌కు కేంద్రం అప్పగించిన విధంగా షిప్‌యార్డులోని టగ్‌ల రిపేర్లు, నిర్మాణం, ఫ్లీట్ సపోర్టు షిప్ (ఎఫ్ఎస్-ఎస్)-5ల నిర్వహణ బాధ్యతను అప్పగించేందుకే ఈ పర్యటనకు అవకాశం కల్పించారని, గ్రీన్ టగ్‌లు ఎలా నిర్మాణం చేయాలో షిప్‌యార్డుకు తెలుసని, అదానీ నుంచి నేర్చుకోవాల్సిందేమీ లేదని కార్మికులు, ఉద్యోగులు అంటున్నారు. 1941లో స్థాపించబడిన షిప్‌యార్డులో ఫ్లీట్ సపోర్టు షిప్‌లను నిర్వహించడం ద్వారా రూ.18 వేల కోట్ల టర్నోవర్ సాధించగలదని సిఎమ్‌డి హేమంత్ ఖత్రీ ఇటీవలే షిప్‌యార్డు 80వ వార్షికోత్సవం సందర్భంగా ప్రకటించారు. ఇది పటాపంచలయ్యేలా ఈ ఆర్డర్‌ను కేంద్రం అదానీకి కట్టబెట్టే చర్యలను తెరవెనుక చేస్తోందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

ఏం జరగబోతుంది?

దేశంలోని కొచ్చిన్ షిప్‌యార్డులోకి ఇదివరకే అదానీ హార్బర్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రవేశించింది. దేశంలోని మేజర్ పోర్టులన్నిట్లోనూ అదానీ పోర్ట్స్ (హార్బర్ సర్వీసెస్) తయారు చేసే గ్రీన్ టగ్స్‌ను వాడాలని కేంద్రం నిబంధన పెట్టింది. దీనికే పోర్టులు, షిప్పింగ్‌ల రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌గా కేంద్రం నామకరణం చేసింది.

కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ గ్రీన్ టగ్ ట్రాన్సిమెషిన్ ప్రోగ్రాముకు ప్రారంభించి కొచ్చిన్ షిప్‌యార్డుతో అదానీ గ్రూప్‌తో ఎంఒయు చేయించింది. దేశమంతటా దీన్ని అమలు చేయడం ద్వారా షిప్‌యార్డులన్నిటిపైనా అదానీ అజమాయిషీ పెంచే కుట్రను మోడీ ప్రభుత్వం చేస్తోంది. గతంలో హెచ్‌ఎస్‌ఎల్‌లో సబ్‌మెరైన్ పి-75ఐ కాంట్రాక్టుకు అదానీ టెండరు వేశాడు. ఈ గ్రీన్ టగ్‌లనేవి షిప్ బిల్డింగ్ పరిశ్రమకు ఊతమిచ్చే పరిస్థితి ఉండదన్నది విశాఖ షిప్‌యార్డు కార్మికులు, ఉద్యోగులు చెబుతున్నారు. ఈ పేరుతో జొరబడి భారీ నౌకల నిర్మాణమైన ఎఫ్ఎస్ఎస్‌ల కాంట్రాక్టును తన్నుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గుజరాత్‌కు ఊరట

- వరుసగా నాలుగు ఓటములకు బ్రేక్
- బెంగళూరుపై 19పరుగుల తేడాతో గెలుపు
- లారా, మూనీ మెరుపు ఇన్నింగ్స్
- ఉమెన్స్ ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)

న్యూఢిల్లీ: ఉమెన్స్ ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) గుజరాత్ జెయింట్స్‌కు ఊరట లభించింది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓడి నిరాశలో ఉన్న గుజరాత్‌కు ఈ సీజన్‌లో తొలి గెలుపు లభించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళలపై ఆ జట్టు 19 పరుగుల తేడాతో గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు లారా(76), మూనీ(85నాటౌట్) రాణించడంతో 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 199పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు కోల్పోయి 180పరుగులే చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఓపెనర్లు లారా, మూనీ అదిరే ఆరంభాన్నిచ్చారు. తొలి వికెట్‌కు వీరు 13ఓవర్లలో 140పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బెత్ మూనీ (51 బంతుల్లో 85 నాటౌట్, 12 ఫోర్లు, 1 సిక్సర్), లారా వోల్వార్డ్ (45 బంతుల్లో 76, 13 ఫోర్లు) చెలరేగి ఆడారు. డబ్ల్యుపిఎల్‌లో ఏ వికెట్‌కు అయినా ఇది రెండో అత్యుత్తమ భాగస్వామ్యం. గత సీజన్‌లో ఢిల్లీ ఓపెనర్లు షఫాలీ వర్మ-మెగ్ లానింగ్‌లు ఇదే ఆర్సీబీతో మ్యాచ్‌లో 162 పరుగులు జోడించారు. తాజాగా లారా-మూనీలు 140 పరుగులు జతచేశారు. ఆ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో బెంగళూరు జట్టు వరుసగా వికెట్లను కోల్పోయి 199పరుగులు చేసింది. ఛేదనలో బెంగళూరు జట్టులో వారేహామ్(48), రీచా(30), మంధాన(24), పెర్రి(24), సోఫి డివైన్(23) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. చివర్లో లక్ష్యం భారీగా పెరిగిపోవడంతో 8వికెట్ల నష్టానికి 180పరుగులే చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెత్ మూనీకి లభించింది.

స్కోర్‌బోర్డు..

గుజరాత్ జెయింట్స్ మహిళల ఇన్నింగ్స్: లారా (రనౌట్) ఏక్తా బిస్త్/రీచా ఘోష్ 76, మూనీ (నాటౌట్) 85, లిచ్‌ఫీల్డ్ (రనౌట్) మంధాన/రీచా 18, గార్డినర్ (సి)సిమ్రన్ (బి)వారేహామ్ 0, హేమలత (స్టంప్) రీచా (బి)మోలినెక్స్ 1, వేదా కృష్ణమూర్తి (రనౌట్) ఏక్తా బిస్ట్/రీచా ఘోఓష్ 1, బ్రైస్ (నాటౌట్) 1, అదనం 17. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 199పరుగులు. **వికెట్ల పతనం:** 1/140, 2/192, 3/192, 4/195, 5/198 **బౌలింగ్:** సోఫీ డివైన్ 3-0-37-0, రేణుక 4-0-34-0, మోలినెక్స్ 4-0-32-1, వారేహామ్ 4-0-36-1, ఏక్తా బిస్ట్ 3-0-31-0, శోభన 1-0-11-0, ఎలీసా పెర్రి 1-0-15-0.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: మేఘన (రనౌట్) లారా/మూనీ 4, మంధాన (ఎల్‌బి)గార్డినర్ 24, ఎలీసె పెర్రి (సి)మూనీ (బి)బ్రైస్ 24, సోఫి డివైన్ (బి)తనూజ 23, రీచా ఘోష్ (సి)మేఘన (బి)గార్డినర్ 30, వారేహామ్ (రనౌట్) లారా/మేఘన 48, మోలినెక్స్ (రనౌట్) లిచ్‌ఫీల్డ్/మేఘన 3, సిమ్రన్ (నాటౌట్) 1, ఏక్తా బిస్ట్ (నాటౌట్) 12, అదనం 11. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 180పరుగులు. **వికెట్ల పతనం:** 1/31, 2/42, 3/76, 4/96, 5/129, 6/163, 7/167, 8/180 **బౌలింగ్:** గార్డినర్ 4-0-23-2, బ్రైస్ 4-0-26-1, తనూజ 4-0-43-1, మేఘన 4-0- 42-0, మన్నత్ 1-0-10-0, శబ్నమ్ 3-0-27-0

ఆళ్లగడ్డలో ఘోర ప్రమాదం

- నవ దంపతులు సహా ఐదుగురు దుర్మరణం
- మృతులు హైదరాబాద్ వాసులు

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులు రవీందర్, లక్ష్మి, కుమారుడు బాలకిరణ్, కోడలు కావ్య (పెళ్లి నాటి ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- ఆళ్లగడ్డ (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు సహా ఐదుగురు దుర్మరణం చెందారు. తిరుమల వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులంతా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన వారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ కమిషనర్ హనుమంతు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఆల్వాల్ దినకరన్ కాలనీకి చెందిన రవీందర్ (55), లక్ష్మి (50) దంపతుల కుమారుడు బాలకిరణ్ (25)కు కావ్య (23)తో గత నెల 29న తెనాలిలో వివాహమైంది. ఈ నెల 3న షామీర్‌పేట్‌లోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్‌లో రిసెప్షన్ జరిగింది. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ఈ నెల నాలుగున స్విఫ్ట్ కారులో వెళ్లారు. దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వెళ్తుండగా బుధవారం తెల్లవారుజామున 5.15 గంటల సమయంలో ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వారు కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో, ఈ కారులోని మంత్రి రవీందర్, ఆయన భార్య లక్ష్మి, కుమారుడు బాలకిరణ్ (25), కోడలు కావ్య (23), డ్రైవర్ అశోక్ అక్కడికక్కడే మృతి చెందారు. సిఐ హనుమంతు నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతితో హైదరాబాద్‌లోని ఆల్వాల్ దినకరన్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉదయనిధి, రాజాలకు

ఊరట

- సనాతన ధర్మంపై వ్యాఖ్యల కేసులో వారెంట్ ఇవ్వలేం
- తేల్చి చెప్పిన మద్రాసు హైకోర్టు

చెన్నై: సనాతన ధర్మంపై వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో తమిళనాడు క్రీడా మంత్రి, డిఎంకె నాయకులు ఉదయనిధి స్టాలిన్, మరో ఇద్దరు ప్రజా ప్రతినిధులకు కో -వారెంటు జారీ చేయాలన్న అభ్యర్థనను మద్రాస్ హైకోర్టు బుధవారం తోసిపుచ్చింది. ఉదయనిధితో పాటు ధర్మాదాయ శాఖ మంత్రి పికె శేఖర్‌బాబు, నీలగిరి పార్లమెంట్ సభ్యులు ఎ. రాజాలను చట్టసభ సభ్యులుగా కొనసాగడానికి అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. వీరిపై ఎలాంటి నేరారోపణలు లేనందున కో-వారెంట్ జారీ చేసే ప్రశ్నే ఉత్పన్నం కాదని జస్టిస్ అనితా సుమంత పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. "సనాతన ధర్మం హెచ్ఐవి లాంటిది. దీనిని నిర్మూలించాలి" అని వ్యాఖ్యానించారు.

మూడోసారి రంజీట్రోఫీ ఫైనల్‌కు విదర్భ

సెమీస్‌లో ఉత్తరప్రదేశ్‌పై 62పరుగుల తేడాతో గెలుపు

నాగ్‌పూర్: రంజీట్రోఫీ ఫైనల్లోకి విదర్భ జట్టు దూసుకెళ్లింది. విదర్భ నిర్దేశించిన 402పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మధ్యప్రదేశ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 258పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 6 వికెట్ల నష్టానికి 228 పరుగులతో బుధవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన మధ్యప్రదేశ్‌ను యశ్ ఠాకూర్(3/60), అక్షయ్(3/42) కట్టడి చేశారు. చివరి రోజు గెలుపుకు మధ్యప్రదేశ్ మరో 93 పరుగులు చేయాల్సి ఉండగా... ఆరంభంలోనే కుమార్ కార్తికేయ(4), అనుభవ్ అగర్వాల్(6) వికెట్లు త్వరగా కోల్పోయింది. నైట్‌వాచ్ మన్ సారాంశ్ జైన్ ఆవేశ్ ఖాన్‌తో కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. కానీ 25 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతడు బౌల్డ్ కావడంతో.. మధ్యప్రదేశ్ తొమ్మిదో వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలో 81.3 ఓవర్ వద్ద ఖెజ్రోలియా(11) బౌల్డ్ అవడంతో మధ్యప్రదేశ్ ఓటమి ఖరారైంది. విదర్భ 62 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్లో అడుగుపెట్టింది. విదర్భ విజయంలో కీలక పాత్ర పోషించిన యశ్ రాథోడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. విదర్భ ఫైనల్‌కు చేరడం ఇది మూడోసారి. మార్చి 10న ముంబయి, విదర్భ జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది.

అదే జోరు చివరి టెస్ట్‌లోనూ..

ఉదయం 9.30గం॥ల నుంచి

ఇంగ్లండ్‌తో ఐదో టెస్ట్ నేటినుంచే..

ధర్మశాల: ఇంగ్లండ్‌తో ఆఖరి, ఐదో టెస్ట్‌కు టీమిండియా సిద్ధమైంది. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1తో ఇప్పటికే కైవసం చేసుకున్న టీమిండియాకు ఇది నామమాత్రపు మ్యాచ్ కాగా.. ఇందులోనూ విజయం సాధించి ఆధిపత్యాన్ని కొనసాగించాలని రోహిత్ సేన భావిస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని పటిష్టం చేసుకోవాలంటే ప్రతి మ్యాచ్ భారత్‌కు కీలకమే. నాలుగో టెస్టుకు విశ్రాంతి తీసుకున్న స్టార్ పేసర్ బుమ్రా.. ధర్మశాలలో జరిగే చివరి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. బుమ్రా మూడు టెస్టుల్లో 17 వికెట్లు తీసి అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. బుమ్రా రాకతో మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లో ఒకరిపై వేటు పడే ఛాన్స్ ఉంది. ఇక బ్యాటింగ్‌లో అదరగొడుతున్న జైస్వాల్-రోహిత్ ఓపెనింగ్ చేయనున్నారు. నాలుగో టెస్టు విజయంలో కీలక పాత్ర పోషించిన వికెట్ కీపర్ ధృవ్ జురెల్ తుది జట్టులో ఉండటం ఖాయమే. గాయపడ్డ కేఎల్ రాహుల్, ఫామ్ లేమితో బాధపడుతున్న రజత్ పటీదార్‌లకు చోటు దక్కడం కష్టమే. మూడోటెస్ట్‌లో రాణించి సర్ఫరాజ్ ఖాన్‌తోపాటు దేవదత్ పడిక్కల్ టెస్టుల్లో అరంగేట్రం చేసే అవకాశం ఉంది. అలాగే కెరీర్‌లో వందో టెస్టు ఆడుతున్న సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తుది జట్టులో ఉంటాడు.

కేరళ పాఠశాలలో తొలి రోబో టీచర్ !

- మూడు భాషల్లో ముచ్చటించే సామర్థ్యం

త్రివేండ్రం : తొలి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టీచర్ ఐరిస్ త్రివేండ్రంలోని కేటీసీటీ హయ్యర్ సెకండరీ పాఠశాలలో విద్యా బోధన ప్రారంభించింది. ఈ రోబోను మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రయివేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది. దేశంలో ఏఐ పరిజ్ఞానానికి ప్రాధాన్యత పెరుగుతున్న తరుణంలో కేరళలోని ఈ పాఠశాల దాని ప్రయోజనాలను అందిపుచ్చుకొని చరిత్ర సృష్టించింది. ఏఐ టీచర్ ఐరిస్ విద్యార్థులతో కనీసం మూడు భాషల్లో ముచ్చటించగలదు. క్లిష్టతరమైన ప్రశ్నలకు సమాధానం చెప్పగలదు. గాత్ర సహకారం అందించగలదు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యను అభ్యసించడంలో విద్యార్థులను భాగస్వాములను చేయగలదు. తోటి వారి సాయం అవసరం లేకుండానే విద్యార్థులు నైపుణ్యాన్ని సంపాదించేలా వారి సామర్థ్యాన్ని పెంచగలదు. వారు స్వేచ్ఛగా, సులభంగా విద్యను అభ్యసించేలా చేయగలదు. ఐరిస్ టీచర్ వీడియోను మేకర్‌ల్యాబ్స్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హాండిల్‌లో షేర్ చేసింది. ఆ వీడియో ఇప్పటికే నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. 'ప్రతి విద్యార్థి అవసరాలు, ప్రాధాన్యతలను ఐరిస్ గుర్తిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సమర్థవంతంగా పాఠాలు బోధించేలా విద్యావంతులను తీర్చిదిద్దుతుంది' అని మేకర్‌ల్యాబ్స్ ఆ పోస్ట్‌లో తెలిపింది.

నేడు కాశ్మీర్‌కు మోడీ

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తరువాత మోడీ ఇక్కడ పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో భాగంగా గురువారం శ్రీనగర్‌లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరిస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో ఈ సభ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మోడీ కాశ్మీర్ పర్యటన రాజకీయంగా ప్రాముఖ్యం సంతరించుకుంది.

ఢిల్లీలో రికార్డు స్థాయికి పడిపోయిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక్కడ రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం కనిష్ట ఉష్ణోగ్రత 9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. మార్చి నెలలో ఈ విధంగా అత్యంత కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోవడం గత ఐదేళ్లలో ఇదే మొదటిసారి అని అధికారులు తెలిపారు. 2019 మార్చి 1న కనిష్ట ఉష్ణోగ్రత 6.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. ఈ నెల 7 వరకూ ఢిల్లీలో చలితీవ్రత ఎక్కువగానే ఉంటుందని భారత వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు.

అమేథీ నుండి రాహుల్ పోటీ ?

న్యూఢిల్లీ : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ సింఘాల్ వెల్లడించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశమై.. తిరిగి యుపి చేరుకున్న తరువాత ప్రదీప్ సింఘాల్ ఈ విషయాన్ని వెల్లడించడం విశేషం. రాహుల్ అమేథీ నుండి పోటీ చేయనున్నారని, త్వరలో అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ స్థానం నుంచి 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌పై బిజెపి అభ్యర్థి స్మృతి ఇరానీ విజయం సాధించారు. ప్రస్తుతం రాహుల్ కేరళలోని వయనాడ్ నుండి ఎంపిగా ఉన్నారు.

మణిపూర్‌లోనూ ఎన్‌ఆర్‌సి

ఇంఫాల్ : కొన్ని నెలల నుంచి హింసాకాండతో అట్టుడుకుతున్న మణిపూర్‌లోనూ వివాదాస్పద జాతీయ పౌరసత్వ నమోదు (ఎన్‌ఆర్‌సి) ప్రక్రియ అమలుకు సిఫారసు చేయనున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్‌ఆర్‌సి అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని అన్నారు. ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్‌పి) జారీ చేసేందుకు, అక్రమ వలసలను గుర్తించడానికి 1961ని ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ప్రకటించారు. గతేడాది జులైలో రాష్ట్ర అసెంబ్లీలో ఈమేరకు తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే.

కెఫే బాంబు పేలుడు కేసు నిందితుడి ఆచూకీ తెలిపితే రూ. 10 లక్షలు

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులోని రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో దర్యాప్తును ఎన్‌ఐఎ వేగవంతం చేసింది. ఇందులోభాగంగా బుధవారం ఎన్‌ఐఎ ఎక్స్ ఖాతాలో ప్రధాన నిందితుడి ఫొటోను విడుదల చేసిన అధికారులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించారు. నిందితుడి సమాచారం చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపింది. ఈ నెల 1న బెంగళూరులోని రామేశ్వరం కెఫేలో పేలుడు ఘటన జరిగింది. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ -ఎన్‌ఐఎకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సీసీ కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. టైమర్ బాంబు సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. అతడిని ప్రధాని అనుమానితుడిగా గుర్తించిన ఎన్‌ఐఎ అధికారులు.. సమాచారం ఇచ్చిన వారికి రివార్డు ఇస్తామని ప్రకటించారు.

భారత్‌రైస్‌కు పోటీగా కె-రైస్!

కిలో రూ.30చొప్పున విక్రయాలు

తిరువనంతపురం : కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న భారత్ రైస్‌కు పోటీగా శబరి కె-రైస్‌ను ప్రవేశపెట్టాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి జి.ఆర్.అనీల్ బుధవారం ఇక్కడ జరిగిన పత్రికా సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. సప్లై కో కేంద్రాల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు మంచి నాణ్యత గల బియ్యాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ పథకాన్ని ఆరంభించినట్లు మంత్రి తెలిపారు.

దీనితో పాటూ ప్రస్తుతం సప్లై కో నుండి కార్డుకు పది కిలోల చొప్పున సబ్సిడీ ధరలకు ఇస్తున్న బియ్యం పంపిణీ కూడా కొనసాగుతుందని మంత్రి చెప్పారు. కె-రైస్ అనేది కూడా అందులో భాగంగానే వుంటుందన్నారు. కిలో రూ.40 చొప్పున ప్రభుత్వం వివిధ రకాల బియ్యాన్ని కొనుగోలు చేస్తుంది. వాటిని రూ.30 చొప్పున సబ్సిడీ రేట్లకు విక్రయిస్తుంది. జయా రైస్ ధర రూ.29గా నిర్ధారించగా, కురువు, మట్టా రకాలు రూ.30కి అందుబాటులో వుంటాయి. జయా వెరైటీ బియ్యం తిరువనంతపురం ప్రాంతంలోనే విక్రయిస్తారు. మట్టా వెరైటీని కొట్టాయం, ఎర్నాకుళం ప్రాంతాల్లో, కురువ రకాన్ని పాలక్కాడ్, కొజిక్కోడ్ ప్రాంతాల్లో అందుబాటులో వుంటాయని మంత్రి చెప్పారు.

ఒక బ్రాండ్‌ను ఏర్పాటు చేసే ప్రక్రియలో భాగంగా మొదటి దశలో శబరి కె-రైస్‌ను ఆ లోగో గల గోనె సంచుల్లో విక్రయిస్తారు. మొత్తంగా ఈ గోనె సంచులకయ్యే బడ్జెట్ రూ.10లక్షల లోపే వుంటుందని, దాన్ని సప్లై కో అడ్వర్టయిజ్‌మెంట్స్ బడ్జెట్ నుండి వాడతామని చెప్పారు.

కె-రైస్ బ్రాండ్ కింద సబ్సిడీ రేట్లకు అధిక నాణ్యత గల వెరైటీలను అందచేస్తుండగా, నాఫెడ్ ద్వారా కిలో రూ18.59కు, ఎన్‌సిసిఎఫ్ ద్వారా కిలో రూ.29 చొప్పున కొనుగోలు చేసి వాటిని రూ.29 చొప్పున భారత్ రైస్‌గా విక్రయిస్తున్నారని మంత్రి చెప్పారు. భారత్ రైస్ పేరుతో ప్రజలకు విక్రయించడం ద్వారా కేంద్రం కిలోకు రూ.10చొప్పున లాభం పొందుతోందన్నారు. అదే సమయంలో కె-రైస్‌ను విక్రయించేందుకు కిలోకు రూ.9.5 నుండి 11.11 వరకు అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని మంత్రి అనీల్ చెప్పారు.

కేరళలోనూ డబ్బావాలా తరహా సేవలు

- లంచ్ బెల్ ప్రాజెక్టు ప్రారంభించిన పినరయి విజయన్ ప్రభుత్వం
- యాప్ ద్వారా ఆర్డర్లు, రూ.60కే భోజనం

తిరువనంతపురం : ముంబయిలో ప్రసిద్ధి చెందిన డబ్బావాలాల తరహా సేవలను కేరళలోనూ ప్రారంభించారు. కుదుంబశ్రీ 'లంచ్ బెల్' ప్రాజెక్టును తిరువనంతపురంలో రాష్ట్ర స్థానిక స్వపరిపాలనా సంస్థల శాఖ మంత్రి ఎం.బి.రాజేష్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన మహిళలతో కూడిన మొదటి ఫుడ్ డెలివరీ బృందం మొదటి ప్రయాణాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. కుదుంబశ్రీ మౌలిక లక్ష్యాలపై దృష్టి పెట్టడం ద్వారా కుదుంబశ్రీ సభ్యుల ఆర్థిక సాధికారతతో పాటూ వారి ఆదాయాలు పెంచే చర్యలను అమలు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రాజెక్టు ప్రారంభంతో కుదుంబశ్రీ వలంటీర్లు ఫుడ్ డెలివరీ యాప్ అయిన పాకెట్ మార్ట్ ద్వారా ఆఫీసులకు లంచ్ బాక్స్‌లను పంపిణీ చేయడం ఆరంభించారు. ఉదయం 7గంటల వరకు ఆర్డర్లు తీసుకుంటారు. మధ్యాహ్నం 12గంటల కల్లా లంచ్ బాక్స్‌లు అందచేస్తారు. తిరిగి 2గంటల కల్లా వలంటీర్లు లంచ్ బాక్స్‌లను తీసుకెళ్ళిపోతారు. మూడు స్థాయిల్లో పరిశుభ్రమైన పద్ధతుల్లో కడిగిన తర్వాత మళ్లీ ఆ లంచ్‌బాక్స్‌లను ఉపయోగిస్తారు.

బడ్జెట్ లంచ్ బాక్స్ ఖరీదు రూ.60. తొలి దశలో లంచ్ బెల్ ప్రాజెక్టును తిరువనంతపురంలో సెక్రటేరియల్, అసెంబ్లీ, వికాస్ భవన్, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థల్లో అమలు చేస్తారు. రాబోయే కాలంలో గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తారు. ఈ పాకెట్ మార్ట్ యాప్ ద్వారా భోజనాలతో పాటూ ఇతర ఆహార పదార్థాలకు కూడా డిమాండ్ వుందని కుదుంబశ్రీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాఫర్ మాలిక్ తెలిపారు.

ఢిల్లీలో భారీ ఎత్తున బలగాల మోహరింపు

- రైతుల ఆందోళన దేశవ్యాప్తంగా ఉందని కేంద్రం అంగీకరించింది: రైతు నాయకులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధానికి రైతులు చేరుకోకుండా అడ్డుకోవడానికి పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున బలగాలను మోహరించడాన్ని రైతు సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి చర్యతో రైతు ఆందోళన ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉందని కేంద్రం అంగీకరించిందని రైతు నేత సర్వన్ సింగ్ పంధేర్ పేర్కొన్నారు. బుధవారం నాడు అంబాలా సమీపంలోని శంభు సరిహద్దు నిరసన ప్రదేశంలో రైతు నేత సర్వన్ సింగ్ పంధేర్ మీడియాతో మాట్లాడుతూ దాదాపు 100 మంది రైతులు ఢిల్లీకి వెళ్లే సమయంలో రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో నిర్బంధించబడ్డారని పంధేర్ పేర్కొన్నారు. "ఢిల్లీలో భారీ బలగాలను మోహరించడంతో రైతు ఆందోళన ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉందని, పంజాబ్, హర్యానాకు మాత్రమే పరిమితం కాదని ప్రభుత్వం అంగీకరించింది" అని అన్నారు. "దూర రాష్ట్రాల నుండి రైతులు రైలు లేదా ఇతర మార్గాల్లో చేరుకుని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనకు దిగాలని నిర్ణయించాం. ఈ ఆందోళన పంజాబ్‌కే పరిమితం అని ప్రభుత్వం చెబుతోంది. అలాంటప్పుడు నిషేధం ఎందుకు అని మేము అడగాలనుకుంటున్నాము. జంతర్ మంతర్, ఢిల్లీలోని మరికొన్ని ప్రాంతాలలో సెక్షన్ 144 కింద ఆంక్షలు విధించింది. టిక్రీ, సింఘూ సరిహద్దుల్లో ఎందుకు భారీగా బారికేడ్లు వేశారు. ఈ ఆందోళన పంజాబ్, హర్యానా మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ఉందని కేంద్రం అంగీకరించింది" అని పంధర్ అన్నారు. "అందుకే వారు చాలా బలగాలను మోహరించారు. నిషేధాజ్ఞలు విధించారు. వారు రైతులను ఢిల్లీలోకి రానివ్వబోమని కూడా చెప్పారు" అని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న శంభు, ఖానౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద కార్యక్రమాలు జరుపుకుంటామని, ఇందులో మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పంధేర్ తెలిపారు. వివిధ డిమాండ్లకు మద్దతుగా కొనసాగుతున్న ఆందోళన గురించి, హర్యానాలోని వివిధ ఖాప్ పంచాయతీలు కూడా తమకు మద్దతు ఇచ్చాయని అన్నారు. అలాగే 100 మందికి పైగా రైతుల సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేసినట్లు తెలిపారు. లఖింపూర్ ఖేరీలో రైతులు ఎవరూ ఢిల్లీ వైపు వెళ్లకుండా చూసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని పంధేర్ ఆరోపించారు. ఈ నెల 10న పంజాబ్‌లోని అన్ని జిల్లాల్లో 'రైల్ రోకో' నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

దేశంలో తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గం ప్రారంభం

కోల్‌కతా: భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్‌ప్లనేడ్ నుంచి హావ్‌డా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని వెళ్లారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులను మోడీ బుధవారం ప్రారంభించారు. అలాగే రాష్ట్రంలోని 24 పరగణాల జిల్లా కేంద్రం బరసాత్‌లో జరిగిన సభలోనూ మోడీ ప్రసంగించారు.

కాగా, దేశంలో తొలిసారి 1984లోనే మెట్రో సేవలు మొదలైంది కోల్‌కతా నగరంలోనే. తాజాగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులతోనూ మరో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఈస్ట్ - వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. ఈ అండర్ వాటర్ మార్గం నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు.

నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువే

- కుటుంబ బాధ్యతలే ప్రధాన కారణం

న్యూఢిల్లీ : 'ఫార్చ్యూన్ 500 ఇండియా లిస్ట్'లోని కంపెనీల్లో కేవలం 1.6 శాతం సంస్థలకు మాత్రమే మహిళలు నేతృత్వం వహిస్తున్నారు. తదుపరి ఐదు వందల కంపెనీల జాబితాలో 5% సంస్థలను మహిళలు నిర్వహిస్తున్నారు. భారతీయ కంపెనీల్లో మహిళల నాయకత్వాన్ని పెంచే విషయంపై నిర్వహించిన అధ్యయనంలో భాగంగా ఈ విషయాలు వెలుగు చూశాయి. ఈ అధ్యయనాన్ని ఫార్చ్యూన్ ఇండియా, ఎస్‌పీ జైన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ సంయుక్తంగా నిర్వహించాయి. దీనికి మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, బిల్ అండ్ మెలిందా గేట్స్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించాయి.

ఈ అధ్యయనం ప్రకారం 30-40 శాతం మంది మహిళా ఉద్యోగులు మిడిల్ మేనేజ్‌మెంట్ (ఏదైనా సంస్థలో సీనియర్, జూనియర్ మేనేజర్ల మధ్యలో ఉన్న మేనేజర్ల స్థాయి)లో ప్రవేశించే సమయంలోనే ఉద్యోగాలు వదిలేస్తున్నారు. ఆ సమయంలో వారికి వివాహం కావడం, ఓ కుటుంబం ఏర్పడడమే దీనికి కారణం. మెటర్నిటీ సెలవు తీసుకొని, పిల్లలు పుట్టిన తర్వాత తిరిగి ఉద్యోగంలో చేరడం వారికి సవాలుగా మారుతోంది.

మిడిల్ మేనేజ్‌మెంట్‌లో మహిళలను ఉద్యోగులుగా తీసుకునేందుకు కంపెనీలు వెనకాడుతున్నాయి. వారు తప్పనిసరిగా ఆరు నెలల పాటు మెటర్నిటీ సెలవులో ఉంటారని, దీంతో విధులకు అంతరాయం కలుగుతుందని అవి భావిస్తున్నాయి. పైగా సెలవు కాలంలో జీతం చెల్లించాల్సి వస్తుంది. చిన్న చిన్న కంపెనీలు అంత ఆర్థిక భారాన్ని మోయలేవు. మిడిల్ మేనేజ్‌మెంట్‌లో మహిళలను నియమించుకోవడానికి కంపెనీలు ఇష్టపడకపోవడానికి మరో కారణం కూడా ఉంది. పిల్లలు బోర్డు పరీక్షలు రాసేటప్పుడు తల్లులు విధిగా సెలవు పెడతారు. పైగా 40 ఏళ్ల వయసున్న మహిళలు తల్లిదండ్రులు లేదా అత్తమామల బాగోగులు చూసుకోవాల్సి వస్తుంది. ఈ కారణాలన్నింటి వల్ల కంపెనీలలో నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు మహిళలు ముందుకు రావడం లేదు.

సర్వే సూచనలు ఇవే

లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో మహిళల సంఖ్యను 8 శాతం నుంచి 17 శాతానికి పెంచారు. అయితే వీరిలో కొద్ది మందికి మాత్రమే డిమాండ్ అధికంగా ఉంటోంది.

ఈ నేపథ్యంలో నాయకత్వ స్థాయికి మరింత మంది మహిళలు రావాల్సిన అవసరం ఉన్నదని సర్వే అభిప్రాయపడింది. లింగ వైవిధ్యాన్ని పెంచేందుకు కృషి చేసే కంపెనీలకు కార్పొరేట్ పన్నులు తగ్గించాలని, మహిళలకు ఆదాయపన్ను మినహాయింపులు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని సిఫారసు చేసింది. పనిగంటల విషయంలో మహిళలకు వెసులుబాటు కల్పించాలని, రాత్రి సమయంలో పనిచేసే మహిళల పట్ల అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, నివాసాల సమీపంలో ఉండే క్రచ్‌లు, వృద్ధుల బాగోగులు చూసే కేంద్రాలను ఉపయోగించుకునేందుకు మహిళలకు అవకాశం కల్పించాలని కూడా సర్వే సూచించింది.

ఒక్క రోజు గాజాలో 86మంది పాలస్తీనియన్లు మృతి

గాజా : గాజాలో గత ఐదు మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమంలో మంగళ వారం ఒక్క రోజు వ్యవధిలో 86మంది పాలస్తీ నియన్లు మరణిం చారు. సెంట్రల్, దక్షిణ గాజాల్లో ఇజ్రాయిల్ బలగాలు బాంబులు, శతఘ్ని దాడులతో విరుచుకు పడ్డాయి. రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లోని లక్ష్యాలపై కూడా సైన్యం దాడులకు పాల్పడింది. ఖాన్ యూనిస్‌లోని అల్ ఖరారా ప్రాంతంలో బాంబు దాడుల్లో ఇద్దరు మృతి చెందగా, అనేకమంది గాయపడ్డారు. ఉత్తర గాజాలో మొత్తంగా జనాలు లేకుండా నిర్వీర్యం చేయాలని ఇజ్రాయిల్ భావిస్తోందని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దాడులను ఉధృతం చేయడం, కరువు కాటకాలు పెచ్చరిల్లేలా చేయడం వల్ల ఉత్తర గాజా నుండి ప్రజలు తరలివెళ్లిపోవాలని చూస్తున్నారని పాలస్తీనా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇప్పటికి 152 రోజుల నుండి గాజాపై ఇజ్రాయిల్ ఊచకోతకు పాల్పడుతోందని తెలిపింది. ఉత్తర గాజాలో ఐదు లక్షలమందికి పైగా ప్రజలు అత్యంత భయంకరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారని పేర్కొంది. అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న బాంబు దాడులు, ముంచుకొస్తున్న దుర్భిక్షంతో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపింది. 2021లో 45మంది యూదు యాత్రికులు చనిపోవడానికి దారి తీసిన ఘటనకు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు వ్యక్తిగత బాధ్యతను వహించాలని ఈ ఘటనపై దర్యాప్తు జరిపిన కమిటీ తేల్చి చెప్పింది. దీంతో నెతన్యాహుపై ఒత్తిడి పెరుగుతోంది. యాత్రా స్థలంలో కల్లోల పరిస్థితులు నెలకొంటాయని నెతన్యాహు కార్యాలయాన్ని ముందుగానే హెచ్చరించారని, కానీ వాటిని పరిష్కరించడానికి సరైన చర్యలు తీసుకోలేదని దర్యాప్తు కమిటీ భావించింది. లెబనాన్ సరిహద్దుల్లో మౌంట్ మిరాన్ వద్ద రబ్బి సమాధికి 2021 ఏప్రిల్‌లో జరిగిన యాత్రా ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఈ యాత్రలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. ఇప్పటికే గాజాలో యుద్ధాన్ని ఆపాలంటూ పశ్చిమ మిత్ర దేశాల నుండి ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న నెతన్యాహుకు ఇది మరో ఎదురు దెబ్బ.

రిపబ్లికన్ అభ్యర్థిత్వ బరి నుండి నిక్కీ హేలీ అవుట్ !

- 'సూపర్ ట్యూస్‌డే'లో ట్రంప్‌దే హవా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పార్టీల అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓటమి పాలవడంతో నిక్కీ హేలీ ఎన్నికల బరి నుండి వైదొలగనున్నారని ఆమెకు సన్నిహితంగా వున్న వర్గాలు వెల్లడించాయి. దీంతో 2024 రిపబ్లికన్ నామినేషన్ కోసం మిగిలివున్న చివరి అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కానున్నారు. ఈ మేరకు దీనిపై ప్రకటన వెలువడే అవకాశం వుంది. అయితే ట్రంప్ అభ్యర్థిత్వాన్ని ఆమె ధృవీకరించాలనుకోవడం లేదని ఆ వర్గాలు తెలిపాయి. అందుకు బదులుగా తనకు మద్దతునందించిన మోడరేట్ రిపబ్లికన్లు, ఇండిపెండెంట్ ఓటర్ల తోడ్పాటును సంపాదించాల్సిందిగా ట్రంప్‌కు సూచిస్తారని భావిస్తున్నారు. దక్షిణ కరొలినా మాజీ గవర్నర్, ఐక్యరాజ్య సమితిలో మాజీ రాయబారి అయిన నిక్కీ హేలీ గతేడాది ఫిబ్రవరిలో ట్రంప్‌కు ప్రత్యర్థిగా బరిలోకి దిగారు. ఆమె పోటీ నుండి వైదొలగుతున్న నేపథ్యంలో మళ్ళీ బైడెన్‌తో ట్రంప్ పోటీ అవకాశాలు వున్నాయి. ఈ నెలాఖరులో ప్రకటించనున్న రిపబ్లికన్ నామినేషన్‌ను సంపాదించుకోవాలంటే దాదాపు 1215 మంది ప్రతినిధులు అవసరం. ట్రంప్ ఆ దిశగానే పయనిస్తున్నారు. అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. 'సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల' పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరుపున డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మోంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మోంట్‌లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. మరోవైపు డెమోక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదాపు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు సీఎన్‌ఎన్ వెల్లడించింది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే, లాంఛనంగా పార్టీ తరపున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది.

భారత్‌తో ఆ ఒప్పందాన్ని పునరుద్ధరించుకోం : మాల్దీవులు

మాలె: హైడ్రోగ్రాఫిక్ సర్వేల కోసం భారత్‌తో ఉన్న ఒప్పందాన్ని పునరుద్ధరించుకోబోమని మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ప్రకటించారు. ఆ సర్వేలను తాము సొంతంగా చేపట్టగలమన్నారు. "హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు అవసరమైన మెషిన్లు, వసతులు ఏర్పాటుచేసుకునేందుకు రక్షణశాఖ చర్యలు మొదలుపెట్టింది. వీటితో నీటి అడుగున మనమే సొంతంగా పరిశోధనలు చేపట్టగలం. అప్పుడు మన ప్రణాళికలను మనమే తయారుచేసుకోగలం. ఛార్ట్‌లను మనమే గీసుకోగలం. ఈ సముద్ర జలాలు మన సంపద, మన వారసత్వం. అందుకే, ఈ సర్వేల కోసం భారత ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాన్ని పునరుద్ధరించుకోవద్దని నిర్ణయించాం" అని తమ దేశ ప్రజలకు ముయిజ్జు వెల్లడించారు. మాల్దీవుల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌పై నియంత్రణ పెంచుకునేందుకు త్వరలోనే నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు.

డాక్టర్ పిన్నమనేని సీతాదేవి అవార్డు అందుకుంటున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

నిరంతర శ్రమతోనే విజయాలు

- డాక్టర్ పిన్నమనేని సీతాదేవి అవార్డు స్వీకరణలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

ప్రజాశక్తి- హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ)

ఒక్క రోజుతో విజయం రాదని, నిరంతర శ్రమ ఫలితంగానే విజయాలు వరిస్తాయని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్ శ్రీధర పానికర్ సోమనాథ్ అన్నారు. డాక్టర్ పిన్నమనేని - సీతాదేవి ఫౌండేషన్ 30వ వార్షికోత్సవం విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో ఫౌండేషన్ ఛైర్మన్ గుళ్లపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. సోమనాథ్‌కు 'డాక్టర్ పిన్నమనేని సీతాదేవి' అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక ప్రయోగం విఫలం కావడానికి అనేక కారణాలు ఉంటాయని, వాటిన్నింటినీ పరిశీలించి సమస్యను గుర్తించి పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. చంద్రయాన్-3 విజయవంతం కావడానికి అందుకుముందు జరిగిన చంద్రయాన్-1, చంద్రయాన్-2 ప్రయోగాల్లో వచ్చిన ఫలితాలు విశ్లేషించడం ద్వారానే సాధ్యమైందన్నారు. చంద్రయాన్-1 ప్రయోగం చేసిన సందర్భంగా భారత ప్రభుత్వం కేవలం చంద్రునిపై దిగడం మాత్రమే కాకుండా భారత పతాకాన్ని ఎగురవేయాలని సూచించిందని తెలిపారు. ఆ ప్రయోగం ద్వారా చంద్రునిపై నీరు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇస్రోలో ఫలితం ఎలా ఉంటుందని కాకుండా పని చేయడం తమ బాధ్యతనే సంస్కృతి ఉంటుందని తెలిపారు. ఎన్ని గంటలు పని చేశాం అనేది పట్టించుకోరన్నారు. అంకితభావంతో పని చేస్తారని, తద్వారా ఇస్రో అనేక విజయాలు సాధిస్తోందని తెలిపారు. బుధ గ్రహం, గురు గ్రహంపై ప్రయోగాలు చేయడం, చంద్రునిపైకి మానవుడిని పంపించడం వంటి అనేక ప్రాజెక్టులు ఇస్రో వద్ద ఉన్నాయని వివరించారు. భారత ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన రోజు తాను ఎలాంటి ఒత్తిడికీ గురికాలేదన్నారు. తనను ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దిన గురువులు, ఎపిజె అబ్దుల్ కలాం తదితర శాస్త్రవేత్తలను స్మరించుకున్నానని వివరించారు. అబ్దుల్ కలాం తరువాత తాను ఈ అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 ప్రయోగం, సోమనాథ్ విద్యాభ్యాసం, ఉద్యోగం, ఇస్రోలో చేపట్టిన ప్రయోగాలు, జీవిత విశేషాల లఘుచిత్రాలను ప్రదర్శించారు. పిన్నమనేని ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు, ప్రముఖులకు అందించిన అవార్డుల వివరాలతో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. తొలుత ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చదలవాడ నాగేశ్వరరావు స్వాగతం పలికారు. సోమనాథ్‌ని సభకు శశిధర్ పరిచయం చేయగా, స్వాతిపూర్ణిమ వందన సమర్పణ చేశారు. సోమనాథ్ భార్య వత్సల, పిన్నమనేని ఫౌండేషన్ ట్రస్టీ డాక్టర్ సుధా, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు సిబిఐకి షాజహాన్ అప్పగింత

కోల్‌కతా : సందేశ్‌ఖలి దురాగతాల కేసులో నిందితుడు, టిఎంసి నాయకుడు షేక్ షాజహాన్‌ను పశ్చిమ బెంగాల్ పోలీసులు ఎట్టకేలకు బుధవారం సాయంత్రం సిబిఐ అధికారులకు అప్పగించారు. బుధవారం సాయంత్రం 4.15గంటల కల్లా ఎట్టి పరిస్థితుల్లో షాజహాన్‌ను, కేసు వివరాలను కోల్‌కత్తా హైకోర్టు డెడ్‌లైన్ విధించిన నేపథ్యంలో పోలీసులు అప్పగించకతప్పలేదు. దీంతో రెండు రోజులుగా బెంగాల్ ప్రభుత్వం, సిబిఐ మధ్య కొనసాగిన హైడ్రామాకు తెరపడినట్లయింది. వాస్తవానికి ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను కలకత్తా హైకోర్టు మంగళవారమే సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే షాజహాన్‌ను మంగళవారం సాయంతం 4:30 గంటల్లోగా సిబిఐ కస్టడీకి అప్పగించాలని కూడా పశ్చిమ బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. దీనికి నిరాకరించిన మమతా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే తాము తక్షణమే దీనిపై విచారణ జరపలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. దీంతో షాజహాన్‌ను అదుపులోకి తీసుకునేందుకు సిబిఐ అధికారులు కోల్‌కతాలోని సీఐడీ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా షాజహాన్‌ను అప్పగించేందుకు బెంగాల్ పోలీసులు నిరాకరించారు. దీంతో బుధవారం మరోసారి సిబిఐ హైకోర్టును ఆశ్రయించింది. పోలీసుల తీరును వివరించడంతో పాటు సీఐడీపై కోర్టు ధిక్కార కేసు నమోదు చేయాలని కోరింది. సుప్రీంకోర్టు దీనిపై ఎలాంటి స్టే విధించకపోవడంతో బెంగాల్ పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు.. బుధవారం సాయంత్రం 4.15 గంటల కల్లా నిందితుడిని సిబిఐకి అప్పగించాల్సిందేనని ఆదేశించింది. దీంతో బుధవారం సాయంత్రం షాజహాన్‌తో పాటు కేసుకు సంబంధించిన వివరాలన్నింటినీ బెంగాల్ పోలీసులు సిబిఐకి అప్పగించారు.

జమిలి ఎన్నికలపై ఈ వారంలోనే లా కమిషన్ నివేదిక ?

న్యూఢిల్లీ : దేశంలో సార్వత్రిక ఎన్నికలు హంగామా ఇప్పటికే ప్రారంభమయింది. కొన్ని పార్టీలు అభ్యర్థుల జాబితాలను కూడా ప్రకటించాయి. మ్యానిఫెస్టోలు, అజెండాలు కూడా సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు ప్రకటించడానికి ముందే జమిలి ఎన్నికలపై 22వ లా కమిషన్ తన తుది నివేదికను ఈ వారంలోనే న్యాయ శాఖకు సమర్పించే అవకాశాలు కన్పిస్తున్నాయి. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంలో సాధ్యాసాధ్యాలపై లా కమిషన్ తన నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ నెల మూడో వారంలో ఎన్నికల కమిషన్ షెడ్యూలును ప్రకటించవచ్చు. ఈ నేపథ్యంలో దానికి ముందే...ఈ వారంలోనే లా కమిషన్ నివేదికను సమర్పిస్తుందని కేంద్ర న్యాయ శాఖ వర్గాలు తెలిపాయి.

2029లో దేశంలో పూర్తి స్థాయిలో జమిలి ఎన్నికల నిర్వహణ కోసం జస్టిస్ రితురాజ్ అవస్థి నేతృత్వంలోని లా కమిషన్ పలు రాజ్యాంగ సవరణలు సూచించింది. 1951వ సంవత్సరం నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయడంతో పాటు జమిలి ఎన్నికల నిర్వహణ, ఉమ్మడి ఓటర్ల జాబితా తయారీ కోసం రాజ్యాంగంలో నూతన ఛాప్టర్‌ను రూపొందించాలని సిఫార్సు చేసింది. లా కమిషన్ చేసిన పలు సిఫార్సులను మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ ఆమోదించినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణకు కూడా సుముఖత వ్యక్తం చేసిందని సమాచారం.

రాజ్యాంగ సవరణ ద్వారా పార్ట్15-ఏ పేరిట కొత్త ఛాప్టర్‌ను ప్రవేశపెట్టాలని లా కమిషన్ సూచించింది. ప్రస్తుతం రాజ్యాంగంలోని పార్ట్ 15లో ఎన్నికల నిర్వహణ గురించి వివరించారు. నూతన ఛాప్టర్‌లో మూడంచెల జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలు ఉంటాయి. 'సమకాలీకరించిన ఎన్నికలు', 'జమిలి ఎన్నికల స్థిరత్వం', 'ఉమ్మడి ఓటర్ల జాబితా' అనే అంశాలకు సంబంధించిన వివరాలను ఈ ఛాప్టర్‌లో పొందుపరుస్తారు.

జుల్ఫీకర్ భుట్టోకు న్యాయం జరగలేదు

- 44ఏళ్ళ నాటి ఉరిశిక్ష కేసులో పాకిస్తాన్ సుప్రీం రూలింగ్

ఇస్లామాబాద్ : 44ఏళ్ళ నాటి హత్య కేసులో ఉరిశిక్ష పడిన పాకిస్తాన్ మాజీ ప్రధాని జుల్ఫీకర్ అలీ భుట్టోకు న్యాయం జరగలేదని పాకిస్తాన్ సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. 12ఏళ్ళ క్రితం దేశాధ్యక్షుడు జర్దారీ చేసిన ప్రస్తావనపై విచారణ ముగించిన అనంతరం ప్రధాన న్యాయమూర్తి క్వాజి ఫాయిజ్ ఇసా మాట్లాడుతూ, ఆనాటి కేసు విచారణ సందర్భంగా ఆయనపై సక్రమంగా, పారదర్శకంగా విచారణ జరిగిందని, అనుసరించాల్సిన పద్ధతులన్నీ అనుసరించారని తాము భావించడం లేదని చెప్పారు. 1979 ఏప్రిల్ 4న రావల్పిండిలోని ఒక జైల్లో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) వ్యవస్థాపకుడైన భుట్టోను ఉరి తీశారు. రాజకీయ ప్రత్యర్థి హత్యలో ప్రధాన పాత్ర పోషించారంటూ సుప్రీం కోర్టు ఆయన్ని దోషిగా పేర్కొంది. ఆ తర్వాత రెండు మాసాలకు ఉరిశిక్ష అమలైంది. జుల్ఫీకర్ భుట్టోను సైనిక నియంత జనరల్ మహ్మద్ జియా ఉల్ హక్ అధికారం నుండి తొలగించిన రెండేళ్ళ తర్వాత ఆయనకు ఉరిశిక్ష పడింది. భుట్టోపై నమోదైన హత్య కేసు విచారణ సక్రమంగా జరిగిందో లేదో చెప్పాలంటూ సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని జుల్ఫీకర్ భుట్టో అల్లుడు అసిఫ్ అలీ జర్దారీ 2011లో దేశాధ్యక్షుడిగా వున్న సమయంలో కోరారు. దానిపై ఏళ్ళ తరబడి సాగిన విచారణను ముగిస్తూ బుధవారం సుప్రీం ఏకగ్రీవంగా పై రూలింగ్ ఇచ్చింది. జుల్ఫీకర్ ఉరితీతను ఆనాడు దేశంలోని పలువురు న్యాయ నిపుణులు తీవ్రంగా ఖండించారు. సైనిక పాలన ఆధ్వర్యంలో ఇది జ్యుడీషియల్ హత్య అని విమర్శించారు.

సత్యమేవ జయతే
పర్యాటక మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

టూరిజం ద్వారా పరివర్తన,
మోడీ సర్కార్ యొక్క గ్యారెంటీ

1,400 కోట్ల రూపాయల విలువైన పర్యాటక ప్రాజెక్టుల కానుక

6 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో
9 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం

21 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో
43 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం

ప్రాజెక్ట్‌ల ప్రయోజనాలు

- యాత్రికులకు ఆధ్యాత్మిక పర్యాటక అనుభవాన్ని పెంపొందించుట
- యాత్రికులు మరియు పర్యాటకుల సురక్షిత మరియు భద్రత బలోపేతం
- టూరిస్ట్ గైడ్‌లు, సావనీర్ షాప్ యజమానులు, హస్తకళ కళాకారులు, టాక్సీ డ్రైవర్లు మరియు ఇతర స్థానిక వ్యాపారాల కోసం ఉపాధి మరియు వ్యాపార అవకాశాల కల్పన
- గమ్యస్థానాలలో స్థానిక కమ్యూనిటీ యొక్క జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడం
- స్థానిక యువత నైపుణ్యాభివృద్ధి
- స్థానిక సాంస్కృతిక మరియు సహజ వనరుల పరిరక్షణ

భారతీయ ప్రవాసులు ఇన్‌క్రెడిబుల్ ఇండియా అంబాసిడర్‌లుగా మారేందుకు వీలుగా **"చలో ఇండియా" గ్లోబల్ డయాస్పోరా ప్రచారాన్ని** ప్రారంభించడం

"దేఖో అప్నా దేశ్ పీపుల్స్ ఛాయిస్ 2024" ప్రారంభించబడింది-భారతదేశంలో అత్యంత ఆకర్షణీయ పర్యాటక కేంద్రాన్ని గుర్తించడానికి ఒక పర్యాటక గమ్యస్థాన పోల్‌ను నిర్వహించడం

ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ స్కీమ్ కింద ఎంపిక చేసిన **42 గమ్యస్థానాల ఆవిష్కరణ**

ప్రారంభించు వారు
శ్రీ నరేంద్ర మోడీ
ప్రధానమంత్రి

శ్రీనగర్ | 07 మార్చి 2024, మ॥ 12గం.లకు

హజ్రత్‌బాల్ శ్రైన్, శ్రీనగర్ వద్ద ఇల్యూమినేషన్

కేఫ్‌టేరియా, మవ్ఫోహ్మా, మేఘాలయ

పిల్‌గ్రిమ్ ఫెసిలిటేషన్ సెంటర్, జోగులాంబ దేవి, తెలంగాణ

గాంధీ థీమ్ పార్క్, చంద్రహియా, బీహార్

ఘాట్ పునరాభివృద్ధి, అమర్‌కంటక్, మధ్యప్రదేశ్

యాత్రికుల విశ్రాంతి ప్రాంతం, మెహందీపూర్, బాలాజీ, రాజస్థాన్

దారిపక్కన సౌకర్యాలు, జలేబియా, బంకా, బీహార్

cbc 42101/13/0013/2324

ప్రత్యక్ష ప్రసారం DD NEWS

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68